V3 NEWS

www.vishvambhara.com

తెలుగు దినపత్రిక

# విశ్వంభర

అక్షరం సాక్షిగా..

సోమవారం
27-01-2025

సంపుటి : 01 | సంచిక : 265 | పేజీలు : 15 | వెల : 5/- తెలంగాణ / ఆంధ్రప్రదేశ్



డా॥ కాచం సత్యనారాయణ CMD



2

## రాజ్యాంగాన్ని పాటించాలి.. రక్షించాలి


- ఆ బాధ్యత ప్రతి పౌరుడిపై ఉంది
- పెండింగ్ కేసులు న్యాయమూర్తులకు సవాల్ లాంటివి
- న్యాయవాదుల సహకారంతో వాటిని పరిష్కరిస్తున్నాం
- లోక్ అదాలత్‌లో కేసుల పరిష్కారంలో దేశంలోనే మొదటి స్థానంలో నిలిచాం
- 10 జిల్లా కోర్టుల్లో డిజిటలైజేషన్ చేశాం
- తెలంగాణ హైకోర్టు సీజే జస్టిస్ సుజయ్ పాల్



9

## శక్తిని చాటిన త్రివిధ దళాలు

- ప్రత్యేక ఆకర్షణగా నిలిచిన బ్రహ్మోస్, ఆకాశ్ క్షిపణులు, పినాక మల్టీ బ్యారెల్ రాకెట్ లాంచర్లు



కాంగ్రెస్ పార్టీ మాట ఇస్తే..

# ఎప్పటికీ వెనక్కి తగ్గదు

ప్రజాపాలనలో మరో ముందడుగు

### నాలుగు నూతన సంక్షేమ పథకాలు ప్రారంభం

- ప్రజల ఆకాంక్షలు నెరవేర్చడానికి కృషి చేస్తున్నాం
- ఇచ్చిన గ్యారంటీలను అమలు చేస్తూ ముందుకు వెళ్తున్నాం
- భూమికి విత్తనానికి ఉన్న అనుబంధం.. రైతుకు కాంగ్రెస్‌కూ మధ్య ఉంది
- వ్యవసాయ కూలీలను ఆదుకునేందుకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా
- రేషన్‌కార్డు ఉన్న పేదలకు త్వరలోనే సన్నబియ్యం ఇస్తాం
- సాగు ఖర్చులు పెరిగాయని రైతు భరోసా నిధులు పెంచాం
- ప్రజా ప్రభుత్వం ప్రజలకు జవాబుదారీగా ఉంటుంది
- గత ప్రభుత్వం రూ.లక్ష కోట్లు పెట్టి కట్టిన కాళేశ్వరం మూడేళ్లకే కూలింది
- చంద్రవంచలో జరిగిన సభలో సీఎం రేవంత్‌రెడ్డి

2

రైతుల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. ఏళ్ల తరబడి ఎన్నో పథకాలను అన్నదాతల కోసం కాంగ్రెస్ అమలు చేసిందని అన్నారు. భూమికి, విత్తనానికి ఎలాంటి అనుబంధం ఉంటుందో.. అదే స్థాయిలో రైతుకు కాంగ్రెస్ పార్టీకి అంతంటి అనుబంధం ఉందని తెలిపారు. ప్రతీ నియోజకవర్గంలో 3,500 ఇళ్లు .. రైతు భరోసా, రేషన్ కార్డులు మార్చ్ 31 దాకా రాష్ట్రంలోని ప్రతీ లబ్ధిదారుడికి అందజేస్తామని సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. నారాయణపేట జిల్లా కోస్గి మండలం చంద్రవంచలో ఆదివారం రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డుల పంపిణీని ప్రారంభించారు. 734 మందికి రైతు భరోసా , ఇందిరమ్మ ఇళ్ల పథకానికి రూ.11.80 కోట్ల విలువైన చెక్కులు లబ్ధిదారులకు సీఎం రేవంత్‌రెడ్డి అందజేశారు.

## ఢిల్లీలో ఘనంగా గణతంత్ర వేడుకలు

- జాతీయ జెండాను ఆవిష్కరించిన రాష్ట్రపతి
- సైనిక బలగాల నుంచి గౌరవ వందనం స్వీకరించిన ద్రౌపది ముర్ము
- ముఖ్య అతిథిగా హాజరైన ఇండోనేసియా అధ్యక్షుడు ప్రబోవో సుబియాంో



2

వ్యవసాయం రాష్ట్ర ఆర్థిక రంగానికి

# వెన్నెముక

### 25 లక్షల మందికిపైగా రైతుల రుణమాఫీ చేశాం

- ప్రజాప్రభుత్వం కర్షకులకు రైతు భరోసా అందిస్తోంది
- సన్నరకం బియ్యానికి బోనస్ అందించాం
- 50 లక్షల పేద కుటుంబాలకు గృహజ్యోతి అందిస్తున్నాం
- వ్యవసాయ కూలీలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ఇవ్వనున్నాం
- యువత సాధికారత కోసం యంగ్‌ఇండియా స్కిల్ వర్సిటీ ఏర్పాటు చేశాం
- ప్రజాప్రభుత్వం తెలంగాణ సంస్కృతికి పెద్దపీట వేస్తోంది
- పరేడ్ గ్రౌండ్స్‌లో ఘనంగా గణతంత్ర వేడుకలు..
- జెండా ఆవిష్కరించి, ప్రసంగించిన గవర్నర్



2

రాష్ట్రాల హక్కులను హరించే అధికారం

# కేంద్రానికి లేదు

- ఫెడరల్ స్ఫూర్తికి విరుద్ధంగా కేంద్రం పనితీరు ఉంది
- బండి సంజయ్ వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నాం
- రాహుల్‌గాంధీ రాజ్యాంగాన్ని ముందు తెలంగాణలో కాపాడాలి
- ఆసిఫాబాద్‌లో మతకల్లోలాలు జరిగి వందలాది మంది నిరాశ్రులయ్యారు
- వాళ్ల గురించి ఒక్క నాయకుడు కూడా మాట్లాడటం లేదు
- భారత రాజ్యాంగం పై తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో నిర్వహించిన సెమినార్‌లో కవిత వ్యాఖ్యలు



**విశ్వంభర, హైదరాబాద్:** నిన్న కేంద్ర మంత్రి బండి సంజయ్ మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం నుంచి తెలంగాణ రాష్ట్రానికి ఒక్క ఇల్లు కూడా మంజూరు చేయమని అన్నారు. ఇది రాష్ట్రాల హక్కులను హరించడమేనని ఎమ్మెల్సీ కవితఅన్నారు. ఆదివారం తెలంగాణ సారస్వత పరిషత్‌లో భారత రాజ్యాంగం పై తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో నిర్వహించిన సెమినార్‌లో ఆమె పాల్గొని మాట్లాడారు. ఫెడరల్ స్ఫూర్తికి విరుద్ధంగా కేంద్రం పనితీరు ఉందన్నారు. కింది స్థాయిలో పథకాలు అమలు చేయాల్సింది రాష్ట్ర ప్రభుత్వాలు.

మిగతా2లో...

## ఇంటింటికి సన్నబియ్యం త్వరలో పంపిణీ చేస్తాం



- కోట్లాది రూపాయల ఖర్చుతో నాలుగు పథకాలు ప్రారంభించాం
- పంటకు యోగ్యమైన ప్రతి ఎకరాకు రైతు భరోసా ఇస్తాం
- భూమి లేని పేదలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ఇస్తున్నాం
- మొదటి విడతలో 4.5 లక్షల ఇండ్లు ఇస్తున్నాం: మంత్రి పొంగులేటి

**విశ్వంభర, వరంగల్ :** అధికారంలోకి వచ్చిన వెంటనే గ్యారెంటీలను అమలు చేస్తున్నామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిఅన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ఒడిదొడుకులు ఎదురైనా పేదలను ఆదుకుంటామని తెలిపారు. కోట్లాది రూపాయల ఖర్చుతో నాలుగు పథకాలు ప్రారంభించాం. పంటకు యోగ్యమైన ప్రతి ఎకరాకు రైతు భరోసా ఇస్తామని పేర్కొన్నారు. భూమి లేని పేదల పరిస్థితి చూసి ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ఇస్తున్నామని చెప్పారు. ఇంటింటికి సన్నబియ్యం త్వరలో పంపిణీ చేస్తామని వెల్లడించారు. ఇల్లు లేని పేదలకు మొదటి విడతలో 4.5 లక్షల ఇండ్లు ఇస్తున్నాం. సంక్షేమ పథకాలు అందరికి అందుతాయి. కొత్త దరఖాస్తులు ఎన్ని వచ్చినా తీసుకుంటామని స్పష్టం చేశారు.

100వ ప్రయోగానికి

## ఇస్రో సిద్ధం



2

- ప్రయోగ వేదికపైకి జీఎస్ఎల్వీ 15ఎఫ్ రాకెట్
- ఈ రాకెట్‌తో ఎన్‌వీఎస్ ఉపగ్రహం అనుసంధాన ప్రక్రియ పూర్తి
- సోషల్ మీడియా వేదికగా ప్రకటించిన ఇస్రో

మరిన్ని తాజా వార్తల కోసం స్కాన్ చేయండి



### నేటి చికెన్ ధరలు

| ఫామ్ ధర | రిటైల్ |
|---|---|
| ₹ 120 | ₹ 142 |
| స్కిన్ | స్కిన్ లెస్ |
| ₹ 206 | ₹ 234 |

అంతేగా!





## ట్రాక్టర్లతో రైతుల ర్యాలీ

- కనీస మద్దతు ధరపై కేంద్ర ప్రభుత్వం చట్టబద్ధమైన హామీ ఇవ్వాలి
- డిమాండ్లను నెరవేర్చకపోతే పెద్ద ఎత్తున దేశవ్యాప్తంగా ఆందోళనలు చేపడతాం
- ప్రకటించిన సంయుక్త కిసాన్ మోర్చా

**చండీగఢ్:** రిపబ్లిక్ డే సందర్భంగా రైతులు ట్రాక్టర్లతో ర్యాలీ నిర్వహించారు. తమ పంటలకు కనీస మద్దతు ధర (ఎంఎస్‌పీ) పై కేంద్ర ప్రభుత్వం చట్టబద్ధమైన హామీ ఇవ్వాలని డిమాండ్ చేశారు. గణతంత్ర దినోత్సవం రోజున కేంద్రానికి వ్యతిరేకంగా దేశ వ్యాప్తంగా ట్రాక్టర్లతో

మిగతా2లో...


## వరంగల్ జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం

- రెండు ఆటోలను ఢీకొట్టి లారీ బోల్తా..
- ఏడుగురు దుర్మరణం..మరో ఆరుగురికి తీవ్రగాయాలు



**విశ్వంభర, వరంగల్:** వరంగల్ జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఇనుప స్తంభాల లోడుతో వెళ్తున్న లారీ అదుపుతప్పి రెండు ఆటోలను వెనుక నుంచి ఢీకొట్టింది. అనంతరం రోడ్డుపై బోల్తా పడింది. ఈ క్రమంలో లారీలోని

మిగతా2లో...



## హుస్సేన్ సాగర్‌లో అగ్ని ప్రమాదం

- రెండు బోట్లు దగ్ధం
- 'భరతమాతకు మహా హారతి' కార్యక్రమంలో అపశృతి
- 15 మంది ప్రయాణికులు సురక్షితం

2

# ఢిల్లీలో ఘనంగా గణతంత్ర వేడుకలు..

**ఢిల్లీ:** గణతంత్ర వేడుకల సందర్భంగా ఢిల్లీలోని కర్తవ్యపథ్‌లో రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము జాతీయ జెండాను ఆవిష్కరించారు. సైనిక బలగాల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. ఇండోనేసియా అధ్యక్షుడు ప్రబోవో సుబియాంతో ముఖ్య అతిథిగా హాజరయ్యారు. త్రివిధ దళాలు సంయుక్తంగా ఒక శకటాన్ని తీసుకురావడం ఈసారి ప్రత్యేకత. వేడుకల్లో ప్రధాని నరేంద్ర మోదీ, ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్, కేంద్ర మంత్రులు తదితరులు పాల్గొన్నారు.'స్వర్ణిమ్ భారత్, విరాసత్ ఔర్ వికాస్' అనే ఇతివృత్తంతో ఈసారి కవాతులో పాల్గొనే శకటాలకు రూపకల్పన చేశారు. బ్రహ్మోస్, ఆకాశ్ క్షిపణులు, పినాక మల్టీ-బ్యారెల్ రాకెట్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. కర్తవ్య పథ్‌పై హెలికాప్టర్లు పూల వర్షం కురిపించాయి. రాష్ట్రపతి భవన్ నుంచి ఎర్రకోట వరకు 9 కిలోమీటర్ల మేర రిపబ్లిక్ డే పరేడ్ ఏర్పాటు చేశారు. రాష్ట్రాలు, యూటీలు, కేంద్ర శాఖలకు చెందిన 31 శకటాలను ప్రదర్శించారు.

# వ్యవసాయం రాష్ట్ర ఆర్థిక రంగానికి వెన్నెముక

**విశ్వంభర, హైదరాబాద్:** తెలంగాణవ్యాప్తంగా గణతంత్ర వేడుకలు ఘనంగా జరుగుతున్నాయి. సికింద్రాబాద్ పరేడ్‌గ్రౌండ్స్‌లో జాతీయ జెండాను గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ఆవిష్కరించారు. అనంతరం పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. ఈ కార్యక్రమానికి సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రులు, ఎమ్మెల్యేలు ఉన్నతాధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా గవర్నర్ ప్రసంగించారు.''వ్యవసాయం రాష్ట్ర ఆర్థిక రంగానికి వెన్నెముక. 25 లక్షల మందికిపైగా రైతుల రుణమాఫీ చేశాం. ప్రజాప్రభుత్వం కర్షకులకు రైతు భరోసా అందిస్తోంది. వ్యవసాయ కూలీలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ఇవ్వనున్నాం. సన్నరకం బియ్యానికి బోనస్ అందించాం. 2024 వానాకాలంలో 1.59 కోట్ల టన్నుల ధాన్యం ఉత్పత్తి చేశాం. ఉచిత బస్సు రవాణాతో మహిళలకు రూ.4,500 కోట్లు ఆదా అయ్యింది. 50 లక్షల పేద కుటుంబాలకు గృహజ్యోతి అందిస్తున్నాం. యువత సాధికారత కోసం యంగ్‌ఇండియా స్కిల్ వర్సిటీ ఏర్పాటు చేశాం. ప్రజాప్రభుత్వం తెలంగాణ సంస్కృతికి పెద్దపీట వేస్తోంది. అందెశ్రీ రాసిన జయజయహే గీతాన్ని రాష్ట్ర గీతంగా ప్రకటించాం'' అని గవర్నర్ వెల్లడించారు.

# రాజ్యాంగాన్ని పాటించాలి..రక్షించాలి

**విశ్వంభర, హైదరాబాద్:** రాజ్యాంగ రూపకర్తలు ఎంతో కష్టపడి రాజ్యాంగాన్ని రూపొందించారని తెలంగాణ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సుజయ్ పాల్ తెలిపారు. గణతంత్ర వేడుకల సందర్భంగా హైకోర్టు ప్రాంగణంలో ఆయన జాతీయ జెండాను ఆవిష్కరించి మాట్లాడారు. రాజ్యాంగాన్ని పక్కాగా పాటించడంతో పాటు రక్షించాల్సిన బాధ్యత ప్రతి పౌరుడిపై ఉందని చెప్పారు. పెండింగ్ కేసులు న్యాయమూర్తులకు సవాల్ లాంటివని.. న్యాయవాదుల సహకారంతో వాటిని పరిష్కరిస్తున్నామని తెలిపారు. గతేడాది జనవరిలో 2.31 లక్షల పెండింగ్ కేసులుంటే.. వాటిని 2.29 లక్షలకు తగ్గించినట్లు వివరించారు.''లోక్ అదాలత్‌లో కేసుల పరిష్కారంలో దేశంలోనే మొదటి స్థానంలో నిలిచాం. హైకోర్టులో ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేశాం. 10 జిల్లా కోర్టుల్లో డిజిటలైజేషన్ చేశాం. ఇటీవల హైకోర్టు, జిల్లా, తాలూకా కోర్టుల్లో కక్షిదారుల సౌకర్యార్థం మీసేవ కేంద్రాలను ఏర్పాటు చేశాం. హైకోర్టులో ఉచిత వైఫై ఏర్పాటు చేశాం. హైకోర్టు నూతన భవనానికి నిధులు కేటాయించారు. అధునాతన సౌకర్యాలతో ఈ భవనం ఉంటుంది. కీలక కేసుల వాదనలు, ప్రఖ్యాతిగాంచిన లాయర్లను యువ న్యాయవాదులు ఆదర్శంగా తీసుకోవాలి'' అని హైకోర్టు సీజే జస్టిస్ సుజయ్ పాల్ తెలిపారు.

# హుస్సేన్ సాగర్‌లో అగ్ని ప్రమాదం

**విశ్వంభర, హైదరాబాద్:** నెక్లెస్ రోడ్‌లోని పీపుల్స్ ప్లాజా గ్రౌండ్స్‌లో భారతమాత ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన 'భరతమాతకు మహా హారతి' కార్యక్రమంలో అపశృతి చోటు చేసుకుంది. కార్యక్రమంలో భాగంగా ఆదివారం రాత్రి భారీగా బాణసంచా పేల్చారు. ఈ క్రమంలో హుస్సేన్ సాగర్‌లో రెండు బోట్లకు మంటలు వ్యాపించి దగ్ధమయ్యాయి. ప్రమాద సమయంలో బోట్లలో ఉన్న 15 మంది ప్రయాణికులు సురక్షితంగా బయటపడ్డారు. ఘటనా స్థలిలో సహాయక చర్యలు కొనసాగుతున్నాయి.

# ట్రాక్టర్లతో రైతుల ర్యాలీ



**మొదటిపేజీ తరువాయి**

రైతులు నిరసన తెలపాలని సంయుక్త కిసాన్ మోర్చా జనవరి 8న పిలుపునిచ్చింది. ఈ నేపథ్యంలో ఆదివారం పంజాబ్, హర్యానాతోపాటు పలు రాష్ట్రాల్లో రైతులు ట్రాక్టర్లతో ర్యాలీ నిర్వహించారు.కాగా, 2024 ఫిబ్రవరి 13 నుంచి పంజాబ్, హర్యానా సరిహద్దులోని ఖనౌరిలో రైతులు నిరసన కొనసాగిస్తున్నారు. పంటలకు కనీస మద్దతు ధరతోపాటు రుణ మాఫీ, రైతులు, కార్మికులకు పెన్షన్లు, 2021లో లఖింపూర్ ఖేరీ హింసా బాధితులకు న్యాయం చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు. కేంద్రం తమ డిమాండ్లను నెరవేర్చకపోతే 2020 నుంచి 2021 వరకు ఢిల్లీ సరిహద్దుల్లో చేపట్టిన నిరసనల కంటే పెద్ద ఎత్తున దేశవ్యాప్తంగా ఆందోళనలు చేపడతామని సంయుక్త కిసాన్ మోర్చా తాజాగా హెచ్చరించింది.

# వరంగల్ జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం

**మొదటిపేజీ తరువాయి**

ఐరన్ రాడ్లు ఆటోలపై పడ్డాయి. దీంతో ఆటోలు నుజ్జునుజ్జయ్యాయి. ఇనుప రాడ్లు మీద పడటంతో ఏడుగురు అక్కడికక్కడే మరణించారు.ఈ ప్రమాదంలో మరో ఆరుగురు తీవ్రంగా గాయపడ్డారు. ఆటో డ్రైవర్ కాలు కూడా విరిగిపోయింది. ఇనుప రాడ్ల కింద మరికొందరు వ్యక్తులు ఉన్నట్లుగా తెలుస్తోంది. మృతుల సంఖ్య పెరిగే అవకాశం ఉందని భావిస్తున్నారు.ప్రమాదం జరిగిన వెంటనే స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. అనంతరం క్షతగాత్రులను స్థానిక ఆస్పత్రికి తరలించారు. కాగా, ప్రమాదంలో మరణించిన వారిని మధ్యప్రదేశ్‌లోని భోపాల్ జిల్లా లలితానగర్‌కు చెందిన వారిగా పోలీసులు గుర్తించారు. లారీ డ్రైవర్ మద్యం మత్తులో ఉండటం వల్లే ఈ ప్రమాదం జరిగినట్లు భావిస్తున్నారు.

# కాంగ్రెస్ పార్టీ మాట ఇస్తే.. ఎప్పటికీ వెనక్కి తగ్గదు



**విశ్వంభర, నారాయణపేట:** తెలంగాణ ప్రజల ఆకాంక్షలు నెరవేర్చడానికి నిరంతరం కృషి చేస్తున్నామని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. ప్రజాపాలనలో మరో ముందడుగు వేస్తూ ఆదివారం నాలుగు సంక్షేమ పథకాలను ఆయన ప్రారంభించారు. కోస్గి మండలం చంద్రవంచలో జరిగిన కార్యక్రమంలో రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, కొత్తరేషన్‌కార్డుల పంపిణీ పథకాలను ప్రారంభిస్తూ లబ్ధిదారులకు చెక్కులు అందజేశారు. మొత్తం 734 మందికి రైతు భరోసా చెక్కులు, ఇందిరమ్మ ఇళ్ల పథకానికి రూ.11.80 కోట్ల విలువైన చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ.. ''రాష్ట్రాన్ని చుట్టుముట్టిన సమస్యలను ఒక్కొక్కటిగా పరిష్కరిస్తున్నాం. ఇచ్చిన గ్యారంటీలను అమలు చేస్తూ ముందుకు వెళ్తున్నాం. ఎంతోమంది పేదలు కొత్త రేషన్‌కార్డుల కోసం చూస్తున్నారు. రైతు కూలీలు ప్రభుత్వ అండ కోరుకుంటున్నారు. పదేళ్ల తర్వాత ఇందిరమ్మ ఇళ్ల కార్యక్రమం ప్రారంభిస్తున్నాం. భూమికి విత్తనానికి ఉన్న అనుబంధం.. రైతుకు కాంగ్రెస్‌కూ మధ్య ఉంది. రైతులకు ఉచిత కరెంట్‌ను ఇచ్చే పథకాన్ని మొదట అమలు చేసింది.. దేశమంతట రైతులకు రుణమాఫీ చేసింది కూడా కాంగ్రెస్ ప్రభుత్వమే''. ''అప్పట్లో ప్రధాని మన్మోహన్‌సింగ్ ఒక్క సంతకంతో దేశమంతా రుణమాఫీ చేశారు. ఇప్పుడు రైతులకు ఒకే విడతలో రూ.2లక్షల వరకూ రుణమాఫీ చేశాం. ఇలా రుణమాఫీ చేసిన రాష్ట్రం మరొకటి లేదు. దాదాపు 25 లక్షల మంది రైతుల ఖాతాల్లో రూ.21 వేల కోట్లు వేశాం. సాగు ఖర్చులు పెరిగాయని రైతు భరోసా నిధులు పెంచాం. ఏడాదికి ఎకరాకు రూ.12వేలు చొప్పున ఇస్తున్నాం. ఇవాళ ఆదివారం కాబట్టి, రైతు భరోసా డబ్బులు జమకావు. అర్ధరాత్రి 12 దాటగానే రైతుల ఖాతాల్లో డబ్బులు జమఅవుతాయి. భూమిలేని వారిని కూడా ఆదుకోవాలని గతంలో కూలీలు అడిగారు. భూమిలేని వ్యవసాయ కూలీలను ఆదుకునేందుకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా తీసుకువచ్చాం. ఈ పథకం కింద రూ.12వేలు ఇస్తున్నాం. గడిచిన పదేళ్లలో పేదలకు ప్రభుత్వ ఇళ్లు రాలేదు. గ్రామాల్లో ఎవరికైనా రెండు పడకల గది ఇల్లు వచ్చిందా? పేదలు ఇల్లు నిర్మించుకుంటే రూ. 5లక్షల ఆర్థిక సాయం చేస్తున్నాం. గత ప్రభుత్వం పదేళ్ల పాటు రేషన్‌కార్డులు ఇవ్వలేదు. రేషన్‌కార్డు ఉన్న పేదలకు త్వరలోనే సన్నబియ్యం ఇస్తాం. గ్రామ సభల ద్వారా రేషన్‌కార్డులకు దరఖాస్తులు స్వీకరించాం. అధికారులను గ్రామాలకు పంపిస్తున్నాం. గతంలో ఏదైనా కావాలంటే, ఎవరైనా ఫామ్‌హౌస్‌కు వెళ్లాల్సిన పరిస్థితి. ఇప్పుడు ప్రజల దగ్గరకే ఎమ్మెల్యేలు, అధికారులు వస్తున్నారు. గ్రామాల్లో ప్రజల సమక్షంలో లబ్ధిదారులను ఎంపిక చేస్తున్నాం. ప్రభుత్వమే ప్రజల వద్దకు వచ్చి దరఖాస్తులు తీసుకుంటోంది'' ''ప్రజా ప్రభుత్వం ప్రజలకు జవాబుదారీగా ఉంటుంది. కాంగ్రెస్ పార్టీ మాట ఇస్తే.. ఎప్పటికీ వెనక్కి తగ్గదు. తెలంగాణ ఇస్తామని సోనియాగాంధీ చెప్పారు.. ఇచ్చారు. పదేళ్లు అధికారంలో ఉండి.. పాలమూరు ప్రాజెక్టులు పూర్తి చేయలేదు. రూ.లక్ష కోట్లు పెట్టి కట్టిన కాళేశ్వరం మూడేళ్లకే కూలింది. కాళేశ్వరం కూలిపోయినా.. ఈ ఏడాది సాగు విస్తీర్ణం పెరిగింది. ప్రతిపక్ష నాయకుడు సభకు రాని దుస్థితి. దీన్ని ఏమనాలి? ప్రతిపక్ష నేతగా బాధ్యత నిర్వర్తించనప్పుడు ఆ పదవి ఎందుకు? మనం ఎన్నుకున్న సర్పంచ్ గ్రామంలో లేకుంటే ఎలా ఉంటుంది? ప్రాజెక్టుల కోసం భూసేకరణ చేస్తే.. ప్రజలను రెచ్చగొడుతున్నారు. మన ప్రజలకు ఉపాధి కోసం పరిశ్రమలు తేవాలని భావించాను. మాయమాటలు చెప్పి ప్రజలను రెచ్చగొట్టి పరిశ్రమలు అడ్డుకున్నారు. నా సోదరులు ప్రజా సేవ చేస్తుంటే, ఏ పదవి ఉందని ప్రశ్నిస్తున్నారు. కేసీఆర్ కుటుంబంలా మా ఇంట్లో అందరూ పదవులు పొందలేదు. సోదరులు, బంధువులు, అందరికీ పదవులు ఇస్తేనే.. మంచిదా? కుటుంబమంతటికీ పదవులు ఇచ్చి దోపిడీ చేసే వ్యక్తిని కాదు'' అని రేవంత్‌రెడ్డి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు.

# రాష్ట్రాల హక్కులను హరించే అధికారం కేంద్రానికి లేదు

**మొదటిపేజీ తరువాయి**



కానీ, బాధ్యతాయుతమైన కేంద్ర మంత్రి పదవిలో ఉండి మీకు ఒక్క ఇల్లు కూడా ఇవ్వము అని మాట్లాడుతున్నారు.రాజ్యాంగంలోఉన్న ఫెడరల్ స్ఫూర్తి ఏమైనట్లు అని సూటిగా ప్రశ్నించారు. బండి సంజయ్ వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు. కేంద్రంలో ఏ పార్టీ అధికారంలో ఉన్నా రాష్ట్రాల హక్కులను హరించే అధికారం వాటికి లేదని స్పష్టం చేశారు. రాహుల్ గాంధీ రాజ్యాంగాన్ని పట్టుకొని తిరుగుతున్నాడు. దేశమంతా తిరుగుతూ రాజ్యాంగాన్ని కాపాడాలి అని అంటున్నారు. నేను ఆయనను తెలంగాణకు స్వాగతిస్తున్నా.. మీరు రాష్ట్రంలో అధికారంలో ఉన్నారు. మీరు చెబుతున్న రాజ్యాంగాన్ని ముందు తెలంగాణలో కాపాడాలని హితవు పలికారు. కొన్ని నెలల క్రితం ఆసిఫాబాద్‌లో మతకల్లోలాలు జరిగి వందలాది మంది నిరాశ్రులయ్యారు. వాళ్ల గురించి ఒక్క నాయకుడు కూడా మాట్లాడటం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఆసిఫాబాద్‌లో నెలల తరబడి ఇంటర్నెట్ సేవలు నిలిపివేశారు. ఇప్పటికీ ప్రభుత్వం నుంచి వాళ్లకు ఎలాంటి ఆర్థిక సహాయం గానీ నష్టపరిహారం కానీ అందలేదన్నారు. ప్రభుత్వ పెద్దలు కనీసం వాళ్లను పరామర్శించలేదు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు కనీసం అటు వైపు చూడలేదన్నారు. రాజ్యాంగ విలువలని తుంగలో తొక్కుతున్నారని మండిపడ్డారు. ఇలాంటి సందర్భంలో విద్యార్థులు ఈ కార్యక్రమం నిర్వహించడాన్ని కవిత అభినందించారు.


# రాష్ట్రాలపై కేంద్రం దండయాత్ర చేస్తోంది

## సీఎం రేవంత్‌రెడ్డి



**విశ్వంభర, హైదరాబాద్:** వీసీల నియామకం యూజీసీ ద్వారా చేపట్టే యత్నం జరుగుతోందని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. డా.బీఆర్ అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయంలో అంబేడ్కర్ విగ్రహావిష్కరణ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. యూజీసీ ద్వారా కేంద్రం పెత్తనం చేసే ప్రయత్నం మంచిది కాదన్నారు. వర్సిటీల స్వయం ప్రతిపత్తి హరించాలని కేంద్రం చూస్తోందని చెప్పారు. ''వర్సిటీలపై రాష్ట్ర హక్కును కేంద్రం ఎలా తీసుకుంటుంది. కేంద్రం కుట్రలను ఎలాగైనా అడ్డుకోవాల్సిందే. ఇతర సీఎంలతో కలిసి యూజీసీ నిబంధనలపై పోరాడతాం. యూజీసీ కొత్త నిబంధనలు రాజ్యాంగంపై దాడి వంటివే. రాష్ట్రాలపై కేంద్రం దండయాత్ర చేస్తోంది. ఇలాంటి విధానాలతో రాజ్యాంగం మనుగడ సాగిస్తుందా? అంబేడ్కర్ రాసిన రాజ్యాంగంలోనే అధికార విభజన ఉంది. కేంద్రం తక్షణమే యూజీసీ నిబంధనలు ఉపసంహరించుకోవాలి. కేంద్రం ఒక్కొక్కటిగా రాష్ట్రాల హక్కులు గుంజుకుంటే ఎలా? తీరు ఇలాగే ఉంటే.. రాష్ట్రాలు నామమాత్రం అవుతాయి.పద్మ అవార్డుల విషయంలో తెలంగాణపై వివక్ష చూపింది. రాష్ట్రం సిఫార్సు చేసిన వారికి పురస్కారాలు ఇవ్వలేదు. గద్దర్, చుక్కా రామయ్య, అందెశ్రీ, గోరటి వెంకన్న, జయధీర్ తిరుమలరావు పేర్లు సిఫార్సు చేశాం. ఏపీకి ఐదు అవార్డులు ఇచ్చారు.. మనకు నాలుగైనా ఇవ్వలేదు. ఈ వివక్షపై కేంద్రానికి లేఖ రాస్తా. మందకృష్ణకు పద్మశ్రీ ఇవ్వడాన్ని స్వాగతిస్తున్నాం. ప్రొఫెసర్ల వయోపరిమితి 65కు పెంచే ఆలోచన ఉంది'' అని రేవంత్‌రెడ్డి తెలిపారు.

# విజయవాడలో గణతంత్ర వేడుకలు



## జాతీయజెండా ఎగురవేసిన గవర్నర్

**విశ్వంభర, విజయవాడ:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా గణతంత్ర వేడుకలు ఘనంగా నిర్వహిస్తున్నారు. విజయవాడలోని ఇందిరాగాంధీ మున్సిపల్ గ్రౌండ్‌లో గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. కార్యక్రమంలో సీఎం చంద్రబాబు , డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ , మంత్రి లోకేశ్ పాల్గొన్నారు. రాష్ట్ర ప్రజలు అభివృద్ధి కోరుకుంటున్నారని గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ అన్నారు. ప్రజల ఆకాంక్షలు నెరవేర్చే దిశగా కూటమి ప్రభుత్వం పని చేస్తోందని చెప్పారు. గత ప్రభుత్వం భారీగా అప్పులు చేసి సమస్యలు సృష్టించిందన్నారు. విశాఖ స్టీల్ ప్లాంట్‌కు కేంద్రం నుంచి ప్రత్యేక ప్యాకేజీ వచ్చేలా చేసినట్లు పేర్కొన్నారు. స్వర్ణాంధ్ర విజన్ దిశగా తమ ప్రభుత్వం అడుగులు వేస్తోందన్నారు. ప్రజలకు ఆరోగ్యం, ఐశ్వర్యం, ఆనందం కలగాలనేదే తమ నినాదమని చెప్పారు. 10 సూత్రాల అమలు ద్వారా అనుకున్న లక్ష్యాలు సాధిస్తామని వివరించారు. ఉండవల్లిలో సీఎం చంద్రబాబు గణతంత్ర వేడుకలను నిర్వహించారు. గాంధీజీ, అంబేద్కర్ చిత్రపటాలకు నివాళి అర్పించారు. జాతీయ జెండాను ఆవిష్కరించి మిఠాయిలు పంచారు.

# 100వ ప్రయోగానికి ఇస్రో సిద్ధం

**విశ్వంభర, శ్రీహరికోట:** భారతీయ అంతరిక్ష పరిశోధనా సంస్థ మరో మైలు రాయికి చేరుకునేందుకు సిద్ధమైంది. జనవరి 29న శ్రీహరికోటలోని సతీశ్ ధావన్ స్పేస్ సెంటర్ నుంచి వందో ప్రయోగం చేపట్టనున్నది. జీఎస్ఎల్వీ--ఎఫ్15 రాకెట్‌ను నింగిలోకి పంపనున్నది. ఈ రాకెట్ ద్వారా ఎన్వీఎస్-02 ఉపగ్రహాన్ని భారత్ స్పేస్‌లోకి పంపనున్నది. అయితే, జీఎస్ఎల్వీ-15 రాకెట్‌తో ఎన్‌వీఎస్ ఉపగ్రహం అనుసంధాన ప్రక్రియ పూర్తయ్యిందని ఇస్రో ఆదివారం పేర్కొంది. ఈ విషయాన్ని సోషల్ మీడియా 'ఎక్స్' పోస్ట్‌లో పేర్కొంది. ప్రయోగం సందర్భంగా కౌంట్‌డౌన్‌లో మూడురోజుల కంటే తక్కువ సమయం మాత్రమే మిగిలి ఉందని ఇస్రో పేర్కొంది. జీఎస్ఎల్వీ-ఎఫ్ 15 రాకెట్ ఎన్‌వీఎస్-02 ఉపగ్రహాన్ని భూస్థిర లక్ష్యలో ప్రవేశపెడుతుందని పేర్కొంది. షార్‌లోని రెండో లాంచ్‌ప్యాడ్ నుంచి ప్రయోగం చేపట్టనున్నట్లు తెలిపింది. ఈ ఉపగ్రహం సెకండ్ జెనరేషన్ శాటిలైట్ కాగా.. ఎన్‌వీఎస్-01 ఉపగ్రహాన్ని 29 మే 2023న ఇస్రో నింగిలోకి పంపింది. ఇది ఎన్‌వీఎస్-02 ఉపగ్రహం ఎన్‌వీఎస్ సిరీస్‌లో రెండో ఉపగ్రహం. ఎల్1, ఎల్5, ఎస్ బ్యాండ్‌లలో నావిగేషన్ పేలోడ్లను.. అలాగే తొలితరం ఉపగ్రహం ఎన్‌వీఎస్-01లో ఉన్నట్లుగానే సీబ్యాండ్‌లో రేజింగ్ పేలోడ్స్ ఉంటాయి. నావిక్‌అనేది భారతదేశ స్వతంత్ర ప్రాంతీయ నావిగేషన్ ఉపగ్రహ వ్యవస్థ. భారత భూభాగం నుంచి దాదాపు 1500 కిలోమీటర్ల వరకు విస్తరించి ఉన్న ప్రాంతాల్లో వినియోగదారులకు ఖచ్చితమైన స్థానం, వేగం, సమయం సేవలను అందించడం దీని ఉద్దేశం. కొత్త శాటిలైట్‌తో దేశీయ నావిగేషన్ వ్యవస్థ నావిక్ మరింత విస్తృతం కానున్నది. ఈ ఉపగ్రహాన్ని బెంగళూరులోని యూఆర్‌రావు శాటిలైట్ సెంటర్‌లో రూపొందించగా.. ఇతర శాటిలైట్ సెంటర్లు సహకారం అందించాయి. జీఎస్ఎల్వీ-ఎఫ్15 రాకెట్ జీఎస్ఎల్వీ సిరీస్‌లో 17వది కావడం విశేషం. దేశీయ క్రయోజెనిక్ స్టేజ్ కలిగిన 11వ రాకెట్. ఈ ప్రయోగం ద్వారా ఎన్‌వీఎస్-02 ఉపగ్రహాన్ని జియోసింక్రనస్ ట్రాన్స్‌ఫర్ ఆర్బిట్‌లోకి ఇస్రో ప్రవేశపెడుతుంది.

# హైదరాబాద్‌లో కిడ్నీ రాకెట్.. డాక్టర్ రాజశేఖర్ అరెస్ట్




**విశ్వంభర, హైదరాబాద్:** సంచలనంగా మారిన సరూర్‌నగర్ అలకనంద ఆసుపత్రిలో కిడ్నీ రాకెట్ కేసులో దర్యాప్తును పోలీసులు వేగవంతం చేశారు. కిడ్నీ మార్పిడి శస్త్ర చికిత్సలో కీలకంగా వ్యవహరించిన డాక్టర్ రాజశేఖర్‌ను రాచకొండ పోలీసులు చెన్నైలో అదుపులోకి తీసుకున్నారు. విశాఖపట్నంకు చెందిన రాజశేఖర్‌ను చెన్నై నుంచి హైదరాబాద్‌కు తీసుకొస్తున్నట్టు సమాచారం. ఇప్పటికే ఈ కేసులో 9మందిని పోలీసులు అరెస్టు చేశారు.కిడ్నీ మార్పిడి రాకెట్ తెలంగాణ, కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాలతో ముడిపడి ఉండటంతో కేసు కీలకంగా మారింది. తాజా వ్యవహారంలో కిడ్నీలు దానం చేసిన ఇద్దరు, గ్రహీతలు ఇద్దరు గాంధీ ఆసుపత్రిలో కోలుకుంటున్నారు. వారు ఇంకా నీరసంగా ఉన్నట్లు వైద్యులు చెబుతున్నారు. కొంత కోలుకున్న తర్వాత వారినుంచి వివరాలు రాబట్టే అవకాశం ఉంది. వారిని డిశ్చార్జి చేసిన తర్వాత పోలీసులు పూర్తిస్థాయిలో విచారించే అవకాశం ఉంది.

# తెలంగాణ రాజ్‌భవన్‌లో 'ఎట్ హోం' కార్యక్రమం..

## హాజరైన సీఎం రేవంత్‌రెడ్డి

**విశ్వంభర, హైదరాబాద్:** గణతంత్ర దినోత్సవం సందర్భంగా రాజ్‌భవన్‌లో నిర్వహించిన 'ఎట్ హోం' కార్యక్రమం ఆహ్లాదకరమైన వాతావరణంలో జరిగింది. ఈ సందర్భంగా గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ తేనీటి విందు ఇచ్చారు. ఈ కార్యక్రమానికి సీఎం రేవంత్‌రెడ్డి, స్పీకర్ ప్రసాద్‌కుమార్, హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సుజయ్ పాల్ సహా పలువురు ప్రముఖులు హాజరయ్యారు.





ఎమ్మార్పీఎస్ వ్యవస్థపాక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగకు కేంద్ర ప్రభుత్వం పద్మశ్రీ అవార్డు ప్రకటించడం సందర్భంగా వారిని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభకాంక్షలు తెలిపిన తెలంగాణ రాష్ట్ర ఎమ్మార్పీఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ గంట సుదర్శన్ మాదిగ.

- విశ్వంభర, హైదరాబాద్

## మందకృష్ణ కు 'పద్మశ్రీ' కేంద్ర ప్రభ్యుత్వానికి కృతజ్ఞతలు



**విశ్వంభర, ఎల్బీనగర్:** సామాజిక ఉద్యమాల పితామహుడు, ఆరోగ్య స్ఫూర్తి దాత, వికలాంగుల ఆత్మ బంధువు, మాదిగల జాతి పీత, అభినవ అంబేద్కర్, ముప్పై ఏళ్ల సామాజిక ఉద్యమం.. పట్టు వదలని విక్రమార్కుడు,అణగారిన వర్గాల ఆత్మగౌరవ జెండా, దండోరా దళపతి, అంటరాని జాతులకు ఆత్మ గౌరవం నేర్పి న పీడిత వర్గాల ప్రజల పిడికిలి, సామాజిక ఉద్యమాలతో ఈ తెలుగు నేలపై ఎన్నో ఫలితాలను సాందించిన యోధుడు, మహాజన సూర్యుడు, మాదిగల మహాత్ముడు,పేద ప్రజల నాయకుడికి 'పద్మశ్రీ' మందకృష్ణ మాదిగ కి భారత ప్రభుత్వం ప్రజా వ్యవహారలు (పద్మశ్రీ అవార్డు) ను ప్రకటించినందుకు కేంద్ర ప్రభ్యుత్వానికి కృతజ్ఞతలు. మహాజన నేత మందకృష్ణ మాదిగకి ఎమ్మార్పీఎస్ ఎల్బీ నగర్ కమిటీ పక్షాన కొమ్ము రాజశేఖర్ మాదిగ ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలిపారు.

## నిఖార్సయిన ఉద్యమకారున్ని కోల్పోయాం

### మాజీ ఎమ్మెల్సీ మృతిపట్ల సంతాపం ప్రకటించిన డా.కాచం

**విశ్వంభర, హైదరాబాద్ :** మాజీ ఎమ్మెల్సీ ఆర్.సత్యనారాయణ మృతిపట్ల వీ3 న్యూస్, విశ్వంభర దినపత్రికల సీఎండీ డా.కాచం సత్యనారాయణ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. సీనియర్ జర్నలిస్టుగా, ఉద్యమకారునిగా వారు అందించిన సేవలు మరువలేనివన్నారు. పట్టభద్రుల ఎమ్మెల్సీగా, తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ సభ్యుడిగా సత్యనారాయణ తన దైన ముద్ర వేశారన్నారు. తెలంగాణ ఉద్యమంలో వారి కృషి ఎనలేనిదన్నారు. సత్యనారాయణ మృతితో తెలంగాణ ఒక నిఖార్సయిన ఉద్యమకారున్ని కోల్పోయిందని కాచం అన్నారు. వారి ఆత్మకు శాంతి చేకూరాలన్నారు.

## అయోధ్యనగర్ కాలనీలో గణతంత్ర దినోత్సవం

**విశ్వంభర, మీర్ పేట్:** 76వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా మీర్ పేట్ లోని అయోధ్య నగర్ కాలనీలో గల కమ్యూనిటీ హాల్ వద్ద బళ్లారి శ్రీనివాసులు అధ్యక్షతన జెండా ఆవిష్కరణ కార్యక్రమం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎడ్ల మల్లేష్ ముదిరాజ్, కమిటీ సలహాదారులు వేముల సత్యనారాయణ, సుభాష్, యాదగిరి, రామగిరి యాదగిరి, కమిటీ ప్రధాన కార్యదర్శి కూర రమేష్, వర్కింగ్ ప్రెసిడెంట్లు మేకల నవీన్, వేముల రాము, సహాయ కోశాధికారి మూర్తి, సభ్యులు కిరణ్ కుమార్, నందు, నరసింహ, వినోద్ కుమార్, వెంకటేష్, రాజేష్ రెడ్డి, మహిళలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పెద్దలు మాట్లాడుతూ రాజ్యాంగం ప్రాముఖ్యతను తెలియజేస్తూ రాజ్యాంగం రచించిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ని కొనియాడారు. అంబేద్కర్ కొన్ని వర్గాల కు మాత్రమే లీడర్ కాదని, అన్ని వర్గాల ప్రజలకు మేలు చేసిన గొప్ప మేధావి అన్నారు. స్త్రీలకు ఓటు హక్కు మరియు పురుషులతో సమానంగా సమానత్వపు హక్కును, ఆర్థిక వ్యవస్థలో బ్యాంకింగ్ రంగాన్ని ప్రవేశపెట్టిన గొప్ప ఆర్థికవేత్త, భారతదేశంలో నివసిస్తున్న ప్రజలందరికీ ఓటు హక్కును కల్పించిన గొప్ప దూరదృష్టి గల లీడర్, సమాజంలో వెనుకబడిన వర్గాలు బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ వర్గాలకు రిజర్వేషన్ కల్పిస్తూ రాజ్యాంగాన్ని లిఖించిన మహానేత అని కొనియాడారు. గత ఐదు సంవత్సరాలుగా 36వ డివిజన్ కార్పొరేటర్ గా విజయవంతంగా పనిచేసి అయోధ్య నగర్ కాలనీ అభివృద్ధికి కృషి చేసిన యెడ్ల మల్లేష్ ముదిరాజ్ ని భవిష్యత్తులో కూడా ఒక మంచి రాజకీయ నాయకులుగా ఎదగాలని కోరుకుంటూ అయోధ్య నగర్ కాలనీ అసోసియేషన్ కమిటీ తరపున సన్మానం చేయడం జరిగినది. తర్వాత మిఠాయి పంపిణీ చేశారు.



# అసమానతలు లేని సమాజాన్ని నిర్మించాలి : డా.కాచం

### వీ3 న్యూస్, విశ్వంభర దినపత్రిక కార్యాలయంలో ఘనంగా గణతంత్ర వేడుకలు



**విశ్వంభర, చైతన్యపురి :** 76వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని విత్రీ న్యూస్ ఛానల్ ప్రధాన కార్యాలయంలో చైర్మన్ డా . కాచం సత్యనారాయణ జెండా ఆవిష్కారణ చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 75 వసంతాలు పూర్తి చేసుకొని 76 వ వసంతంలోకి అడుగుపెడుతున్న సందర్భంలో ప్రపంచవ్యాప్తంగా ఉన్న భారతీయులకు, విత్రీ న్యూస్ ప్రేక్షకులకు, వీక్షకులకు , పాఠకులకు గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అంబెడ్కర్ ఇచ్చిన స్ఫూర్తి ని విస్మరించి అట్టడుగున ఉన్న ప్రజానీకానికి అసమానతలు తొలిగించి అంబెడ్కర్ రాసిన రాజ్యాంగాన్ని నిర్లక్ష్యం చేస్తూ కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాలు బహుజనులు అని , దళితులు అని అధికారం కట్టబెట్టడంలో విఫలం అయ్యాయని తెలిపారు. అన్ని ప్రభుత్వాలు చిత్తశుద్ధిగా పని చేయడం లేదు. ఆనాడు రాజ్యాంగ పరిషత్ ద్వారా 256 మంది రచించిన రాజ్యాంగంకు అంబెడ్కర్ చైర్మన్ గా ఉండి, తప్పకుండా అసమానతలు పెరుగుతాయి అనే నేపథ్యంలో ఆరోజే రిజర్వేషన్స్ కల్పించడం జరిగింది . ఇంకా ఇప్పటికి అట్టడుగున స్థాయికి నెట్టివేయబడే పరిస్థితులు కనిపిస్తున్నాయి. అలాగే మంద కృష్ణ చేసిన 30 ఏళ్ల ఎమ్మార్పీఎస్ న్యాయ బద్ద పోరాటం చేసిన నేపథ్యంలో ఎబిసిడి వర్గీకరణ సాధించుకున్నప్పటికీ సుప్రీం కోర్ట్ ఇచ్చిన తీర్పును రాష్ట్ర ప్రభుత్వాలు అమలు పరిచి ఆగష్టు 15వ తేదీ వరకు వర్గీకరణ చేయాల్సిన బాధ్యత కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మీద ఉంది . అసమానతలు లేని సమాజాన్ని నిర్మించడంలో ప్రభుత్వాలు , పాలకుల మీద ఉందని అన్నారు . ఈ కార్యక్రమంలో వీ3 న్యూస్ ఎడిటర్, మందడి భరత్ రెడ్డి, వీ3 న్యూస్, విశ్వంభర బ్యూరో చీఫ్ పోతుగంటి వెంకట రమణ , సీనియర్ రిపోర్టర్స్ దుమ్మాజి నవీన్ , ఏలే మహేష్ నేత , న్యూస్ ప్రజెంటర్ శైలజ, సీనియర్ సబ్ ఎడిటర్స్ శివ ప్రసాద్ , వెంకటేశ్వర్లు, అడ్మిన్ చెన్నోజు విద్యాసాగర్, మేడికొండ పరమేష్ , , మార్కెటింగ్ మేనేజర్ రాజు , అఖిల్ , వరలక్ష్మి , శ్రీవాణి , సౌజన్య , వర్ష , భార్గవి , రాజు , సాయి , వెంకట్ రెడ్డి , కిరణ్ , ప్రసాద్ , ఎమిలియా, ఎమ్మార్పీఎస్ సుధాకర్ మాదిగ , సమాచార హక్కు వికాస సమితి అధ్యక్షుడు డా . యర్రమాద కృష్ణారెడ్డి ,దాము మహేందర్ యాదవ్ , ఇరుగు శ్రీధర్ , మాదగోని అరుణ్ కుమార్ , బోయపల్లి రమేష్ , మధు , రాఘవేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రజక వృత్తిదారుల సమాఖ్య క్యాలెండర్ ఆవిష్కరణ



**విశ్వంభర, చైతన్యపురి :** గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని తెలంగాణ రజక వృత్తిదారుల సమాఖ్య క్యాలెండర్ ను రాష్ట్ర సమితి ఆధ్వర్యంలో చైతన్యపురి శివాజీ విగ్రహం వద్ద విత్రీ న్యూస్ ఛానల్ , విశ్వంభర దినపత్రిక చైర్మన్ డా . కాచం సత్యనారాయణ చేతుల మీదుగా క్యాలెండర్ ఆవిష్కరణ చేపట్టారు. ఈ కార్యక్రమంలో రజక వృత్తిదారులు , తెలంగాణ ఉద్యమకారులు తదితరులు పాల్గొన్నారు.

## ద్వారకాపురంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు



**విశ్వంభర, ఎల్బీనగర్:** ద్వారకాపురంలో నిర్వహించిన గణతంత్ర దినోత్సవ వేడుకలలో సీనియర్ సిటిజన్ అసోషియేషన్ అధ్యక్షులు ప్రసాదరావు, కాపు సంఘం రాష్ట అధ్యక్షులు సురేష్ నాయుడు జాతీయు జెండా ను ఆవిష్కరించారు. కాంగ్రెస్ నాయకులు కే శశిధర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో నాయకులు కౌశిక్, శ్రీనివాస్, హృతిక్, మోహన్ రెడ్డి కుక్కునూరు, అజయ్, సుబ్బారావు, రాంరెడ్డి, రాంసుబ్బారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## గౌరవ డాక్టరేట్ పొందిన కొదుమూరి దయాకర్ రావు



**విశ్వంభర, సూర్యాపేట:** గత 30 సంవత్సరాలుగా సామాజిక రంగంలో విశిష్టమైన సేవలు అందించినందుకు గాను భద్రాద్రి కొత్తగూడెంజిల్లా చంద్రుగొండ మండలం, దామరచర్ల గ్రామానికి చెందిన కోదుమూరి దయాకర్ రావు కి ఫ్రెండ్షిప్ మినిస్ట్రీస్, ఇందిరా ఆర్ట్ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో త్యాగరాజ గాన సభలో నిర్వహించిన సభలో డాక్టర్ మాణిక్ ప్రభు, లయన్ శ్రీరామ్ దత్త, ప్రతాప్ భీమవరపు ల చేతుల మీదుగా గౌరవ డాక్టరేట్ ను ప్రధానం చేశారు. కొదుమూరు దయాకర్ రావు రాజకీయ రంగంలో ఉంటూ ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజా సేవ చేస్తూనే, కళా రంగానికి సంబంధించిన కళాకారులను ప్రోత్సహించడానికి తెలంగాణ ఫిల్మ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ నందు ఈసీ మెంబర్ గా కళాకారులను ప్రోత్సహిస్తున్నారు. అదేవిధంగా వైశ్యులలోని పేదలకు, పేద విద్యార్థులకు సహాయం చెయ్యడం జరుగుతుంది. ఫ్రెండ్షిప్ మినిస్ట్రీస్, ఇందిరా ఆర్ట్ ఫౌండేషన్ నిర్వాహకులు డాక్టర్ ఆలూరు విల్సన్, డాక్టర్ ఎన్ ఇందిర మాట్లాడుతూ సమాజంలో వివిధ రంగాల్లో ఉత్తమ సేవలు అందించే వారిని గుర్తించి వారికి సముచిత ప్రోత్సాహాన్ని అందించడంలో భాగంగా గౌరవ డాక్టరేట్ లను, సేవా అవార్డులను ఇవ్వడం జరుగుతుందని ప్రముఖుల సలహాలు, సూచనలతో ఆయా రంగాల్లో విశిష్టమైన సేవలు అందించిన వారిని గుర్తించి గౌరవించడం, ప్రోత్సహించడం జరుగుతుందని అన్నారు. గౌరవ డాక్టరేట్ , సేవ అవార్డులు పొందిన వారు వారి సేవలను విస్తరించి పేద వారికి సహాయం పడడంలో మరింత కృషి చెయ్యాలని కోరారు. ఈ కార్యక్రమంలో బెస్ట్ సేవా సొసైటీ వ్యవస్థాపక అధ్యక్షులు బుక్కా ఈశ్వరయ్య, వెంశెట్టి వెంకటేశ్వర్ రావు, ప్రముఖ సామాజిక కార్యకర్త కోటయ్య, సమాచార హక్కు వికాస సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ యర్రమాద కృష్ణారెడ్డి. వై.హేమలత, తదితరులు పాల్గొన్నారు.

## పేదల కళ్లలో వెలుగులు నింపడానికే ఇందిరమ్మ ఇళ్ల పథకం

### - తెలంగాణ పర్యాటక అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి



**విశ్వంభర, సూర్యాపేట:** సూర్యాపేట రూరల్ మండలం కేటీ అన్నారం గ్రామంలో ఏర్పాటు చేసిన ప్రజా పాలన రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, కొత్త రేషన్ కార్డుల మంజూరు వంటి నాలుగు ప్రతిష్ఠాత్మక సంక్షేమ పథకాలకు శ్రీకారం చుట్టబోతున్న నేపథ్యంలో ఆ పథకాల అమలు ప్రారంభోత్సవం కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్ శాఖ, సూర్యాపేట జిల్లా ఇన్చార్జీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మరియు తెలంగాణ పర్యాటక అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్, టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పటేల్ రమేష్ రెడ్డి తో పాటు సూర్యాపేట నియోజకవర్గ శాసనసభ్యులు గుంతకంట్ల జగదీశ్వర్ రెడ్డి, సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ మరియు విధ హోదాలో ఉన్న ప్రజా ప్రతినిధులు, అధికారులు పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా తెలంగాణ పర్యాటక అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్, టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పటేల్ రమేష్ రెడ్డి మాట్లాడుతూ కేటీ అన్నారం కుప్పిరెడ్డి గూడెం గ్రామ ప్రజలకు 76 వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేశారు. 13 నెలల క్రితం ఏర్పడిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా ప్రజలకు ఇచ్చిన హామిలను 100 రోజులలో ఆరు గ్యారంటీ లను అమలుచేశారని అన్నారు. గత పది సంవత్సరాల నుండి రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్ల కోసం ఎదురుచూస్తున్న పేదల కళ్లలో వెలుగులు నింపడానికి కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పథకం జనవరి 26 నుండి అమలు చేస్తుందని, భూమి లేని వ్యవసాయ కూలీలకు సంవత్సరానికి 12 వేల రూపాయలు ఆర్థిక సహాయం చేసే ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ను అందజేస్తున్నట్లు తెలిపారు. గ్రామ సభలో ధరఖాస్తు చేసిన వారికి వారి అర్హతలను బట్టి నాలుగు సంక్షేమ పథకాలు రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డు లు, ఇందిరమ్మ ఇండ్లు పథకాలు అమలు చేస్తామని అన్నారు. గతంలో వైఎస్ రాజశేఖర్ రెడ్డి ప్రభుత్వ పాలనలో సూర్యాపేట ఎమ్మెల్యే లు రాంరెడ్డి దామోదర్ రెడ్డి, వేదాసు వెంకయ్యల హయాంలో పేదలకు వేలాది ఇళ్ల నిర్మాణం చేశారని, ప్రస్తుత ప్రభుత్వం కూడ అదేవిధంగా ప్రతి పేదవారికి ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం చేస్తామని పటేల్ రమేష్ రెడ్డి తెలిపారు. అనంతరం లబ్ధిదారులకు పత్రాలు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆర్డీఓ వేణుమాధవ్, ఎంఆర్ఓ శ్యామ్ సుందర్ రెడ్డి, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి శ్రీధర్ రెడ్డి, వివిధ హోదాలో ఉన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఉన్నత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



పద్మభూషణ్ అవార్డుకు ఎంపికైన ప్రముఖ సినీ నటుడు నందమూరి బాలకృష్ణ ను ఆయన నివాసంలో కలిసి శుభాకాంక్షలు తెలిపిన కేంద్రమంత్రి కిషన్ రెడ్డి.

- విశ్వంభర, హైదరాబాద్



జనవరి 26, 2025 న, 76వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాటి మరియు గౌరవ జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్ చేతుల మీదుగా జిల్లా ఉత్తమ వ్యవసాయ విస్తరణ అధికారిగా అవార్డును స్వీకరించిన సోమపంగు మధు ఏఈఓ గోడకొండ్ల క్లస్టర్, చింతపల్లి మండలం, నల్గొండ జిల్లా.

- విశ్వంభర, నల్గొండ

## లేబర్ అడ్డా కమిటీ ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవం



**విశ్వంభర, ఎల్బీనగర్:** వనస్థలిపురం లేబర్ అడ్డా కమిటీ ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవం సందర్భంగా జాతీయ జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి కిసరి నర్సిరెడ్డి సీఐటీయూ ఎల్బీనగర్ సర్కిల్ కన్వీనర్ ఆలేటి ఎల్లయ్యలు హాజరై మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భారత రాజ్యాంగ పితామహుడు ఎంతో కష్టపడి బడుగు బలహీన వర్గాలకు అందరికి సమాన హక్కుల కోసం రెండు సంవత్సరాల 11 నెలల 18 రోజులు కష్టపడి నిరంతరం శ్రమించి భారత రాజ్యాంగాన్ని నిర్మించడం జరిగింది. రాజ్యాంగంలో పొందపరచినటువంటి హక్కులు సంపద అందరికీ అందేటట్టుగా పరిపాలనలో ఉన్న పాలకులు సమాన హక్కుల కోసం సమానత్వం కోసం పాటుపడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అడ్డా అధ్యక్షులు అంజయ్య , సహాయ కార్యదర్శి కాశయ్య , సుమన్ , భారతమ్మ , జయమ్మ ,లక్ష్మి , ఋషి పాల్గొన్నారు.

# విశ్వనాథ సాహిత్యం అజరామరం

## సర్వ విధ సాహిత్య ప్రక్రియల్లో ప్రవీణులు కవి సమ్రాట్ విశ్వనాథ సత్యనారాయణ



తెలుగువారికి తొలి జ్ఞానపీఠాన్ని అందించిన కవిసమ్రాట్ విశ్వనాథ సత్యనారాయణ .. విశ్వనాథ వారి ఏ రచన అయినా సరే భారతీయ ఆత్మను, జీవుని వేదనను ప్రతిబింబించేదే. ప్రతీ అక్షరంలోను అసాధారణ ఊహాశక్తిని, అద్భుత రచనాశైలిని నింపి పాఠకుల హృదయాలలోకి పరుగులెత్తించగలిగిన శక్తి ఆయన సొంతం. తెలుగు సాహిత్య ప్రక్రియల్లో విశ్వనాథ వారు స్పృశించని ప్రక్రియలేదు. తన రచనల ద్వారా కులాతీత, మతాతీత విధానాలను ఎండగట్టారు. ఆధునిక తెలుగు రచయితల్లో ఆయన పేరు లేకుండా తెలుగు సాహిత్య చరిత్ర గురించి వివరించలేం

ఆయన ఒక విశ్వవిద్యాలయం. మన సాంప్రదాయాలు కట్టుబాట్లు చెదరరాదని గస్తీ తిరిగిన యుద్ధనౌక! గాఢ ప్రతిభాశాలి. ధిషణాహంకారి. ఆంధ్ర సాహిత్య క్షేత్రంలో విశ్వనాథ సత్యనారాయణ చేయని సేద్యం లేదు, పండించని పంట లేదు. తెలుగుజాతి పట్ల విశ్వనాథకు అలవిమాలిన ఆపేక్ష. ఉత్తరాదిన పుట్టి పెరిగిన రాముడు, విశ్వనాథ ప్రాపకంలో తెలుగురాముడు అయినాడు. నా రాముడని తనివితీరా కలవరించి పలవరించారు. విశ్వనాథకున్న అనుచర వర్గం, శిష్య వర్గం మరొకరికి లేదు. ఇష్టులు, అయిష్టులు కలిసి విశ్వనాథను నాడు నేడు కూడా సజీవంగా ఉంచుతూ వస్తున్నారు.

సర్వవిధ సాహిత్య ప్రక్రియలను స్పృశించి, ఉత్తమ కవితా గుణాలను పుణికి పుచ్చుకొని, ఆంధ్ర సాహిత్య చరిత్రలో ప్రావీణ్యతను పొంది, తమకంటూ ఒక విశిష్ట స్థానాన్ని సంపాదించుకున్న సాహితీ మూర్తి కవి సమ్రాట్ విశ్వనాథ సత్యనారాయణ . తెలుగు సంస్కృతీ సంప్రదాయాలకు తమ రచనల్లో అధిక ప్రాధాన్యత ఇచ్చి ఎందరో పండితుల ప్రశంసలను పొందిన ఈ బహుముఖ ప్రజ్ఞాశాలి 1895 సెప్టెంబర్ 10న కృష్ణా జిల్లా నందమూరు గ్రామంలో శేషమాయి, శోభనాద్రి దంపతులకు నోముల పంటగా జన్మించారు. చిన్నతనం నుంచి అపారమైన పాండిత్యాన్ని ప్రదర్శించిన విశ్వనాథ వారు తిరుపతి వెంకట కవులలో ఒకరైన చెళ్ళపిళ్ళ వెంకట శాస్త్రి ప్రియ శిష్యుడుగా ఆయన అడుగుజాడల్లో నడుస్తూ తమ పాండితీ ప్రకర్షకు మెరుగులు దిద్దుకున్నారు.

**తొలి రోజుల్లో భావకవితా విను వీధుల్లో...**

కృష్ణాజిల్లా మచిలీపట్నంలో బి.ఏ. పూర్తి కాగానే జాతీయ భావాల పట్ల ఆకర్షితులైన విశ్వనాథ వారు సహాయ నిరాకరణ ఉద్యమంలో పాల్గొన్నారు. మచిలీపట్నంలోని ఆంధ్ర జాతీయ కళాశాలలో ఉపాధ్యాయునిగా ఉద్యోగ జీవితం ప్రారంభించి బందరు హిందూ కళాశాల, గుంటూరు ఏసీ కళాశాల, విజయవాడ ఎస్ఆర్ఆర్ అండ్ సివిఆర్ కళాశాలల్లో అధ్యాపకునిగా రాణించి పదవీ విరమణ చేశారు. 1958 నాటికి తెలుగు వెలుగు సాహిత్యంలోని సకల కవిత ప్రక్రియలలో ఎంతో ప్రావీణ్యం గడిచిన విశ్వనాథ వారు సాహితీ ప్రస్థానంలో తొలి రోజుల్లో భావకవుల ప్రభావంతో భావ కవితా విను వీధుల్లో విహరించినప్పటికీ ఆ తర్వాత వివిధ ప్రక్రియల్లోనూ శతాధిక రచనలు చేశారు. ఆయన ప్రౌఢ కవిగా పేరుగాంచినా తెలుగు నుడికారాలు, పలుకుబడులు సంభాషణాత్మకమైన నాటకీయ శైలి ఆయన రచనలకు వన్నెతెచ్చాయి. ప్రతిభ, వ్యుత్పత్తి, అభ్యాసాలు మూడు సమపాళ్లలో కనిపించే విశ్వనాథ వారు సంస్కృతాంధ్ర ఆంగ్ల భాష సాహిత్య రీతుల్ని బాగా ఆకలింపు చేసుకున్నారు. అందుకే ఆయన రచనల్లో వస్తు వైవిధ్యం, శిల్ప వైవిధ్యం కనిపిస్తాయి.

**పండితపామరులను రంజింపజేసిన విశ్వనాధ రచనా శైలి**

ఆయన శైలి విన్యాసం "కిన్నెరసాని" వంటి కావ్యాల్లో బాగా కనిపిస్తుంది...ఓహో కిన్నెరసానీ/ ఓహో కిన్నెరసానీ/ ఊహా మాత్రము లోపల/ నేల నిలువలే జవరాలా.... వెన్నెల వలె తెల్లని నీ/ సన్నని మేని ప్రసందులు/ కన్నులకును కనిపించెను/ చిన్ని తరగ చాలు ఓలే ఓహో.... వంటి వర్ణనలతో అలవోకగా అలతి అలతి పదాలతో సెలయేరులా గలగల పారితే, "ఆంధ్ర ప్రశస్తి" వంటి కావ్యాల్లో.. శ్రీకృష్ణవేణి గరిష్ట పాదస్తరం/ గాహత ప్రాకారమైనదియు/ గురుజాల దతిజన సమూహరక్తము గ్రోలు/ నాల్కవోలు పతాక నాటినదియు.. వంటి ఆంధ్ర వైభవ వర్ణనలతో పథకంబన గంభీర్యంతో జలపాతంలా దూకుతూ ఉంటుంది. అందుకే ఆయన శైలి పండితులతో పాటు పామరులను సైతం రంజింపజేసింది. ఋతుసంహారము, కుమారాభ్యుదయము, ఝాన్సీ రాణి, శశి దూతము ఇలా ఎన్ని కావ్యాలు రచించిన ఆయన పద్యాలలో పదవిన్యాసం ధారాపాతంగా సాగుతూనే ఉంటుంది. నిర్మల భక్తి ప్రపత్తులతో రచించిన కృష్ణ సంగీతము, గోపికా గీతాలు, భ్రమర గీతాలు మధుర కావ్యాలుగా పేరుగాంచాయి. సాహిత్య అకాడమీ బహుమతి అందుకున్న పది శతకాల సంపుటి "విశ్వనాథ మధ్యాక్కరలు" ఆయనలోని తాత్విక అభినివేశాన్ని, భక్తి పారవశ్యాన్ని తెలియజేస్తాయి. తన అర్ధాంగి పరమపదించినప్పుడు ఆయన రచించిన "వరలక్ష్మి త్రిశతి" ఆర్ద్రతతో కూడిన చక్కని స్మృతి కావ్యంగా పండితుల ప్రశంసలను అందుకుంది. పఠితులకు కన్నీళ్లు పెట్టించింది.

**విశ్వనాథ కీర్తి కిరీటాలనదగిన "రామాయణ కల్పవృక్షం", వేయి పడగలు" ఏకవీర**

ఆంధ్రుల గ్రామీణ సంస్కృతిపై మక్కువతో ఆయన వెలువరించిన కోకిలమ్మ పెళ్లి, కిన్నెరసాని పాటలు, గిరి కుమారుని ప్రేమ గీతాలు వంటి రచనలు ఉత్తమ గేయకావ్యాలుగా నేటికి కొనియాబడుతున్నాయి. ఆయన తన మానస పుత్రికగా పరిగణించే "రామాయణ కల్పవృక్షం" కావ్యం పండిత లోకంలో బహుదా ప్రశంసలను అందుకుంది. 1971లో ఈ కావ్యానికి భారత అత్యున్నత "జ్ఞానపీఠ" పురస్కారం లభించింది. ఆ సంవత్సరమే ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఆస్థాన కవిగా నియమితులయ్యారు కూడా. సమకాలీన జీవన విధానాన్ని ప్రతిబింబిస్తూ, పరమార్ధ ప్రతిపాదకమైన సందేశాలను వెలువరిస్తూ ఆయన రచించిన ఏకవీర తెలియని కట్ట ధర్మ చక్రం బద్ధన్న సేనాని కడిమి చెట్టు మొదలైన నవలలు దేశ చరిత్రలను రసవంతంగా చిత్రించాయి. ఆయన నవలలు అన్నీ ఒక ఎత్తు అయితే "వేయి పడగలు" నవల కేవలం 29 రోజుల్లో పూర్తి చేసిన వేయిపుటల ఈ నవల ఆదర్శవంతమైన జీవన విలువలకు లక్ష్యాలకు పెద్దపీట వేసింది. ఆశకు-అత్యాశకు మధ్య తృప్తికి-అసంతృప్తికి మధ్య శాంతికి-అశాంతికి మధ్య కొట్టుమిట్టాడే మానవ మనస్తత్వాన్ని ఈ నవల ప్రతిబింబించింది. దీనిని విజ్ఞాన సర్వస్వంగా విమర్శకులు పేర్కొన్నారు. మాజీ ప్రధానమంత్రి, బహు భాషావేత్త, బహుముఖ ప్రజ్ఞాశాలి శ్రీ పీ.వీ. నరసింహారావు గారు దీనిని ఆంగ్లంలోకి "సహస్ర ఫణ్" అనే పేరుతో అనువదించి దీనికి అంతర్జాతీయ ఖ్యాతిని కల్పించారు.

విశ్వనాథ రచనల్లో సంప్రదాయం, పద్య ప్రావీణ్యత, భాషా సౌందర్యం, సామాజిక స్పృహ, జాతీయత, మానవీయత విశ్వనాథ రచించిన 30 చిన్న కథల్లో వితంతు వివాహాన్ని ప్రోత్సహించడం వంటి అంశాలు కనిపిస్తాయి. విశ్వనాథ వారి బానిసలదీవి, ఉయ్యాల తాళ్లు, వంటి కవితా ఖండికలు ఆనాటి భారతీయుల బానిస బ్రతుకుల్ని ప్రతిబింబిస్తూ.. ఆయనలోని సామాజిక స్పృహను తేటతెల్లని చేస్తాయి. నా దేశం, నా జాతి, నా సంస్కృతి అని ఆయన అభిమతం ఆయన రచనలన్నింటిలోనూ అంత సూత్రంగా కనిపిస్తుంది. వేనరాజు, త్రిశూలం, అనార్కలి, నర్తనశాల వంటి నాటికలు ఆయన ప్రతిభా విశేషాలను తెలియజేస్తాయి. ఆయన ప్రతి రచనలో జాతీయత మానవీయత ప్రతిబింబిస్తాయి. విశ్వనాథ సంప్రదాయ సాహిత్యానికి పెద్దపీట వేసినా ఆ కోణంలోనూ ఎన్నో ప్రయోగాలు చేశారు. ఆయన పద్య రచనలో ఎంతటి నిష్ణాతులంటే ఒకసారి 100 పద్యాలను తన మనసులోనే పూర్తి చేసుకొని ఒకేసారి వాటిని కాగితం మీద పెట్టే వారని చెబుతూ ఉంటారు. ఒక సందర్భంలో ఆయన ప్రతిభా పాటవాలకు శ్రీ శ్రీ సైతం ఆశ్చర్య చకితులై ఆయనను ప్రశంసలతో ముంచెత్తారు. ఆయన వేయిపడగలు బృహత్ నవలలో ధర్మారావు పాత్ర ద్వారా ఆముక్తమాల్యద, పాండురంగ మహత్యం, భాగవతం తదితర గ్రంథాలమీద విస్తృతమైన చర్చ కనిపిస్తుంది. మనిషికి నిగ్రహం ఎంత అవసరమో 'ఏకవీర' నవల చెబితే, నాగరికత పేరుతో వెర్రితలను వేసే యువతకు 'చెలియలి కట్ట' నవల ఒక హెచ్చరికలా కనిపిస్తుంది.

**తెలుగు వారి ఘనతను,తెలుగు భాష ఔన్నత్యాన్ని చాటిన ఆంధ్ర ప్రశస్తి కావ్యం**

ఆంధ్ర ప్రశస్తి కావ్యం తెలుగు భాష ఔన్నత్యాన్ని తెలియజేస్తుంది. ఆయన నాటకాలలో ఉత్తరపాత్రను ఉన్నతంగా తీర్చిదిద్దిన నర్తనశాల పేరెన్నికగన్నది. తన ప్రయోగ వైచిత్రితో భాషాడంబరతతో "ఫాషాణపాకప్రభు" అని విమర్శకులు చేత అనిపించుకున్నప్పటికినీ విశ్వనాథ వారు తెలుగు తీయదనాన్ని ఒలికించే పద్యాలు కూడా వ్రాశారు. అందుకు ఉదాహరణగా ఆయన 'మూగనోము' ఖండికలోని ఒక పద్యం ఇలా సాగుతుంది... "బియ్యపు గింజలన్ జిగురు వేడిన గంధపు పచ్చి బొట్టుతో/ తీయని చిన్ని నీ నొసలి తీరులు కుంకుమ తీర్చి ముంగిలన్/తొయ్యలి నోము చారికలతో పనపాడిన ముద్దరాలు నీ/ పయ్యెద వ్రాల నీవు అతి పట్టిన దీవెన లీయ చూచెదున్" పద్య సౌందర్య రహస్యాన్ని బాగా ఆకలింపు చేసుకున్న విశ్వనాథ వారు తన 'ఆంధ్ర ప్రశస్తి' కావ్యం లో తనదైన బాణిలో ఆంధ్రుల ఘనతను ఎలా వర్ణించారో చూద్దాం.

"గోదావరీ పావనోదార వాహూర/ మఖిల భారతము మాదన్ననాడు/ తుంగభద్రాసముత్తుంగరావము తోడ/ కవుల గానము శృతి గలియునాడు/ పెన్నా నదీసముత్పన్న కైరవదళ/ శ్రేణిలో తెన్గు వాసించునాడు/ కృష్ణాతరంగ నిర్ణిద్ర గానము తోడ/ శిల్పమ్ము తొలిపూజ సేయునాడు/ అక్షర జ్ఞాన మెరుగదో ఆంధ్రజాతి/ విమల కృష్ణానదీ సైకతముల యందు/ కోకిలపు బాట పిచ్చుక గుండ్లు కట్టి/ నేర్చుకున్నది పూర్ణిమ నిశాల యందు" అని ఆంధ్ర ప్రసస్తిలో అద్భుతమైనటువంటి వర్ణన కనిపిస్తుంది.

విశ్వనాథ వారి సాహిత్య వైశిష్యాన్ని ఈ ఒక్క వ్యాసంలో వీలైనంతవరకు స్పృశించగలిగాను. దోసిట్లో సముద్రాన్ని పట్టడం ఎంత సాహసమో.. విశ్వ రూపాన్ని చర్మ చక్షువులతో వీక్షించడమెంత కష్టతరమో.. విశ్వనాథ వారి సాహిత్య విశ్వరూపాన్ని ఈ చిన్ని వ్యాసంలో సమీక్షించడమూ అంతే కష్టతరం. విశ్వనాథ వంటి మహోన్నతుని కన్న భరత భూమిలో జన్మంచినందుకు ధన్యంగా భావిస్తూ ఆ కవి సమ్రాట్ కు వినమ్రంగా అక్షరాంజలి సమర్పిద్దాం!



"సాహిత్య కళా విభూషణ"
- చౌదూరి నరసింహారావు
సాహిత్య, సామాజిక విశ్లేషకులు
చరవాణి:9705100788



# ఆనందమే.. అసలైన ఆస్తి

'ఆనందంగా జీవించడమే.. అసలైన ఆస్తి' అని పెద్దల మాట. సంపదలో సంతోషాన్ని వెతుక్కోవడం.. ఆ కొండ కరిగితే కుంగిపోవడం మూర్ఖులు చేసే పని. అయితే, ఆ ఆనందం అనేది అద్దె వస్తువేమీ కాదు. మనసు పెడితే దాన్ని ఎవరికి వారే సృష్టించు కోవచ్చు. సొంత చర్యలతోనే మన జీవితాన్ని సంతోషమయం చేసుకోవచ్చు. అలాంటి ఆనందాన్ని అన్‌లాక్ చేయడానికి.. ఈ 'కీ'లకాలను గ్రహించండి. జీవితంలో చేయాల్సిన అతి ముఖ్యమైన విషయం.. మిమ్మల్ని మీరు అంగీకరించడం. మీరు ఎలా ఉన్నారో.. అలాగే స్వీకరించడం. లావు-సన్నం, తెలుపు-నలుపు, పొట్టి--పొడుగు.. ఇవన్నీ బయటికి కనిపించే లక్షణాలే! మీ మనసు లోతుల్లో ఉండేదే.. అసలైన మీరు. అందుకే.. బాహ్యసౌందర్యం గురించి ఎక్కువగా ఆలోచించకండి. పైకి కనిపించే చిన్న లోపానికి కుంగిపోకండి. మీ అంతర్గత సౌందర్యం అందంగా ఉంటే.. మీరు ఆనందంగా ఉన్నట్టే!

పుట్టుక నుంచి చావు వరకు.. నిరంతరం మీ వెంట ఉండే సహచరుడు మీ శరీరమే! ఆ ప్రియనేస్తాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత మీదే! మీరు మీ శరీరాన్ని జాగ్రత్తగా చూసుకుంటే.. మీ శరీరం మీ ఆరోగ్యానికి రక్షణగా నిలుస్తుంది. అనారోగ్యం పాలైనప్పుడు కూడా త్వరగా కోలుకునేలా చూస్తుంది. ఆరోగ్యకరమైన శరీరాన్ని మించిన సంపద లేదని గుర్తించండి. అది పదికాలాల పాటు పదిలంగా ఉండాలంటే.. దానికి కావాల్సిన పోషకాహారం, సరైన వ్యాయామం అందించండి. ఎప్పుడూ మీ గురించే కాకుండా.. మీ చుట్టూ ఉన్నవారి క్షేమం కోసం కూడా ఆలోచించండి. కష్టాల్లో ఉన్నవారిని ఆదుకోవడం, తోచిన సాయం చేయడం లాంటి పనులు.. మీ జీవితాన్ని అర్థవంతంగా మారుస్తాయి. తోటివారికే చేసే సాయం చిన్నదే అయినా.. మీకు ఆనందాన్ని, సంతృప్తినీ ఇస్తుందని గుర్తుంచుకోండి.

మీ లక్ష్యం నెరవేరిందని తెగ ఆనందపడిపోతూ.. అక్కడే ఆగిపోకండి. ఆ లక్ష్యం.. అందుకోసం చేసిన పోరాటం ఇప్పుడు ఒక చరిత్ర అని తెలుసుకోండి. అందుకే.. మరో సరికొత్త లక్ష్యాన్ని నిర్దేశించుకోండి. లక్ష్య సాధన ఎప్పుడూ ఉరిమే ఉత్సాహాన్ని ఇస్తుంది. దాన్ని సాధించినప్పుడు అంతులేని ఆనందం సొంతం అవుతుంది.

ఒంటరితనం నుంచి వీలైనంత తొందరగా బయటపడండి. ఒంటరితనం.. నిరాశకు దారితీస్తుంది. అందుకే, స్నేహితులు, బంధువులను తరచూ కలుస్తూ ఉండండి. అప్పుడే.. మీకు ఏదైనా కష్టం కలిగినప్పుడు సహాయపడే స్నేహ బంధాలు బలపడతాయి.

# సామాజికోద్యమ శిఖరానికి పద్మశ్రీ పురస్కారం

### దశాబ్దాల పోరాటానికి దక్కిన గౌరవం

సామాజిక సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తూ సామాజిక న్యాయం కోసం నినదిస్తున్న ఉద్యమ నేత, భారతీయ సమాజంలో ఏర్పడిన అస్తిత్వ ఉద్యమాలకు పునాది వేసిన అణితర పోరాట యోధుడు, సమసమాజ మార్పుకోసం అహర్నిశలు కృషిచేస్తున్న మాదిగ హక్కుల నేత, మాదిగ హక్కుల ఉద్యమమే, మానవ హక్కుల ఉద్యమం అని నినదించిన నాయకుడు.. రాష్ట్ర ప్రభుత్వాలను సామాజిక సమానత్వం కోసం ప్రశ్నిస్తూ, సామాజిక సమస్యలపై నిరంతర పోరాటం చేస్తోన్న యోధుడు మంద కృష్ణ మాదిగను కేంద్ర ప్రభుత్వం పద్మ శ్రీ పురస్కారానికి ఎంపిక చేసి గౌరవించింది. ఈనేపథ్యంలో మందకృష్ణ మాదిగ ఉద్యమ ప్రస్థానంపై విశ్వంభర ప్రత్యేక కథనం..



గత 3 దశాబ్దాలుగా ఎస్సీ వర్గీకరణ కోసం పోరాటం చేస్తూ మాదిగల సమస్యలతో పాటు ఇతర ప్రజా సమస్యలపై పోరాటం చేస్తున్న మంద కృష్ణ మాదిగ స్వస్థలం వరంగల్ జిల్లా హన్మకొండ దగ్గర న్యూశాయంపేట.1980వ దశకంలో విద్యార్థి దశలోనే కులవివక్షపై పోరాటం ప్రారంభించారు.స్వగ్రామంలో తలెత్తిన కులపరమైన ఘర్షణకు వ్యతిరేకంగా గొంతెత్తిన మంద కృష్ణ, ఆ ఘటనలో బాధితులపక్షాన నిలిచిన నాటి పీపుల్స్‌వార్ పార్టీ పట్ల ఆకర్షితుడయ్యారు. వామపక్ష భావజాలం, ప్రశ్నించేతత్వం ఉన్న మందకృష్ణ కొంతకాలంలో పీపుల్‌స్‌వార్ పార్టీలో నర్సంపేట, నెక్కొండ ఏరియా ఆర్గనైజర్‌గా పనిచేశారు. అరెస్ట్ అయిన అనంతరం ఆంధ్రప్రదేశ్‌లో పీపుల్‌స్‌వార్ వ్యవస్థాపకులు సత్యమూర్తితో కలిసి కారంచేడు, చుండూరు దళిత ఊచకోతకు వ్యతిరేక ఉద్యమాల్లో పాల్గొన్నాడు. అప్పుడే మంద ఏలియా నుంచి కృష్ణమాదిగగా పేరు మార్చుకున్నారు.జనగామ జిల్లా ఆర్గనైజర్‌గా కొంతకాలం పనిచేశారు. ఆ క్రమంలో అరెస్టు అయ్యారు. అనంతరకాలంలో సాయుధ విప్లవ పంథాను వీడిన మంద కృష్ణ, అప్పటికే జనజీవన స్రవంతిలోకి వచ్చిన ప్రముఖ కవి శివసాగర్ వెంట నడిచారు. కారంచేడులో దళితులపై జరిగిన హత్యాకాండకు వ్యతిరేకంగా పురుడు పోసుకున్న దళిత మహాసభతో గొంతుకలిపారు. ఎస్సీ రిజర్వేషన్ ఫలాల విషయంలో మాదిగలకు జరుగుతున్న అన్యాయాన్ని గుర్తించి ఎస్సీ కులాల జనాభా నిష్పత్తి ప్రకారం కేటగిరీ రిజర్వేషన్లను విభజించాలని, దళితుల్లో అత్యంత వెనుకబడిన కులాలకు న్యాయం చేయాలనే డిమాండ్‌తో ప్రకాశం జిల్లా ఈదుముడిలో 13 మంది యువకులతో 1994 జూలై7న మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి స్థాపించారు .1997లో నారావారిపల్లె నుంచి హైదరాబాద్ వరకు 50 రోజుల పాటు సుమారు 1,052 కిలోమీటర్లు మహాపాదయాత్ర చేశారు. మాదిగ దండోరా ఉద్యమం తో మంద కృష్ణ అనతికాలంలో మాదిగలకు అత్మగౌరవ ప్రతికగా నిలిచారు. మాదిగ దండోరా ఉద్యమాన్ని ఉమ్మడి రాష్ట్రవ్యాప్తంగా వ్యాపింపజేశారు. దండోరా ఉద్యమంతో 1997 లో చంద్రబాబు ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ అమలు చేసేందుకు రామచంద్రరాజు కమిషన్ ఏర్పాటు చేసింది. ఈ కమిషన్ నివేదిక ఆధారంగా 2000 ఏప్రిల్ నుంచి 2004 నవంబర్4 వరకు ఎస్సీ వర్గీకరణ అమలు జరిగింది. దీంతో మంద కృష్ణమాది గ మాదిగలకు బలమైన నాయకుడి గా పేరొందారు.ఉమ్మడి ఏపీవ్యాప్తంగా మాదిగ దండోరా ఉద్యమాన్ని క్షేత్రస్థాయిలోకి తీసుకెళ్లారు. ఈ ఉద్యమం స్ఫూర్తితో మహారాష్ట్ర, తమిళనాడు, కర్ణాటకలో సైతం ఎస్సీ వర్గీకరణ ఉద్యమాలు బయలుదేరాయి. మంద కృష్ణ తన పేరు చివర మాదిగ సామాజికవర్గం పేరును కలుపుకొని మందకృష్ణ మాదిగగా ప్రకటించుకున్నారు. మాదిగల ఆత్మగౌరవానికి చిహ్నంగా మారారు.

మాదిగల కోసం ఎస్సీ వర్గీకరణ పోరాటాన్ని ప్రారంభించిన ఆయన.. దివ్యాంగులు, వృద్ధులు, హృద్రోగంతో బాధపడుతున్న చిన్నారుల తదితరుల కోసం ఉద్యమాలు నిర్మించారు. పేద కుటుంబాలకు చెందిన హృద్రోగ బాధిత పిల్లలను ఆదుకోవాలంటూ పిల్లలతో కలిసి హైదరాబాద్‌లో 2004లో భారీ ర్యాలీ నిర్వహించారు. ప్రభుత్వం స్పందించి 2004 ఆగస్టులో రాష్ట్రవ్యాప్తంగా వైద్యశిబిరాలు నిర్వహించింది. 5,500 మంది గుండె జబ్బులున్న పిల్లలను గుర్తించి.. వారికి ఉచిత చికిత్స అందించేందుకు నిర్ణయించింది. ఆ పోరాటం స్ఫూర్తిగానే నాటి సీఎం వైఎస్ ఆరోగ్యశ్రీ పథకాన్ని తెచ్చారన్న అభిప్రాయాలున్నాయి.దివ్యాంగుల కోసం 2007లో మంద కృష్ణ నిజాం కళాశాల మైదానంలో మహాగర్జన నిర్వహించారు. వృద్ధులు, వితంతుల తరఫునా మందకృష్ణ ఉద్యమాలు నిర్వహించారు. 2007లో మందకృష్ణ వికలాంగుల హక్కుల పోరాట సమితిని నెలకొల్పారు. దివ్యాంగులకు ప్రతినెలా పింఛన్లు ఇవ్వాలని, రిజర్వేషన్లను అమలు చేయాలని ఉద్యమించారు.దీంతో వారికి ప్రభుత్వం పింఛన్ పథకాన్ని ప్రకటించింది. ఫలితంగా తెలుగు రాష్ట్రాల్లో వికలాంగులకు పింఛన్ లభిస్తోంది. అంతేగాకుండా మంద కృష్ణ మాదిగా 2004, 2009 ఎన్నికల్లో మధిర అసెంబ్లీ నియోజకవర్గం నుంచి స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేశారు. తర్వాత వర్ధన్నపేట శాసనసభ నియోజకవర్గ అభ్యర్థిగా పోటీచేసి ఓడిపోయారు. తెలంగాణ ఉద్యమంలోనూ మందకృష్ణ తనదైన పాత్ర పోషించారు. ఒక పక్క ఒక సామాజిక వర్గం హక్కుల కోసం పోరాటం చేస్తూనే మరోపక్క మిగితా కులాలను, సామాజిక వర్గాలకు గౌరవించే గొప్ప వ్యక్తి మందకృష్ణ మాదిగ. వైశ్యుల మీద కంచె ఐలయ్య సామాజిక స్మగ్లర్లు కోమట్లు అనే పుస్తకం వెలువరించినప్పుడు నాడు మందకృష్ణ మాదిగ కోమట్లకు మద్దతు తెలిపారు. కంచె ఐలయ్య వైశ్యులను కించపరస్తూ పుస్తకాన్ని వెలువరించడాన్ని తీవ్రంగా ఖండించారు. 30ఏళ్ల మంద కృష్ణ పోరాటాన్ని తెలుసుకున్న ప్రధానిమోడీ గతేడాది ఎన్నికలప్పుడు ఎమ్మార్పీఎస్ సభకు హాజరై వర్గీకరణకు మద్దతు ప్రకటించారు. 30ఏళ్ల పోరాటం ఫలితంగా సుప్రీంకోర్టు ధర్మాసనం గత ఏడాది ఆగస్టులో వర్గీకరణకు అనూకులంగా తీర్పు వెలువరించింది. అణగారిన వర్గాల కోసం మూడు దశాబ్దాలుగా మంద కృష్ణ చేస్తున్న పోరాటాన్ని గుర్తించిన కేంద్ర ప్రభుత్వం ఆయనను పద్మశ్రీకి ఎంపికచేసి గౌరవించింది.సామాజిక సమానత్వం కోసం అలుపెరగని పోరాటం చేస్తున్న పోరాటయోధుడికి పద్మశ్రీ పురస్కారం రావడం పట్ల రాజకీయ ప్రముఖులు, బీసీలు సంఘాల నాయకులు, ఇతర సామాజిక వర్గాలు హర్షం వ్యక్తం చేశాయి.

# ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

76వ గణతంత్ర దినోత్సవ వేడుకలను రాష్ట్ర వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వాడవాడన మువ్వన్నెల జెండా రెపరెపలాడింది. ప్రభుత్వ కార్యాలయాలు, విద్యా సంస్థలు, పార్టీ కార్యాలయాలు, ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాల్లో త్రివర్ణ పతాకాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పలువురు రాజ్యంగ గొప్పతనాన్ని, స్వాతంత్ర్య సమర యోధుల త్యాగాలను, పోరాట పటిమలను కొనియాడారు. 1947 ఆగస్టు 15వ తారీఖున స్వాతంత్రం వచ్చిన తర్వాత, మన దేశ నాయకులు మన రాజ్యాంగాన్ని రాసుకున్నారు. రాజ్యాంగాన్ని వ్రాయడంలో ముఖ్యపాత్ర డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ ది తెలియజేశారు. రాజ్యాంగం రాసుకున్న తర్వాత మొట్టమొదటిగా డాక్టర్ రాజేంద్రప్రసాద్ చేతుల మీదుగా 1950 జనవరి 26న రిపబ్లిక్ డే జరుపుకున్నారు అని తెలియజేశారు. మన భారత రాజ్యాంగాన్ని ఎన్నో దేశాలు ఆదర్శంగా తీసుకున్నాయని అన్నారు. భారతదేశంలో జరుపుకునే రెండు ప్రధాన జాతీయ పండుగలు, ఒకటి పంద్రాగస్టు మరొకటి జనవరి 26 రిపబ్లిక్ డే. భారతదేశంలో కులమత బేధ తారతమ్యం లేకుండా జరుపుకునే అతిపెద్ద పండుగలు అని పేర్కొన్నారు. స్వాతంత్ర్య సమరయోధులను పలువురు ఘనంగా సన్మానించారు. వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులు ప్రదర్శించిన నృత్యాలు అలరించాయి. ఈ భారత రాజ్యాంగం ఆమోదించబడిన భారతదేశ పాలన యొక్క పవిత్ర గ్రంథాన్ని రూపొందించిన బాబాసాహెబ్ డాక్టర్.బి.ఆర్. అంబేద్కర్ దార్శనిక కృషికి హృదయపూర్వక నివాళులర్పించారు.

- విశ్వంభర, తెలంగాణ



షాబాద్: షాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జెండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో సర్దార్ మార్కెట్ కమిటీ ఛైర్మన్ సురేందర్ రెడ్డి పాల్గొని జాతీయ జెండా ను ఆవిష్కరించారు. వారితోపాటు మీదెంగుడ గూడ మాజీ ఎంపీటీసీ కుమ్మరి చెన్నయ్య , షాబాద్ మాజీ ఎంపీటీసీ తమలి రవీందర్ తదితరులు పాల్గొన్నారు.



హనుమకొండ: హనుమకొండ లోని కాకతీయ పట్టణాభివృద్ధి సంస్థ (కుడా) కార్యాలయంలో ఘనంగా రిపబ్లిక్ డే వేడుకలను నిర్వహించారు. వైస్ ఛైర్మన్ అశ్విని తానాజీ వాకడే జాతీయ జెండా ఆవిష్కరించారు. కుడా ఛైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి సిబ్బంది తదితరులకు ఘనతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో పీవో అజిత్ రెడ్డి, ఈఈ భీమ్ రావు, సెక్రటరీ మురళీధర్ రావు, ఇతర కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.



షాద్‌నగర్: షాద్‌నగర్ డిప్యూటీ డీఎం అండ్ హెచ్ఓ ఆఫీసులో డాక్టర్ విజయలక్ష్మి జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డాక్టర్ విజయలక్ష్మి మాట్లాడుతూ.. భారత రాజ్యాంగాన్ని ఎన్నో దేశాలు ఆదర్శంగా తీసుకున్నాయని అన్నారు. తదుపరి హెల్త్ ఎడ్యుకేటెడ్ జె.శ్రీనివాస్ మాట్లాడుతూ పంద్రాగస్టు, జనవరి 26 రిపబ్లిక్ డే భారతదేశంలో కులమత బేధ తారతమ్యం లేకుండా జరుపుకునే అతిపెద్ద పండుగలు అని తెలియజేశారు. కార్యక్రమంలో ఎం.ఎల్.హెచ్.పి వైద్య అధికారులు డాక్టర్ జగదీశ్వర్, డాక్టరు ఉష,హెల్త్ ఎడ్యుకేటర్ జే శ్రీనివాసులు,ఫార్మసిస్టు ఉదయ్ కుమార్,స్టాఫ్ నర్స్ వినీత,హెల్త్ సూపర్వైజర్ సువర్ణ, ఏఎన్ఎం సుందరి,ఆఫీస్ స్టాఫ్ గౌస్, రవికుమార్, ఆశలు పాల్గొన్నారు.



డిండి: డిండి మండల కేంద్రంలో లోని గురుకుల పాఠశాల రెసిడెన్షియల్ కళాశాలలో 76వ గణతంత్ర దినోత్సవం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన ప్రముఖ సామాజికవేత్త, దాత ఎన్ జీ ఓ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు కొర్ర రమేష్, గురుకుల పాఠశాల ప్రధానోపాధ్యాయులు శిరీష లు జాతీయ జెతీయ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో వివిధ క్రీడల్లో విజయం సాధించిన విద్యార్థులను అభినందించి, వారికి ప్రోత్సాహకంగా నగదు బహుమతులు అందజేశారు. అలాగే 10వ తరగతిలో 10 జీపీఏ సాధించే విద్యార్థులకు 10 వేల రూపాయల నగదు బహుమతి ప్రకటించి, విద్యాభ్యాసంలో రాణించేలా ప్రోత్సహించారు. ఈ కార్యక్రమంలో ఎన్ జీ ఓ స్వచ్ఛంద సంస్థం అధ్యక్షులు కొర్ర రమేష్ మరియు బృందం కొర్ర సేవ, కొర్ర రాజేష్, జటవత్ జబ్బర్, కొర్ర నవీన్, సాపవత్ లక్పతి పాల్గొన్నారు.



హైదరాబాద్: లిబర్టీ ప్లాజా కార్యక్రమంలో జెండా ఆవిష్కరించిన కాంగ్రెస్ సీనియర్ నేత దయానంద్, నరగొణి వెంకటయ్య, కే బీ శ్రీధర్, ఇండియన్ ప్రజా కాంగ్రెస్ సభ్యులు చిత్ర వేణుగోపాల్, దేవసేన చిత్ర పద్మిని సుధాకర్, నవీన్ గుప్త, రాజు, తదితరులు.



కేశంపేట: కేశంపేట మండల కేంద్రంలో జాతీయపతాకాన్ని ఆవిష్కరించి, జాతీయ గీతాన్ని ఆలపించారు. అనంతరం ఎంపీడీఓ మాట్లాడుతూ డాక్టర్ అంబేద్కర్ రచించిన భారతరాజ్యాంగం అతిపెద్దదని గుర్తు చేశారు.



హైదరాబాద్ : హైదరాబాద్ విద్యానగర్ డీడీ కాలనీలో గణతంత్ర దినోత్సవం వేడుకల్లో భాగంగా త్రివర్ణ పతాకాన్ని ఎగురవేసి జాతీయ గీతాన్ని ఆలపించిన జస్టిస్ సీ వెంకట రాములు, డీడీ కాలనీ అసోసియేషన్ సభ్యులు, లక్ష్మీకాంత్ రెడ్డి, గోవర్ధన్ రెడ్డి, రామ్ రెడ్డి, ప్రవీణ్ కుమార్, తదితరులు.



సంస్థాన్ నారాయణపురం: సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో గణతంత్ర దినోత్సవం సందర్భంగా తెలంగాణ తల్లి విగ్రహం వద్ద బీఆర్ఎస్ గ్రామ శాఖ ఆధ్వర్యంలో జాతీయ జెండాను ఎగరవేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు తెలంగాణ బిక్షం, లారీ బిక్షం, బీఆర్ఎస్ నాయకులు పాశం కృష్ణ యాదవ్, మాజీ సర్పంచ్ ఏర్పుల అంజమ్మ, చిలువేరు ముత్యాలు, ఎడ్ల సత్తయ్య, రాసాల వెంకటేశం, ఎర్రోళ్ల లింగస్వామి, జక్కడి యాదిరెడ్డి, చిలువేరు కుమార్, చింతకింది ఉషమ్మ, రాచకొండ గిరి, శికిలమెట్ల మాధవి తదితరులు పాల్గొన్నారు.





ఎల్బీనగర్ : గణతంత్ర దినోత్సవం సందర్భంగా చైతన్యపురి డివిజన్ పరిధిలోని హనుమాన్ నగర్ కాలనీ అపోలో మెడికల్ అకాడమీ నందు జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా జయచంద్రారెడ్డి చారిటబుల్ ట్రస్ట్ ఛైర్ పర్సన్ కమల సుధీర్ రెడ్డి పాల్గొన్నారు. కార్యక్రమంలో అపోలో మెడికల్ అకాడమీ డైరెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, డివిజన్ అధ్యక్షుడు మహేష్ యాదవ్, యువ నాయకులు చంద్రశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



ఆమనగల్లు: ఆమనగల్లు ప్రాథమిక సహకార సంఘం, కడ్తాల్ పీఏసీఎస్ సబ్ సెంటర్ వద్ద ఘనంగా జరుపుకున్నారు. ఈ వేడుకలను పురస్కరించుకొని డీసీసీబీ డైరెక్టర్ ఆమనగల్ పీఏసీఎస్ చైర్మన్ గంప వెంకటేష్ గుప్తా పాల్గొని జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. కార్యక్రమంలో ఆమనగల్ మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మన్ గూడూరు భాస్కర్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ శ్రీనివాస్ రెడ్డి, మాజీ సర్పంచ్ లక్ష్మీనరసింహారెడ్డి, పీఏసీఎస్ వైస్ ఛైర్మన్ దోనాదుల సత్యం, డైరెక్టర్లు జోగు వీరయ్య, చేగూరి వెంకటేష్, రమేష్, సేవ్య నాయక్ పాల్గొన్నారు.



హైదరాబాద్: జాతీయ జెండా ఆవిష్కరించిన డెవలప్మెంట్ సొసైటీ ఫర్ డెఫ్ జాతీయ కన్వీనర్ వల్లభనేని ప్రసాద్. అనంతరం త్రివర్ణ పతాకాలతో జై జవాన్ జై కిసాన్ జై భారత్ అంటూ నినాదాలతో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమలో కో కన్వీనర్ కాటమోని వెంకటేశ్ గౌడ్, సభ్యులు కిషోర్, గౌస్, ప్రేమ్ కుమార్, సాయిరాం తదితరులు పాల్గొన్నారు.



మిర్యాలగూడ: మిర్యాలగూడ పట్టణంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి, నాయకులు, కార్యకర్తలతో కలిసి జాతీయ జెండా ఆవిష్కరణ చేశారు. అదేవిధంగా స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయంలో సబ్ కలెక్టర్ నారాయణ అమిత్ తోకలసి జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. నియోజకవర్గ ప్రజలందరికీ ఎమ్మెల్యే గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.



నార్కెట్ పల్లి: నార్కెట్ పల్లి పట్టణంలో వాడ వాడల గణ తంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. మండల తహసీల్దార్ కార్యాలంలో తహసీల్దార్ వెంకటేశ్వర రావు జాతీయ పతాకాన్ని ఆవిష్కరణ చేసి, జాతీయ గీతం ఆలపించారు. కార్యక్రమంలో పట్టణ ప్రజలు కాంగ్రెస్ నాయకులు, మాజీ జడ్పీటీసీ దూదిమెట్ల సత్తయ్య యాదవ్, జిల్లా కాంగ్రెస్ నాయకులు, మాజీ ఎంపీటీసీ పాశం శ్రీనివాస్ రెడ్డి, సట్టు సత్తయ్య, బండ సాగర్ రెడ్డి, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు జెరిపోతుల భరత్, సామ కొండల్ రెడ్డి, జ్ఞనేశ్వర్ గిరి, బండారు శ్రీనివాస్ పలువురు పాత్రికేయులు పాల్గొన్నారు.



మహేశ్వరం: మహేశ్వరం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జాతీయ పతాకాన్ని గ్రామ శాఖ అధ్యక్షుడు బంగారుగల్లా లాజర్ ఎగురవేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కాకి ఈశ్వర్, వత్తుల రఘుపతి, శివ గంగటెంపుల్ ఛైర్మన్ అల్లే కుమార్, జావేద్, ఝూన్సీరామ్, గదగూటి జంగయ్య, అల్లే బిక్షపతి, మొలగాషి శ్రీను, స్వర్ణ గంటి సుభాష్, పోతర్ల తిరుపతయ్య, గుర్రం బిక్షపతి, కూన వెంకటేష్, వెయ్యల మహేందర్, కటికల జగన్, అల్లే రాకేష్, గద గూటి హరి, ముచ్చంతల శ్రీను, అశోక్, కటికల మైసయ్య తదితరులు పాల్గొన్నారు.





హైదరాబాద్: హిమాయత్ నగర్, ఏఐటీయూసీ రాష్ట్ర కార్యాలయం వద్ద ఎస్.బాలరాజ్ త్రివర్ణ పతాకాన్ని ఎగురవేశారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు పి. ప్రేమ్ పావని, కార్యదర్శులు నందూరి కర్ణకుమారి, మారగోని ప్రవీణ్ కుమార్ గౌడ్, నేతలు బొడ్డుపల్లి కిషన్, చెట్టుకింది శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



బోడుప్పల్: మేడ్చల్ జిల్లా బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ 13వ డివిజన్ రాజీవ్ నగర్ కాలనీ డబల్ బెడ్ రూంల వద్ద స్థానిక కార్పొరేటర్ దానగళ్ళ అనిత యాదగిరి డివిజన్ ప్రజలతో కలిసి జాతీయ జెండా ఎగురవేసి గణతంత్ర దినోత్సవాన్ని జరుపుకున్నారు. కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు, కాంగ్రెస్ నాయకులు, యూత్ నాయకులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



సరూర్ నగర్ : సరూర్ నగర్ డివిజన్ డాక్టర్స్ కాలనీలో కాలనీ అధ్యక్షులు డా. లింగారెడ్డి జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. కార్యక్రమంలో సలహా దారులు డాక్టర్ రాములు, ప్రధాన కార్యదర్శి వక్కలంక శ్రీనివాస్ రావు, కార్యనిర్వాహక అధ్యక్షుడు జిగిని రామమూర్తి, ఉపాధ్యక్షులు వన్నాడీ శ్రీనివాస్, దండెం జనార్దన్ రెడ్డి, కోశాధికారి ఉమామహేశ్వరరావు పాల్గొన్నారు.



బోడుప్పల్ : మేడ్చల్ జిల్లా బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ గౌతమ్ నగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు అంబేద్కర్ విగ్రహం వద్ద జాతీయ జెండాను ఎగరవేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా స్థానిక కార్పొరేటర్ దానగల్ల అనిత యాదగిరి, ఫెడరేషన్ ఛైర్మన్ రాపోలు రాములు, గౌతమ్ నగర్ అధ్యక్షులు భూపతి సారయ్య, ప్రధాన కార్యదర్శి ముత్యాలు, గఫర్, వెంకటేష్, ఫెడరేషన్ సభ్యులు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



మహేశ్వరం: తుక్కుగూడ మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించిన జెండా ఆవిష్కరణ వేడుకలలో మున్సిపల్ ఛైర్ పర్సన్ బరిగెల హేమలత రాజు గౌడ్, మున్సిపల్ కమిషనర్ వాణి రెడ్డి, మేనేజర్ పర్వతాలు, సీనియర్ అసిస్టెంట్ మల్లేష్, టీ పీ ఓ మాజీ ఛైర్మన్ కాంటేకార్ మధుమోహన్, వైస్ ఛైర్మన్ భవాని వెంకట్ రెడ్డి, కౌన్సిలర్స్ బాకీ విల్లాస్, జాపాల భావన సుధాకర్, రాజమోని రాజు, బదావత్ రవి నాయక్, బూడిద తేజశ్రీ శ్రీకాంత్, సప్పిడి లావణ్య రాజు, మున్సిపల్ ఆఫీసర్స్, వార్డ్ ఆఫీసర్స్, మున్సిపల్ సిబ్బంది నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మహేశ్వరం: మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకులు గాంధీభవన్లో గణతంత్ర వేడుకల్లో రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చల్ల నరసింహారెడ్డి, మహేశ్వరం నియోజకవర్గం సేవాదళ్ అధ్యక్షుడు గదిగుటి హరికృష్ణ ముదిరాజ్, అల్లే రాకేష్, ముచ్చంతల శీను, శెట్టి అశోక్, దిద్దుల మహేందర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.





హైదరాబాద్ : హైదరాబాద్ బాగ్లింగంపల్లి అచ్చయ్య నగర్లో గణతంత్ర దినోత్సవం సందర్భంగా త్రివర్ణ పతాక ఆవిష్కరణలో ఆదర్శ్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు.



రామన్నపేట: యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండలంలోని లక్ష్మాపురం, కొత్తగూడెం గ్రామాల్లోని గ్రామ పంచాయతీ కార్యాలయాల వద్ద ఉభయ గ్రామాల ప్రత్యేక అధికారి ఎండీ అజీజ్ అలీ ఖాన్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్లు ఉప్పు ప్రకాష్, చిల్లర కైలాసం, ఇతర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.



మహేశ్వరం: మహేశ్వరం మండల కేంద్రంలోని జె జె కళాశాలలో కొనసాగుతున్న మహాత్మ జ్యోతిబాపూలే బీసీ గురుకుల పాఠశాలలో తలకొండపల్లి రాజేంద్రనగర్ బాలుర పాఠశాలలో గణతంత్ర దినోత్సవం ఘనంగా నిర్వహించడం జరిగింది. పాఠశాల ప్రిన్సిపల్ శిరీష రాజ్యాంగం గొప్పతనాన్ని చట్టాలు వాటి విలువలను గురించి పిల్లలకు వివరించారు.



హైదరాబాద్ : హైదరాబాద్ అంబర్పేటలో ఆటో యూనియన్ ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొని త్రివర్ణ పతాకాన్ని ఎగరవేసిన అంబర్పేట ట్రాఫిక్ ఎస్ఐ వీర మల్లయ్య.



పరిగి: గణతంత్ర దినోత్సవం సందర్భంగా పరిగి మండల పరిధిలోని ఖుదావంద్పూర్ గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో గణతంత్ర దినోత్సవ వేడుకలు జరిగాయి. చిన్నారులు నృత్యాలతో అలరించారు. పరిగి నియోజకవర్గ మైనార్టీ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు అయుబ్ గణతంత్ర వేడుకల్లో పాల్గొని తన సొంత డబ్బులతో విద్యార్థులకు బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు కరుణాకర్ రెడ్డి, స్కూల్ చైర్మన్ బీబీ బేగం, మాజీ ఎంపీటీసీ రఘువీరారెడ్డి, కార్యదర్శి శివరామకృష్ణ, గ్రామ పెద్దలు సుబ్బారెడ్డి, బాల్ రాజ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.




మూసాపేట : మహబూబ్నగర్ జిల్లాలోని మూసాపేట మండల కేంద్రంలో పోలీస్ స్టేషన్, తహసిల్దార్ కార్యాలయంలో మిగతా గ్రామాల్లో జానంపేట పోల్కంపల్లి వేముల కొమ్మిరెడ్డిపల్లి వంటి గ్రామాల్లో గణతంత్ర దినోత్సవ వేడుకలు జరుపుకున్నారు. జానంపేట్ విశ్వభారతి పాఠశాల నృత్య ప్రదర్శనతో ఆకట్టుకున్నారు. జడ్పీహెచ్ఎస్ జానంపేట్ లో .కరాటే, కత్తి యుద్ధం మొదలగు విన్యాసాలతో ఆకట్టుకున్నారు. అంగన్వాడీ కేంద్రాలలో, మహిళాసంఘాల కేంద్రంలో, ప్రభుత్వ ఆసుపత్రిలో గణతంత్ర దినోత్సవ వేడుకలు జరుపుకున్నారు. మూసాపేట పోలీస్ స్టేషన్ జాతీయ జెండా ఎగురవేసిన మూసాపేట ఎస్ఐ వేణు, కానిస్టేబుల్ కృష్ణకు జిల్లా కలెక్టర్ చేతుల మీదగా అవార్డు రావడం పై పలువురు హర్షం వ్యక్తం చేశారు.



హైదరాబాద్ : హైదరాబాద్ ముషీరాబాద్ ప్రాంతంలో గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా త్రివర్ణ పతాకానికి నమస్కరిస్తున్న మున్సిపల్ సిబ్బంది.



నెల్లికుదురు: మండల కేంద్రం నెల్లికుదురు తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ కోని చింతల రాజు, ఎంపీడీవో ఆఫీస్ ఎంపీడీవో బాలరాజు, పోలీస్ స్టేషన్లో ఎస్ఐ చిర్ర రమేష్ బాబు, ఎమ్మార్సీలో ఎం ఈ ఓ రామదాస్, పిహెచ్సి డా. శారద, సెర్ఫ్ లో ఏపీఎం వరదయ్య, జీజేసీ లో ప్రిన్సిపాల్ శ్రీనివాస్, పీఏసీఎస్ లో ఛైర్మన్ లక్ష్మి చంద్రశేఖర్ రెడ్డి, కస్తూరిబాలో ప్రిన్సిపాల్ సుమలత, మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ ఉపేందర్ రావు, గౌట్ హై స్కూల్, జడ్పీహెచ్ఎస్ లలో హెచ్ఎంలు రవి, జీవన్ కుమార్, శ్రీరామగిరి పీఎస్ఎస్ ఛైర్మన్ గుండా వెంకన్న, ఎర్రబెల్లి గూడెం పీఎస్ఎస్ ఛైర్మన్ దేవేందర్ రావు, ఆయా గ్రామపంచాయతీల్లో పంచాయతీ కార్యదర్శులు, పాఠశాలల్లో హెచ్ఎంలు, అంగన్వాడి కేంద్రాలలో టీచర్లు, వివిధ పార్టీలు యువజన సంఘాల కార్యాలయాలలో ఆయా బాధ్యులు త్రివర్ణ ప్రతాకాలను ఎగురవేసి మిఠాయిలు పంపిణీ చేశారు.




హసన్పర్తి: హసన్పర్తి మండలంలోని ఎల్లాపూర్ శివారులో గల ఆర్బిట్ ఇ టెక్నో పాఠశాలలో కరస్పాండెంట్ అండ్ ప్రిన్సిపల్ చిట్టిరెడ్డి భగవాన్ రెడ్డి ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవ వేడుకలను నిర్వహించారు. కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ చిట్టి రెడ్డి హారిక రెడ్డి, అకాడమిక్ ఇన్చార్జి వాసుదేవరెడ్డి, మధుకర్, కళ్యాణి, సారంగపాణి, వహీదా బేగం, జావిద్ ఖాన్, షర్మిల, వెంకటేష్, రంజిత్, వినయ్ కుమార్, ఇంద్రాణి, రాజ్ కుమార్, రూపాదేవి, శ్రీకాంత్, కృష్ణవేణి, శ్వేతారెడ్డి, ప్రశాంత్ , శ్వేత, ప్రవళిక, నవీన్, సాయికళ్యాణ్, రజిత, రాధిక విద్యార్థులు పాల్గొన్నారు.




హైదరాబాద్ : హైదరాబాద్ అంబర్పేట నియోజకవర్గం నల్లకుంటలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు యాదగిరి గౌడ్ ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు



కడ్తాల్: కడ్తాల మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో హైదరాబాద్ - శ్రీశైలం జాతీయ రహదారిపై బీఆర్ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షుడు కడారి రామకృష్ణ ఆధ్వర్యంలో జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు కడ్తాల్ మాజీ సర్పంచ్ గూడూరు లక్ష్మీనరసింహారెడ్డి, జోగు వీరయ్య, సురేష్, వెంకటేష్, మాడ రవి, ఆర్ మహేష్, సురేష్, రాజు తదితరులు పాల్గొన్నారు.



ఇనుగుర్తి: మండల కేంద్రం ఇనుగుర్తి తో పాటు వివిధ గ్రామాలలోఘనంగా జరుపుకున్నారు. తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ ఆకుల రవి, పీహెచ్సీలో మెడికల్ ఆఫీసర్ డా.సురేష్, ఎంఆర్ సిలో ఎంఈఓ జంగా రూపా రాణి, బాలికల గురుకులంలో ప్రిన్సిపాల్ జయశ్రీ, అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో అధ్యక్షులు పప్పుల వెంకన్న, అయ్యగారి పల్లి లో యువసేన యూత్ అధ్యక్షులు ఉప్ప నాగరాజు, పశు వైద్యశాలలో డా.ఎం రవీందర్, జీపీ కార్యాలయంలో కార్యదర్శి లక్ష్మీకాంత్,ఆయా గ్రామాలలోని జీపీ లలో పంచాయతీ కార్యదర్శులు పాఠశాలల్లో హెచ్ఎంలు మువ్వన్నెల జెండా ఎగురవేశారు.



కూకట్ పల్లి: శేరిలింగంపల్లి నియోజకవర్గ అల్విన్ కాలనీ 124 డివిజన్ లో పలు కాలనీల్లో జిల్లా గణేష్ నేత జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. కార్యక్రమంలో కాలనీ వాసులు యువకులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



హైదరాబాద్ : బంజారా హిల్స్ లో గణతంత్ర దినోత్సవ వేడుకలో భాగంగా స్వాతంత్ర్య సమర యోధురాలు ఝాన్సీ లక్ష్మీబాయి వేషధారణలో చిన్నారి శ్రీ మాన్య.



జూలూరుపాడు: భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలూరుపాడు మండల కేంద్రంలో పోలీస్ స్టేషన్లో సర్కిల్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేన రెడ్డి ఆధ్వర్యంలో జెండా ఎగురవేసి మహనీయులకు నివాళులర్పించారు. అదేవిధంగా తహసీల్దార్ కార్యాలయం, ఎంపీడీవో కార్యాలయము, బ్యాంకులు, రైతు వేదిక వద్ద గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.



కడ్తాల్: గణతంత్ర దినోత్సవ వేడుకలను పుర్కరించుకుని రంగారెడ్డి జిల్లా, కడ్తాల్ మండలంలోని గిరిజన భవనంలో జాతీయ జెండాని ఎగరవేసి గణతంత్ర దినోత్సవ వేడుకలను జరుపుకున్న గిరిజన నాయకులు. కార్యక్రమంలో జర్పుల లక్పతి నాయక్, కడ్తాల్ మాజీ జడ్పీటీసీ జర్పుల దశరథ్ నాయక్, డీసీసీ ప్రధాన కార్యదర్శి నేనావత్ బిఖ్య నాయక్, గిరిజన రాష్ట్ర సేవా సంఘం అధ్యక్షులు వాంకుడోత్ హనుమ నాయక్, కడ్తాల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బీచ్యా నాయక్, రంగారెడ్డి జిల్లా సేవాలాల్ సేన అధ్యక్షులు అండ్ అమంగల్ మార్కెట్ డైరెక్టర్ వాంకుడోత్ నరేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.



బషీర్ బాగ్ : భారత రాజ్యాంగాన్ని పటిష్టంగా అమలు చేయాలని టీఎన్జీవోస్ యూనియన్ స్కూల్ ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్ హైదరాబాద్ అధ్యక్షుడు కేఆర్ రాజ్ కుమార్ అన్నారు. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో రవీందర్, వెంకట్, మహేష్ గౌడ్, గిరి, శ్రీనివాస్, రామచందర్, నర్సింగ్, సంజీవ, రాకేష్ , నరేష్ గౌడ్, ముకారం తదితరులు పాల్గొన్నారు.



సూర్యాపేట: బ్యూటీ పార్లర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో తోట కవిత జాతీయ జెండా ఎగురవేశారు. కార్యక్రమంలో యూనియన్ నాయకులు పద్మ, రోజా, ఉమ, జ్యోతి, ఖాజల్, మాధవి, సాధన తదితరులు పాల్గొన్నారు.



రామన్నపేట: యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండలం పల్లివాడ గ్రామంలోని ప్రాథమికోన్నత పాఠశాలలో గణతంత్ర దినోత్సవ వేడుకలు జరిగాయి. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సుభాషిణి త్రివర్న పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థిని, విద్యార్థులకు ఆటల పోటీలు నిర్వహించి, బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో సభాధ్యక్షులు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సుభాషిణి, ఉపాధ్యాయులు పాల్వంచ హరికృష్ణ, మేడి.మధుబాబు, కృష్ణ, రిటైర్డ్ టీచర్ కంకణాల లక్ష్మారెడ్డి, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు గ్రామపంచాయతీ కార్యదర్శి శిరీష, ఎస్ఎఫ్ఐ, డీవైఎఫ్ఐ నాయకులు, విద్యార్థినీ విద్యార్థులు, వారి తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.



హనుమకొండ: హనుమకొండ సబ్ రిజిస్టర్ కార్యాలయంలో జాతీయ జెండాను ఆవిష్కరించిన రిజిస్టర్ ఫణీంద్ర ఆవిష్కరించారు. కార్యక్రమంలో హన్మకొండ సబ్ రిజిస్టర్ నరసింహారావు, మహేష్, మాజిద్, కార్యాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



తలకొండపల్లి: తలకొండపల్లి మండలం లింగరావుపల్లి గ్రామంలో గణతంత్ర దినోత్సవ సందర్భంగా శతాబ్ది టౌన్ షిప్ ఛైర్మన్ కాసు శ్రీనివాస్ రెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించి మహిళలకు వస్త్రాలు పంపిణీ చేశారు. శతాబ్ది టౌన్ షిప్ ఛైర్మన్ కాసు శ్రీనివాస్ రెడ్డి, ప్రధానోపాధ్యాయుడు కృష్ణారెడ్డి, యాదయ్య, ఎల్లమ్మ, మీసాలకుమార్, రాములు, రామచంద్రి, చంద్రశేఖర్, తదితరులు పాల్గొన్నారు.



రామన్నపేట: యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండలం, కొమ్మాయిగూడెం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు ఎం.మురళీధర్ త్రివర్ణ పతాక ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు సఫియా బేగం, కోట విజయ, వెంకన్న, ఎస్.నాగమణి, ఎం.శ్రీనివాస్ రెడ్డి, శ్రీనివాసాచారి, జి.శ్రీనయ్య, సమ్రీన్, మండల బీజేపీ అధ్యక్షులు బండ మధుకర్ రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు అంజిరెడ్డి, ఇతర ముఖ్య నాయకులు కృష్ణ, శేఖర్, గణేష్, ఆకిటి శీను, లింగస్వామి, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.



ఎల్బీనగర్: ఆర్కే పురం డివిజన్ బీఆర్ఎస్ పార్టీ కాయలయంలో డివిజన్ అధ్యక్షుడు పెండ్యాల నగేష్ ఆధ్వర్యంలో జెండావిష్కరణ కార్యక్రమానికి మాజీ రాష్ట్ర గ్రంధాలయ సంస్థ ఛైర్మన్ ఆయచితం శ్రీధర్ ముఖ్య అతిథిగా హాజరై జాతీయ జెండాను ఎగుర వేశారు. కార్యక్రమంలో గొడుగు శ్రీనివాస్ ముదిరాజ్, రామాచారి, కొండ్రు శ్రీనివాస్, శ్రీమన్నారాయణ, శ్యాం గుప్త, కంచర్ల శేఖర్, ముచ్చింతల జగన్, మల్లేష్, శంకర్, యాదమ్మ, అనురాధ పాల్గొన్నారు.



సంస్థాన్ నారాయణపురం : గణతంత్ర దినోత్సవం సందర్భంగా సంస్థాన్ నారాయణపురం-లో స్వాతంత్ర సమరయోధుల వేషధారణలో చిన్నారులు.



ఆమనగల్లు: ఆమనగల్లు పట్టణంలోని లిటిల్స్ స్కాలర్స్ టెక్నో స్కూల్ ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవం సందర్భంగా ప్రభాత్ బేరి నిర్వహించారు. ఈ సందర్భంగా త్రివర్ణ వస్త్ర పతాక దుస్తులు ధరించిన విద్యార్థుల ప్రదర్శన పట్టణ ప్రజలను విశేషంగా ఆకట్టుకున్నది.



మహబూబాబాద్: కేసముద్రం మండలం కల్వల తెలంగాణ ఆదర్శ పాఠశాల లో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిపారు. కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ నవీన్ అధ్యక్షత వహించగా ముఖ్య అతిధులు గా కేసముద్రం వ్యవసాయ మార్కెట్ ఛైర్మన్ గంటా సంజీవరెడ్డి, సమ్మి గౌడ్ ఫౌండేషన్ అధినేత సమ్మన్న పాల్గొన్నారు.



మహబూబాబాద్ : మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఘనంగా 76వ గణ-తంత్ర దినోత్సవ వేడుకలు.



మహబూబాబాద్ : జిల్లా కోర్టులో గణతంత్ర దినోత్సవం వేడుకలు.



మెట్‌పల్లి: జగిత్యాల జిల్లా మెట్ పల్లి పట్టణంలోని కోర్టు ప్రాంగణం ఆర్డీవో ఆఫీస్, డీఎస్పీ కార్యాలయం, పట్టణ పోలీస్ స్టేషన్ మరియు ప్రభుత్వ, ప్రైవేటు కాలేజీలు పాఠశాలలు, వివిధ కుల సంఘాలు, మహిళా సంఘాలు, ప్రైవేటు సంస్థలు, బ్యాంకులలో గణతంత్ర దినోత్సవ వేడుకలను నిర్వహించారు.



మల్కాజిగిరి : ఓల్డ్ సఫిల్ గూడ శ్రీనివాస్ హోమ్స్ లో మా రెడ్డి రాజశేఖర్ రెడ్డి జాతీయ జెండా ఎగురవేశారు. కార్యక్రమంలో తులసి కృష్ణ, ఫణి, ఆనంద్, శంకర్, రమేష్, ఫయాజ్, సలీం, గిరి, శ్రీకాంత్, ప్రవీణ్, భాష, శ్రీహరి, వైకుంఠ రావు శర్మ, ప్రతాప్, దిలీప్ పాల్గొన్నారు.




అమీర్‌పేట్: మెడిస్టార్ హాస్పిటల్‌లో గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఐదవ రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా అంబర్పేట శంకర్, జూబ్లీహిల్స్ కంటెస్టెంట్ ఎమ్మెల్యే నవీన్ యాదవ్ పాల్గొన్నారు.



మహబూబాబాద్: మహబూబాబాద్ జిల్లాలోని ఎన్టీఆర్ స్టేడియంలో గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ త్రివర్ణ పతాకాన్ని ఎగురవేశారు. వేడుకలలో భాగంగా కలెక్టర్, ఎస్పీ పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం కలెక్టర్ జిల్లా సమగ్ర ప్రగతి నివేదికను చదివి వినిపించారు. స్వాతంత్ర్య సమరయోధులను కలెక్టర్, ఎస్పీ శాలువాలతో ఘనంగా సన్మానించారు. వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులు ప్రదర్శించిన నృత్యాలు అలరించాయి. విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలను కలెక్టర్, ఎస్పీ, ఎంపీ బలరాం నాయక్, రాష్ట్ర ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోత్ రామచంద్రనాయక్, ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళీ నాయక్, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు తిలకించారు. అనంతరం జిల్లాలో ఉత్తమ సేవలు అందించిన వివిధ శాఖల అధికారులు, ఉద్యోగులకు, స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులకు ప్రశంసా పత్రాలను కలెక్టర్, ఎస్పీ అందజేసి అభినందనలు తెలియజేశారు. స్టేడియంలో ఏర్పాటు చేసిన వివిధ స్టాల్స్ ను కలెక్టర్, ఎస్పీ సందర్శించారు. అంతకు ముందు కలెక్టరేట్ లో జాతీయ జెండాను కలెక్టర్ ఎగురవేసారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు లెనిన్ వత్సల్ టోప్పో, కె.వీరబ్రహ్మాచారి, జిల్లా అధికారులు, ఇతర అధికారులు, ఉద్యోగులు, స్వాతంత్ర్య సమరయోధులు, కవులు, కళాకారులు, వివిధ పాఠశాలల విద్యార్థులు, ప్రజలు పాల్గొన్నారు.




బషీర్ బాగ్: హైదరాబాద్ డీఈవో కార్యాలయంలో జిల్లా విద్యాశాఖాధికారిణి ఆర్.రోహిణి జాతీయ జెండాను ఎగురవేశారు ఈ సందర్భంగా హైదరాబాద్ డీఈవో రోహిణి అంకితభావం, కృషి, క్రమశిక్షణ కలిగిన ఉద్యోగులకు ప్రశంసా పురస్కారం అందించారు. పురస్కారాలు అందుకున్న ఉద్యోగులు విజయలక్ష్మి, సుగుణ రెడ్డి, జయంతి, ఫయాజ్, ముక్తాదర్, మహ్మద్ ముజాహిద్ అలీ, దేవిప్రసాద్ రమేష్, పవన్, పరమేష్ లకు ప్రశంసా పురస్కారం అందజేశారు. అసిస్టెంట్ డైరెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, ఎఫ్ఏఓ జయభారత్ రెడ్డి, టీఎన్జీవోస్ యూనియన్ హైదరాబాద్ అసోసియేట్ ప్రెసిడెంట్, టీఎన్జీవోస్ యూనియన్ స్కూల్ ఎడ్యుకేషన్ డిపార్ట్‌మెంట్ హైదరాబాద్ జిల్లా అధ్యక్షుడు కె.ఆర్.రాజ్‌కుమార్, కార్యదర్శి ఎం.భాస్కర్, జాయింట్ సెక్రటరీ జయంతి రెడ్డి, ఆర్గనైజేషన్ సెక్రటరీ. ఫిరోజ్ ఈసీ ముజాహిద్ అలీ, ప్రియదేవ్ ఠాకూర్, రమేష్, అరుణ, లావణ్య, జి. రాజ్‌కుమార్, విజయలక్ష్మి, ప్రవీణ, డి.శ్రీకాంత్, చంద్రశేఖర్ రెడ్డి, రామకృష్ణా రెడ్డి, అర్చన, రాజేందర్, తదితరులు గణతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొన్నారు.



మహబూబ్ నగర్: మహబూబ్ నగర్ పట్టణంలోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ సమీపంలో నూతనంగా నిర్మాణం అవుతున్న మీర్ మహబూబ్ అలీ ఖాన్ భవనం ఎదుట ఆరవ నిజాం మీరు మెహబూబ్ అలీ ఖాన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ అధ్యక్షులు ఎంఏ రహీం అధ్యక్షత వహించగా తెలంగాణ జేఏసీ మాజీ ఛైర్మన్ రాజేందర్ రెడ్డి, పబ్లిక్ ప్రాసిక్యూటర్ బెక్కం జనార్దన్, టీ ఎఫ్ టీ యూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎండి.ఖలీల్, తెలంగాణ ఉద్యమకారులు అనీఫ్ అహ్మద్ తదితరులు ప్రసంగించారు. కార్యక్రమంలో సమద్ ఖాన్, మీర్ సోయబ్ అలీ, తాసిల్దార్ చెన్న కిష్టప్ప, ఎం ఈ ఎఫ్ నాయకులు వెంకటస్వామి, రీగల్ రెహమాన్, నూరుల్ హసన్, జలాల్ పాషా, ఎలక్ట్రిషన్ కౌసర్, రెహమాన్ బాడీ బిల్డర్, ఇక్బాల్, సికిందర్, వాహద్ తాజ్, కృష్ణా ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.




దేవరుప్పల: జనగాం జిల్లా దేవరుప్పల మండలం కేంద్రంలో గణతంత్ర దినోత్సవం సందర్భంగా జాతీయ జెండాను ఎగురవేసి వేడుకలను ఘనంగా నిర్వహించారు. మండలం కార్యాలయంలో తహసీల్దార్ కార్యాలయంలో ఎమ్మార్వో మైపాల్ రెడ్డి, మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో లక్ష్మీనారాయణ పోలీస్ స్టేషన్లో ఎస్ఐ సృజన్ కుమార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షుడు నల్ల శ్రీరాం, బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షుడు తీగల దయాకర్, బీజేపీ పార్టీ మండల అధ్యక్షుడు రాజు ప్రశాంతి విద్యానికేతన్ పాఠశాల కరస్పాండెంట్ తోటకూరి పాండు క్రిష్ణా, త్రివర్ణ పతాకాన్ని ఎగురవేశారు.




హైదరాబాదు: హైదరాబాద్ బర్కత్పురా లోని బీజేపీ నగర కార్యాలయం వద్ద హైదరాబాద్ సెంట్రల్ జిల్లా అధ్యక్షుడు డా. ఎన్. గౌతమ్ రావు గణతంత్ర దినోత్సవం సందర్భంగా త్రివర్ణ పతాకాన్ని ఎగురవేశారు. కార్యక్రమంలో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షులు చింతల రామచంద్రారెడ్డి, మాజీ మంత్రి కృష్ణ యాదవ్, కార్పొరేటర్ ఉమా రమేష్ యాదవ్, నేతలు అజయ్ , సూర్య ప్రకాష్ సింగ్, వినోద్ యాదవ్, శ్యామ్ రాజ్, చిట్టి శ్రీధర్, ఓబీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి కేశబోయిన శ్రీధర్, నంద కిషోర్, యశ్వంత్, వనం రమేష్, అడపా చంద్రమౌళి, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.



సూర్యాపేట : సూర్యాపేట మున్సిపల్ కార్యాలయంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన మున్సిపల్ కమీషనర్ బి.శ్రీనివాస్, ఛైర్మెన్ పెరుమాళ్లు అన్నపూర్ణ, వైస్ ఛైర్మెన్ పుట్టా కిషోర్, మాజీ ఎంఎల్ ఏ దోసపాటి గోపాల్, ఫ్లోర్ లీడర్లు కౌన్సి లర్స్ కక్కిరేణి శ్రీనివాస్, పలస మహాలక్ష్మి, కౌన్సిలర్లు, మున్సిపల్ అధికారులు, సిబ్బంది.



సూర్యాపేట : కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ నుండి జిల్లా ఉత్తమ కమీషనర్ అవార్డు స్వీకరించిన సూర్యాపేట మున్సిపల్ కమీషనర్ బి.శ్రీనివాస్.

షాబాద్: చందన వెల్లి గ్రామంలో ఎస్సీ సెల్ స్టేట్ ప్రెసిడెంట్ తెలంగాణ బేగరి యాదయ్య ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో చందన వెల్లి కాంగ్రెస్ పార్టీ నాయకులు నరసింహ రావు పంతులు, బొంతపల్లి విద్యాసాగర్, చేవెళ్ల స్వామి, మాజీ సర్పంచ్ కొలను ప్రభాకర్ రెడ్డి, ఉప సర్పంచ్ ప్రమీలవెంకటయ్య, గ్రామ నాయకులు యువజన సంఘాలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.






ఎల్బీనగర్: మహేశ్వరం నియోజకవర్గం లోని రామకృష్ణ పురం, సరూర్ నగర్ డివిజన్‌లలో గణతంత్ర దినోత్సవం సందర్భంగా పలుచోట్ల జాతీయ జెండాను కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, టీపీసీసీ మెంబర్ దేప భాస్కర్ రెడ్డి ఎగుర వేశారు. కార్యక్రమంలో రాష్ట్ర యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు చిలుక ఉపేందర్ రెడ్డి, పున్న గణేష్ నేత గడ్డిరాజు నాయక్,సురేష్, దుబ్బాక శేఖర్, డాక్యార్ నాయక్, షఫీ, పాష, మార్కెట్ కమిటీ డైరెక్టర్ బండి మధుసూదన్ రావు, తల్లాటి రమేష్,కల్యాణ్, యాదవ్ రెడ్డి, శ్రీశైలం, ఎల్లయ్య,శ్రీనివాస్, శివ, సలీం, అక్రం, ప్రేమ్ నాయక్,విప్లవ్ రెడ్డి,నగేష్, మాధవి పాల్గొన్నారు.



యాకుత్‌పుర: యాకుత్‌పుర నియోజకవర్గంలోని గౌలిపురా డివిజన్ హనుమాన్ నగర్ పేస్ 3 లో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. శ్రీ బంగారు మైసమ్మ గుడి ప్రెసిడెంట్ నరేందర్, జనరల్ సెక్రెటరీ యాదగిరి చారి, జాయింట్ సెక్రెటరీ నారాయణ చారి, పాసిగంటి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



వరంగల్: వరంగల్ ఆఫీసర్ క్లబ్ అధ్యక్షులు రవీందర్ రెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం, ఆఫీసర్స్ క్లబ్ కమిటీ సభ్యులకు సిబ్బందికి తెలంగాణ ,ప్రజలకు గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో కన్నా రెడ్డి మాజీ ఎంపీ సీతారాం నాయక్, మనోహర్, భాస్కర్, జగన్నాథ్, నాగ కిషన్, ఉపాధ్యక్షులు ఈ సీ మెంబర్లు ,కోశాధికారి, కమిటీ సభ్యులు, క్లబ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



సూర్యాపేట: సూర్యాపేట మున్సిపల్ కార్యాలయంలో గణతంత్ర వేడుకలలో కమీషనర్ శ్రీనివాస్ జాతీయ జెండాను ఎగురవేశారు. మున్సిపల్ ఛైర్మన్ గా ఐదేళ్ల పాటు ప్రజలకు సేవ చేయడం ఎంతో సంతోషంగా వుందని సూర్యాపేట మున్సిపల్ ఛైర్మన్ పెరుమాళ్ల అన్నపూర్ణ అన్నారు. తనకు సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదములు తెలిపారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే దోసపాటి గోపాల్, మున్సిపల్ వైస్ ఛైర్మన్ పుట్ట కిషోర్, ఫ్లోర్ లీడర్ లు కాంగ్రెస్ పార్టీ కక్కిరేణి శ్రీనివాస్, బీజేపీ పల్స మహాలక్ష్మి, కౌన్సిలర్ లు, కో ఆప్షన్ సభ్యులు, మున్సిపల్ అధికారులు, సిబ్బంది, పట్టణ ప్రముఖులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరికి సంక్షేమ ఫలాలు అందిస్తాం

- అభివృద్ధికి చిరునామా పటాన్ చేరు
- గణతంత్ర దినోత్సవ వేడుకల్లో ఎమ్మెల్యే జీఎంఆర్



విశ్వంభర, సంగారెడ్డి: డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రతి ఒక్కరికి సంక్షేమ ఫలాలు అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తుందని పటాన్ చేరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. 76వ వ గణతంత్ర దినోత్సవం పురస్కరించుకొని పటాన్చెరు డివిజన్ పరిధిలో ఏర్పాటుచేసిన గణతంత్ర దినోత్సవ వేడుకల్లో ఎమ్మెల్యే జీఎంఆర్ పాల్గొన్నారు. జీహెచ్ఎంసీ, మైత్రి మైదానం, ఎంపీడీవో, ఎమ్మార్వో, ముదిరాజ్ భవన్, పేద ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. అనంతరం మైత్రి మైదానంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. మినీ ఇండియాగా పేరుందిన పటాన్ చేరు నియోజకవర్గంలో అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ ఫలాలు అందిస్తున్నామని తెలిపారు. వివిధ రాష్ట్రాల నుండి ఉపాధి కోసం వచ్చిన ప్రతి ఒక్కరిని కడుపులో పెట్టుకొని చూసుకుంటున్నామని తెలిపారు. రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ లక్ష్యాలను సాధిస్తున్నామని అన్నారు. అనంతరం డివిజన్ పరిధిలోని వివిధ పాఠశాలల విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు, మార్చ్ ఫాస్ట్ అందరినీ అలరించాయి. వివిధ అంశాల్లో విజేతలుగా నిలిచిన పాఠశాలలకు ప్రథమ బహుమతి 20 వేల రూపాయలు, ద్వితీయ బహుమతి 15 వేల రూపాయలు, తృతీయ బహుమతి 10 వేల రూపాయలు, పోటీలో పాల్గొన్న ప్రతి పాఠశాలకు 5000 రూపాయల చొప్పున 2 లక్షల 90 వేల రూపాయలు అందజేశారు. ఈ కార్యక్రమాల్లో పటాన్చెరు కార్పోరేటర్ మెట్టు కుమార్ యాదవ్, మాజీ ఎంపీపీ శ్రీశైలం యాదవ్, మాజీ జడ్పీటీసీ జైపాల్, తహసీల్దార్ రంగారావు, ఎంపీడీవో యాదగిరి, జీహెచ్ఎంసీ డిప్యూటీ కమిషనర్ సురేష్, ఎంఈఓ నాగేశ్వర్, సీఐ వినాయక్ రెడ్డి, ట్రాఫిక్ సీఐ లాలు నాయక్, మాజీ కార్పొరేటర్ సపాన దేవ్, నాదే, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, నరసింహ రెడ్డి, గూడెం మధుసూదన్ రెడ్డి, అఫ్జల్, పట్టణ పుర ప్రముఖులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాపాలన లబ్ధిదారులకు మంజూరు పత్రాలు పంపిణీ



**విశ్వంభర, నాగర్‌కర్నూల్ :** నాగర్‌కర్నూల్ జిల్లా, తెలకపల్లి మండల కేంద్రంలో గౌరెడ్డిపల్లి గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, రైతు భరోసా, ఆత్మీయ భరోసా నాలుగు పథకాలను ప్రారంభించారు. ప్రజా పాలన లబ్ధిదారులకు మంజూరు పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ రామ్ లాల్ కాంగ్రెస్ పార్టీ నాయకులు బాల గౌడు మాట్లాడుతూ.. ఒకే రోజు రెండు పండుగలు భారత రాజ్యాంగం అమల్లోకి వచ్చిన రోజు ఈ సంక్షేమ పథకాలు అమలు పరచడం ఎంతో సంతోషం అన్నారు. ఇందులో భాగంగా హౌసింగ్ డీపీఓ హరి నాయక్, ఎంపిటివో శ్రీనివాసులు, ఎమ్మార్వో జాకీర్ హలీ, ఈఓ అనిత, ఏవో నర్మదా మాట్లాడుతూ అర్ధరాత్రి ఎకరానికి 6000 చొప్పున పడతాయి చూసుకోండి అన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు శేఖర్, బాలపీరు, వివిధ గ్రామాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## దాసుపల్లి గ్రామంలో రైతుల సమక్షంలో
## ఘనంగా 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు



**విశ్వంభర, నాగర్‌కర్నూల్ :** తెలకపల్లి మండలం దాసుపల్లి గ్రామంలో 76వ గణతంత్ర దినోత్సవ సందర్భంగా ఆ గ్రామ పెద్దలు చీమర్ల శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో రైతుల సంక్షేమంలో జాతీయ జెండాను ఎగరవేసి, కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా భారతీయ కిసాన్ సంఘ్ జిల్లా కార్యదర్శి గండ్ల చంద్రయ్య, జిల్లా మార్కెటింగ్ ప్రముఖ్ సత్తా రపు అశోక్ రెడ్డి, మండల అధ్యక్షులు దాసరి బాలస్వామి హాజరయ్యారు. ఈ సందర్భంగా చీమర్ల శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ.. ఈ దేశానికి వెన్నుముకైనా రైతుని రాజుగా చూడాలనేదే తమలక్ష్యమని, ఇందుకోసం సమాజంలో ప్రతి ఒక్కరూ రైతులను గౌరవించాలని కోరారు. రానున్న రోజుల్లో రైతులకు సంబంధించిన కమిటీలను ఏర్పాటు చేసి, రైతులకు ఏ కష్టం వచ్చినా ఆ కమిటీల ద్వారా రైతులను ఆదుకునేలా చేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెలకపల్లి మాజీ సర్పంచ్ సుందర్ రెడ్డి, నాగర్ కర్నూల్ జిల్లా స్వేరోస్ నాయకులు రెడ్డపాకుల శివశంకర్, కొమ్ము ఆనంద్, దాసుపల్లి మాజీ సర్పంచి బుజ్జి రెడ్డి, రైతు వీరారెడ్డి, మాజీ ఉపసర్పంచ్ కురువ రాములు, చింత వెంకటయ్య, సామ భరత్ కుమార్, చింత పెద్ద లక్ష్మయ్య, రైతు అర్జున్ రెడ్డి, రైతులు రాంరెడ్డి, నిరంజన్ రెడ్డి, సుకుమార్ రెడ్డి, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## పటాన్‌చెరులో జాతీయ జెండాకు అవమానం




**విశ్వంభర, పటాన్ చేరు:** సంగారెడ్డి జిల్లా పటాన్ చేరు పట్టణం గాంధీ పార్క్ సమీపంలో గల హనుమాన్ వ్యాయామశాలలో రిపబ్లిక్ డే సందర్భంగా జాతీయ జెండాను ఆవిష్కరించే క్రమంలో జెండాకు అవమానం జరిగింది. నిర్వాహకులు జాతీయ జెండాను తలకిందులుగా ఎగరవేశారు. జెండాను గమనించిన నిర్వాహకులు వెంటనే జాతీయ జెండాను సరిచేసి మళ్లీ ఎగురవేసి గీతాలాపన చేశారు. ఈకార్యక్రమంలో ముఖ్య అతిథులుగా జైపాల్, సపాన్ దేవ్, ముదిరాజ్ సంఘం జిల్లా అధ్యక్షులు టప్ప కుమార్ ముదిరాజ్ సంఘం అధ్యక్షులు జలగరి ఎట్టయ్య, అంజయ్య, నాగసాని వెంకటేష్, సదబోయిన రవి, హనుమాన్ వ్యాయామశాల నిర్వాహకులు పాల్గొన్నారు.

## బహుమతులు అందజేత



**విశ్వంభర, నార్కెట్ పల్లి:** భారత గణ తంత్ర దినోత్సవం పురస్కరించుకొని నార్కట్పల్లిలోని ఎస్సి కమ్యూనిటీ హాలులో కుట్టు మిషన్ శిక్షణలో ఉన్న మహిళలకు కబడ్డీ ఆటల పోటీలు నిర్వహించి, విజేతలకు మాజీ జెడ్పిటిసి దూదిమెట్ల సత్తయ్య యాదవ్ బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో మహిళలను ఉద్దేశించి, సత్తయ్య మాట్లాడుతూ.. శిక్షణ అనంతరం, స్వయం ఉపాధి లో రాణించి కుటుంబానికి ఆసరాగా నిలబడాలని సూచించారు. అందుకు తగిన సహకారం అందిస్తానని తెలిపారు.

## పంచ పరివర్తనలే లక్ష్యంగా గణతంత్ర అమృతోత్సవాలు



**విశ్వంభర, మహాదేవపూర్ :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండల కేంద్రంలో భారత దేశం గణతంత్ర రాజ్యంగా ఆవిర్భవించి 75 సం. లు పూర్తి చేసుకున్న సందర్భంగా శిశుమందిర్ లో అమృతోత్సవాలు నిర్వహిస్తున్నట్లు పాఠశాల కోశాధికారి మేసినేని కృష్ణారావు తెలిపారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఆదివారం జాతీయ పతాకావిష్కరణ నిర్వహించిన అనంతరం విద్యార్థులకు దిశానిర్దేశం చేశారు. ఇంకా మన సమాజం ఎంతో ఎదగాలన్నారు. దీనిలో భాగంగా ఈ ఏడాది గణతంత్ర అమృతోత్సవాల సందర్భంగా పంచ పరివర్తన నియమాలను విద్యార్థులు ఆచరించాలని సూచించారు. పౌర నియమాల అమలు, సామాజిక సమరసత, పర్యావరణ పరిరక్షణ, కుటుంబ పరిరక్షణ, స్వదేశీ వస్తువుల వాడకంపై అవగాహన కల్పించారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా పాఠశాలలో నిర్వహించిన ఆటల పోటీల్లో విజేతలకు భగవద్గీత కాపీలను బహుమతులుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కమిటీ సభ్యులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## అవార్డులు ప్రదానం చేసిన కలెక్టర్, ఎస్పీ



**విశ్వంభర, త్రిపురారం:** గణతంత్ర దినోత్సవం సందర్భంగా త్రిపురారం మండలం ఎంపీడీవో కే .విజయ కుమారి ఉత్తమ ఎంపీడీవో గా, త్రిపురారం గ్రామ కార్యదర్శి కోడి రెక్క రాజేంద్రకుమార్ ఉత్తమ గ్రామపంచాయతీ కార్యదర్శి గా ఇరువురు అధికారులు నల్గొండ జిల్లా కలెక్టర్ త్రిపాఠి, ఎస్పీ చేతుల మీదుగా ఉత్తమ అవార్డులు, ప్రశంస పత్రాలను అందుకోవడం జరిగింది. త్రిపురారం మండలానికి రెండు అవార్డులు రావడం విశేషమని అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ అవార్డు రావడం చాలా సంతోషంగా ఉందని ఈ అవార్డు రావడానికి తోటి సిబ్బంది యొక్క సహాయ సహకారాల తోనే సాధ్యమైందని తెలిపారు. అవార్డు రావడానికి సహకరించిన వారందరికీ కృతజ్ఞతలు తెలిపారు.

## స్నేహితుడి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

**విశ్వంభరం, నాగారం:** సూర్యాపేట జిల్లా నాగారం మండలం వర్ధమానుకోట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1991 92 సంవత్సరంలో పదవ తరగతి చదివిన తోటి స్నేహితులు ఎవరికీ ఆపద వచ్చిన సాధ్యమైనంతవరకు అందరూ సహకరించుకుంటూ వస్తున్నారు. ఈ సందర్భంలో వర్ధమానుకోట గ్రామానికి చెందిన దాసరి రవి అనారోగ్యంతో ఇబ్బంది పడుతున్నందున విషయాన్ని గ్రహించి తోటి స్నేహితుల బృందం దర్శన వెంకన్న, అయినాల అశోక్ కుమార్, కొత్త సోమిరెడ్డి, పడాల వెంకన్న, మారపాక అంజయ్య మారపాక పిచ్చయ్య, బుర్ర ఎల్లయ్య లు స్పందించి సుమారు పదివేల రూపాయల విలువచేసే నిత్యవసర వస్తువులతో ఆదుకోవడం జరిగింది. ఇలా ఇబ్బందుల్లో ఉన్న తోటి స్నేహితులకు ఆర్థిక సాయం అందిస్తున్న పూర్వవిద్యార్థులను పలువురు గ్రామస్తులు అభినందించడం జరిగింది.


## గుండాల ప్రసాద్‌కు
## వ్యాస కళాక్షేత్రం ఆత్మీయ పురస్కారం



**విశ్వంభర, రామన్నపేట:** యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండలం దుబ్బాక గ్రామానికి చెందిన యువ కవి గుండాల ప్రసాద్ కు సాహితీ రంగంలో చేస్తున్న కృషికి శివాని ఆర్ట్స్ వ్యాస కళాక్షేత్రం ఆధ్వర్యంలో కంబాల శివలీల ఫౌండషన్ సహకారంతో ఆత్మీయ పురస్కారం అందుకోవడం అభినందనీయమని తెలంగాణ ప్రజా సంస్కృతిక కేంద్రం జిల్లా కన్వీనర్ బొడ్డుపల్లి వెంకటేశం తెలిపారు. ఈ పురస్కారం 27వ తేదీన హైదరాబాద్ త్యాగరాయ గానసభలో అందించడం జరుగుతుందని, యువతను సాహిత్యం వైపు మళ్ళించి గుర్తించేందుకు పురస్కారం అందించినందుకు వ్యాస కళాక్షేత్రం వ్యవస్థాపకులు బాపనపల్లి పరమేశ్వర్, పెర్మల వేదవ్యాస వెంకటేశు కు ధన్యవాదాలు తెలిపారు.


## చంద్రుపట్ల సునిల్ రెడ్డీ జన్మదిన వేడుకలు

**విశ్వంభర, మహాదేవపూర్:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండల కేంద్రంలో బీజేపీ మండల శాఖ ఆధ్వర్యంలో బీజేపీ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు, మంథని నియోజకవర్గం ఇంచార్జీ చంద్రుపట్ల సునిల్ రెడ్డీ జన్మదినం సందర్భంగా కేక్ కట్ చేసి మహాదేవపూర్ ప్రభుత్వ సామాజిక ఆరోగ్య కేంద్రం నందు పెషేంట్లకు పండ్లు పంపిణి చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీజేపీ మహాదేవపూర్ మండల అధ్యక్షులు రాంశెట్టి మనోజ్, జిల్లా కౌన్సిల్ మెంబర్ ఆకుల శ్రీధర్, మండల మాజీ అధ్యక్షులు సిరిపురం శ్రీమన్నారాయణ, బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షులు లింగంపల్లి జోగేశ్వర్ రావు, బీజేవైఎం ప్రధాన కార్యదర్శి పొట్లసిరి శ్రీకాంత్, బీజేపీ నాయకులు కొక్కు శ్రీనివాస్, ఆడప లక్ష్మి నారాయణ, లింగంపల్లి వంశీదార్ రావు, వెంకటేష్, రాజశేఖర్, సంతోష్ నాగరాజ్ సాయి, మహేష్, ఏబీవీపీ కార్యకర్తలు, సోషల్ మీడియా బల్ల శ్రావణ్ పాల్గొన్నారు.



## రాజీవ్‌నగర్ కాలనీ యూత్ అసోసియేషన్ ఎన్నికలు

### అధ్యక్షుడిగా గడ్డి రమేష్, ప్రధాన కార్యదర్శి సీహెచ్ నాగరాజు



**విశ్వంభర, బోడుప్పల్:** మేడ్చల్ జిల్లా బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ రాజీవ్ నగర్ కాలనీలో యూత్ అసోసియేషన్ ఎన్నికలను నిర్వహించారు. ఈ ఎన్నికలు స్థానిక కార్పొరేటర్ దానగళ్ళ అనిత యాదగిరి, రాజీవ్ నగర్ కాలనీ పెద్దల ఆధ్వర్యంలో రాజీవ్ నగర్ కాలనీ యూత్ అసోసియేషన్ కమిటీ ఏర్పాటు చేయడం జరిగింది. రాజీవ్ నగర్ కాలనీ యూత్ అసోసియేషన్ ఛైర్మన్ గా దానగల అనిత యాదగిరి, అడ్వైజర్ దానగళ్ళ యాదగిరి, గోపు రాములు, నానాజీ, స్వామి, విజయ్ కుమార్, కిషోర్ గౌడ్, యాదగిరి, పాండు, సంతోష్‌లు ఎన్నుకోబడ్డారు. వీరందరి సమక్షంలో అధ్యక్షులు గా గడ్డి రమేష్, ఉపాధ్యక్షులు ఎం. ప్రవీణ్, ప్రధాన కార్యదర్శి సిహెచ్. నాగరాజు లను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పెద్దలందరూ కలిసి ఉన్నత పదవులను అందించినందుకు పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు. పెద్దల మద్దతు, ప్రోత్సాహం వల్ల యూత్ కమిటీ సభ్యులుగా సమగ్రత, నిబద్ధతతో సేవ చేయడానికి అహర్నిశలు కృషిస్తామని ప్రతిజ్ఞ చేశారు. కమిటీ మిగతా సభ్యులుగా వర్కింగ్ ప్రెసిడెంట్ జి.రమేష్, కోశాధికారి వాసునూరి మహేష్, జాయింట్ సెక్రటరీ జి. రాజేష్ , రవి, వంశీకృష్ణ, సాగర్, శశికిరణ్, శ్రీకాంత్, యూత్ కమిటీ సభ్యులుగా ఎన్నుకోబడ్డారు.

## దేవాలయంలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన



**విశ్వంభర, మీర్ పెట్:** మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ జిల్లెలగూడ గ్రామం పరిధిలోని మత్స్యావతార వేంకటేశ్వర స్వామి దేవస్థానం లోపల స్థానిక కార్పొరేటర్ బొక్క రాజేందర్ రెడ్డి (దాత 4 లక్షల రూపాయలు) ఆధ్వర్యంలో రూ.16.50 లక్షల రూపాయలతో చేపడుతున్న గ్రానైట్ ఫ్లోరింగ్ పనులకు ముఖ్యఅతిథిగా మాజీమంత్రి, మహేశ్వరం నియోజకవర్గం శాసనసభ్యురాలు పట్లోల్ల సబితా ఇంద్రారెడ్డి హాజరై శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ యం.దుర్గా దీప్ లాల్ చౌహాన్, డిప్యూటీ మేయర్ తీగల విక్రమ్ రెడ్డి, ఫ్లోర్ లీడర్ అర్కల భూపాల్ రెడ్డి, మీర్ పేట్ బి.ఆర్.యస్ పార్టీ అధ్యక్షుడు అర్కల కామేష్ రెడ్డి, కార్పొరేటర్ సిద్ధలా లావణ్య బీరప్ప, మేకల విజయ లక్ష్మి రవీందర్ రెడ్డి, నాయకులు పోరెడ్డి ప్రభాకర్ రెడ్డి, యాదగిరి, చారి, రమణ్, అవినాష్, మహిళా నాయకురాలు సుర్వి లత శేఖర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఐశ్వర్య బియ్యం స్టోర్స్ ప్రారంభించిన గ్రంథాలయ చైర్మన్




**విశ్వంభర, హనుమకొండ:** హనుమకొండ సర్కిల్ గెస్ట్ హౌస్ రోడ్ లో శ్రీ శ్రీనివాస ఏజెన్సీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఐశ్వర్య రైస్ బ్రాండ్ స్టోర్ ను ముఖ్య అతిథులుగా విచ్చేసిన హనుమకొండ గ్రంథాలయ చైర్మన్ అజీజ్ ఖాన్, ఐశ్వర్య గ్రూప్ ఆఫ్ ఇండస్ట్రీస్ ప్రెసిడెంట్ సంతోష్ కుమార్ సంయుక్తంగా ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రంథాలయ చైర్మన్ అజీజ్ ఖాన్ మాట్లాడుతూ క్వాలిటీ కలిగిన ఐశ్వర్య బ్రాండ్ దంపుడు బియ్యం స్టోర్స్ ను హనుమకొండలో ప్రారంభించడం సంతోషకరమన్నారు. ఐశ్వర్య గ్రూప్ ఆఫ్ ఇండస్ట్రీస్ తయారు చేసేటువంటి వివిధ రకాల బియ్యం ప్రోడక్స్ ప్రజలకు ఎంతో మేలు చేస్తాయన్నారు. ఈ బియ్యం వాడటం వల్ల మనిషి శరీరానికి కావలసిన పోషక విలువలు, బి కాంప్లెక్స్ కార్బోహైడ్రేట్స్, ప్రోటీన్స్ సమృద్ధిగా అందుతాయని, దీనివల్ల మనుషులు ఆరోగ్యంగా ఉండవచ్చన్నారు. ఐశ్వర్య గ్రూప్ ఆఫ్ ఇండస్ట్రీస్ ప్రెసిడెంట్ మాట్లాడుతూ ఐశ్వర్య గ్రూప్ ఆఫ్ ఇండస్ట్రీస్ 40 సంవత్సరాలుగా ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలలో బియ్యం వ్యాపారాన్ని కొనసాగిస్తూ సంవత్సరం పాటు నిల్వ ఉంచిన బియ్యాన్ని అందుబాటులోకి తీసుకొస్తున్నారు. అంతేకాకుండా ఈ కంపెనీ వారు డయాబెటిక్ స్పెషల్ రైస్, బాలింత బియ్యంలో జి.ఐ.రైస్ వరి నూక ఇడ్లీ రవ్వ, పెసరవ్వ తో పాటు దంపుడు బియ్యం క్వాలిటీ కలిగిన వివిధ రకాల రైస్ ప్రొడక్స్ మార్కెట్లోకి అందుబాటులోకి తీసుకొస్తున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు లక్ష్మణ్, ఐశ్వర్య గ్రూప్ కంపెనీ ప్రతినిధులు కృష్ణ శ్రీకాంత్, శీను, నవీన్, నాగరాజ్, భాస్కర్, పవన్, బంధుమిత్రులు పాల్గొన్నారు.

## కోర్టు ఆవరణలో గణతంత్ర దినోత్సవ వేడుకలు



**విశ్వంభర, రామన్నపేట:** యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండల కేంద్రంలోని ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టు ఆవరణలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు జరిగాయి. ముందుగా పోలీసు గౌరవ వందనం స్వీకరించిన అనంతరం ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ఎస్.శిరీష జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం జరిగిన సభలో జడ్జి ఎస్. శిరీష మాట్లాడుతూ రాజ్యాంగం ప్రజలకు ఇచ్చిన గొప్ప వరమని, అందరూ రాజ్యాంగాన్ని ఆదేశిక సూత్రాలను గౌరవించి అమలు చేయాలని అన్నారు. అమరవీరులు సాధించి పెట్టిన స్వాతంత్రం, గణతంత్ర దినోత్సవాన్ని ఉపయోగించుకొని భావితరాలకు ఉపయోగపడే విధంగా మసులుకోవాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు ఎండి మజీద్, కెమె రామదాసు, సీనియర్ న్యాయవాదులు కంపాటి యాదగిరి, పి.శోభన్ బాబు, జినుకల ప్రభాకర్, ఉయ్యాల హనుమంతు గౌడ్, గాలి లింగయ్య, సత్తయ్య, మామిడి వెంకట్ రెడ్డి, శ్రవణ్ కుమార్, బాసరాజు అశోక్, మొగులయ్య, పాల్వంచ జగతయ్య, బర్ల డేవిడ్, వై.శ్రీశైలం, యాదాసు యాదయ్య, బాలరాజు దినేష్, సాయి, అజీజ్, రెండు కోర్టుల సూపరింటెండెంట్లు బాలగోని శివరాజు, మధులిక, పోలీస్ సిబ్బంది, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

# ఢిల్లీలో ఘనంగా గణతంత్ర వేడుకలు.. శక్తిని చాటిన త్రివిధ దళాలు




ఢిల్లీ: దేశవ్యాప్తంగా గణతంత్ర వేడుకలు ఘనంగా జరుగు తున్నాయి. 'స్వర్ణిమ్ భారత్, విరాసత్ ఔర్ వికాస్' అనే థీమ్‌తో శకటాలను రూపొందించారు. బ్రహ్మోస్,ఆకాశ్‌క్షిపణులు, పినాక మల్టీ బ్యారెల్ రాకెట్ లాంచర్లు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. మిలిటరీ కవాతులో త్రివిధ దళాలు తమ సత్తా చాటాయి. కర్తవ్యపథ్‌లో 9 కి.మీ మేర ఈ కవాతు కొనసాగుతోంది. గణతంత్ర వేడుకల్లో భాగంగా రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ వేడుకకు ఇండోనేసియా అధ్యక్షుడు ప్రబోవో సుబియాంతో ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆయన రాష్ట్రపతితో కలిసి ప్రత్యేక గుర్రపు బండిలో వేదిక వద్దకు చేరుకున్నారు. అనంతరం సైనిక దళాల నుంచి గౌరవవందనం స్వీకరించారు. ఈ వేడుకల్లో ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్, ప్రధాని మోదీ, పలువురు కేంద్రమంత్రులు పాల్గొన్నారు. 300 మంది కళాకారుల బృందం వివిధ రకాల దేశీయ వాయిద్యాలతో 'సారే జహాసే అచ్ఛా' గీతాన్ని వాయించారు. అనంతరం గగనతలం నుంచి హెలికాప్టర్లు పూల వర్షం కురిపించాయి. గ్రూప్ కెప్టెన్ అలోక్ అహ్లావత్ దీనికి నాయకత్వం వహించారు. ఇండోనేసియాకు చెందిన నేషనల్ ఆర్మ్‌డు ఫోర్సెస్ నుంచి 152 మంది బృందం కవాతులో పాల్గొంది. మరో 190 మంది సభ్యుల బ్యాండ్ బృందం మార్చ్ నిర్వహించింది.లెఫ్టినెంట్ అహాన్ కుమార్ నేతృత్వంలోని 61 మంది అశ్విక దళం కవాతు నిర్వహించింది. అనంతరం ట్యాంక్ టీ-90 (భీష్మ), బీఎంపీ-2 శరత్‌తో పాటు నాగ్, బ్రహ్మోస్ క్షిపణి వ్యవస్థలు, పినాక, అగ్నిబాణ్ మల్టీ బ్యారెల్ రాకెట్ లాంచర్లు, ఆకాశ్ వెపన్ సిస్టమ్, చేతక్, బజరంగ్, ఐరావత్‌తో సహా పలు ఆయుధాలను ప్రదర్శించారు. ఈ వేడుకల్లో త్రివిధ దళాలు సంయుక్తంగా ప్రదర్శించిన శకటం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. 'సశక్త్ ఔర్ సురక్షిత్ భారత్' అనే థీమ్‌తో దీన్ని తయారు చేశారు.వివిధ ప్రాంతాల నుంచి ఐదు వేల మంది కళాకారులు 'జయతి జయ మహాభారతం' పాటకు 11 నిమిషాల పాటు సాంస్కృతిక ప్రదర్శన నిర్వహించారు.మోటారు సైకిళ్లపై డేర్‌డెవిల్స్ చేసిన విన్యాసాలు అందరినీ అబ్బురపరిచాయి. బుల్లెట్ సెల్యూట్, ట్యాంక్ టాప్, డబుల్ జిమ్మీ, డెవిల్స్ డౌన్ వంటి అంశాలను ప్రదర్శించారు. 22 ఫైటర్ జెట్లు , 11 ట్రాన్స్‌పోర్ట్ ఎయిర్‌క్రాఫ్ట్‌లు, ఏడు హెలికాప్టర్లు వైమానిక ప్రదర్శన వీక్షకులను కట్టిపడేసింది. వీటిలో రఫేల్, సు-30, జాగ్వార్, సి-130,సి-295, సి-17, డోర్నియర్-228, ఏఎన్-31 విమానాలతో పాటు ఎమ్ఐ-17 హెలికాప్టర్లు ఉన్నాయి.

# గణతంత్ర వేడుకలు..ఆకర్షించిన ప్రధాని తలపాగా..!



ఢిల్లీ: దేశ ప్రజలు 76వ గణతంత్ర వేడుకలను ఘనంగా నిర్వహిస్తున్నారు. దేశ రాజధాని దిల్లీలోని కర్తవ్యపథ్‌లో రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రధాని నరేంద్ర మోదీ ధరించిన తలపాగా అందరి దృష్టిని ఆకర్షించింది. ఎరుపు, పసుపు కలగలిసిన వర్ణంతో ప్రత్యేకంగా ఉంది. రాజస్థాన్ సంస్కృతికి ప్రతీకగా ఆయన 'సఫా'ను ధరించారు. ఏటా స్వాతంత్ర్య, గణతంత్ర వేడుకలకు ప్రధాని మోదీ విభిన్నమైన తలపాగాలు ధరించి హాజరవుతారు. దేశంలోని వివిధ ప్రాంతాల సంస్కృతిని ప్రతిబింబించేలా ఆయన జాగ్రత్త తీసుకొంటారు. 2024 గణతంత్ర వేడుకల్లో కుంకుమ, గులాబీ, తెలుపు, పసుపు రంగులతో కూడినది మోదీ ధరించారు. ఇది గుజరాత్ సంస్కృతికి అద్దంపట్టింది.2023లో మహారాష్ట్రకు చెందిన 'ఫెటా'.. 2022లో రిపబ్లిక్‌డే వేడుకల్లో ఉత్తరాఖండ్‌కు చెందిన టోపీని ధరించారు. 2021లో గుజరాత్‌లోని జామ్‌నగర్ సంస్కృతిని ప్రతిబింబించే 'హలారీ పగ్డీ' ప్రత్యేక ఆకర్షణగా మారింది. ఇది సాంస్కృతిక వారసత్వ ప్రాముఖ్యాన్ని మాత్రమే కాకుండా.. ప్రాంతీయ హస్తకళల నైపుణ్యాన్ని కూడా తెలియజేస్తుంది. 2020లో గణతంత్ర వేడుకల్లో కుంకుమ రంగులోని 'బంధేజ్' తలపాగాను ధరించారు. ఇది రాజస్థాన్, గుజరాత్ ప్రాంతాల సంస్కృతిని ప్రతిబింబించింది.

# కోట్ల జనం వస్తున్నా.. జపాన్ టెక్నిక్‌తో మహా కుంభమేళాలో స్వచ్ఛమైన గాలి



ప్రయాగ్‌రాజ్: ఉత్తర్‌ప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్‌లో ప్రపంచంలోనే అతిపెద్ద ఆధ్యాత్మిక సమ్మేళనంగా కొనసాగుతున్న మహాకుంభ మేళాకు కోట్లాది భక్తజనం పోటెత్తుతున్నా స్వచ్ఛమైన గాలికి కొదవ ఉండటం లేదు. ఇందుకు కారణం.. జపనీస్ టెక్నిక్. కుంభమేళా జనవరి 13న ప్రారంభం కాగా.. ఈ మహాఘట్టం కోసం యోగి సర్కారు రెండేళ్ల క్రితమే కసరత్తు ప్రారంభించింది. స్థానిక మున్సిపల్ కార్పొరేషను 'మియవాకి' అనే జపనీస్ సాంకేతికతతో ప్రయాగ్‌రాజ్ పరిధిలో చిట్టడవిని తయారు చేసింది. నగరంలో పదిచోట్ల 18.50 ఎకరాల ఖాళీభూమిలో 5 లక్షలకుపైగా 63 రకాల మొక్కలు నాటారు. ఆ మొక్కలు ఇప్పుడు చెట్లుగా ఎదిగి, ప్రతిరోజూ స్వచ్ఛమైన ఆక్సిజన్‌ను వాతావరణంలోకి వదులు తున్నాయి. మియవాకి టెక్నిక్‌తో ఇదంతా సాకారం చేయడానికి ప్రయాగ్‌రాజ్ మున్సిపాలిటీ దాదాపు రూ.6 కోట్లను ఖర్చు చేసింది. తక్కువ ప్రదేశంలో ఎక్కువ సంఖ్యలో మొక్కలను నాటి, పెంచడమే మియవాకి టెక్నిక్ ప్రత్యేకత. మర్రి, రావి, వేప, చింత, ఉసిరి, రేగి, వెదురు తదితర 63 రకాల చెట్లు ఉన్నాయి. వీటి నిర్వహణ కాంట్రాక్టును మూడేళ్ల వ్యవధితో ఒక కంపెనీకి అప్పగించారు.

# బైడెన్ ఆపారు.. ట్రంప్ ఇచ్చారు: ఇజ్రాయెల్‌కు 2,000 పౌండ్ల బాంబులు



గాజా: గాజాలో విధ్వంస తీవ్రతను తగ్గించేందుకు గత బైడెన్ సర్కారు తీసుకొన్న నిర్ణయాన్ని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ పక్కనపెట్టారు. ఇజ్రాయెల్‌కు 2,000 పౌండ్ల బరువున్న బాంబులను అమెరికా సరఫరా చేసేందుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. ఈ విషయాన్ని శ్వేతసౌధం వర్గాలు ఆంగ్ల వార్తా సంస్థకు వెల్లడించాయి. రానున్న రోజుల్లో దాదాపు 1,800 ఎంకే-84 బాంబులను ఇజ్రాయెల్‌కు సరఫరా చేయనున్నారు. వీటిని బంకర్ బస్టర్లు అని కూడా అంటారు. ట్రంప్ నిర్ణయాన్ని ఇప్పటికే పెంటగాన్ ప్రతినిధులు టెల్‌అవీవ్‌కు వెల్లడించారు.గతంలో ఈ బాంబులను జనావాసాలపై వాడుతున్నారని ఆందోళనలు వ్యక్తం కావడంతో బైడెన్ వీటిని నిలిపేశారు. దీంతో అవి గోదాముల్లోనే ఉండిపోయాయి. ఈ నిర్ణయంతో ఇరు దేశాల మధ్య సంబంధాలు దెబ్బతిన్నాయి. ఇజ్రాయెలే స్వయంగా దేశంలో ఈ బాంబులను తయారు చేసుకోవాలని నిర్ణయించింది. ఈ మేరకు కొన్ని రక్షణ సంస్థలకు కాంట్రాక్టులు కూడా ఇచ్చింది. వాస్తవానికి గతంలో అమెరికానే దాదాపు 10,000 ఎంకే-84లను ఇజ్రాయెల్‌కు సరఫరా చేసింది. అమెరికాలో ఇజ్రాయెల్ రాయబారి మైక్ హెర్జోగ్ ఇటీవల స్పందిస్తూ.. బైడెన్ నిర్ణయాన్ని ట్రంప్ రద్దు చేస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. తాజాగా ఎంకే-84 సరఫరాను పునరుద్ధరిస్తూ అమెరికా నిర్ణయం తీసుకొంది.

# రిపబ్లిక్‌డే కవాతులో మెరిసిన 'నారీశక్తి'



ఢిల్లీ: దేశంలో గణతంత్ర దినోత్సవ కవాతు ఘనంగా జరిగింది. ఈ వేడుకల్లో వికసిత్ భారత్, నారీ శక్తి అంశాలు ప్రధాన ఆకర్షణగా నిలిచాయి. దేశ చరిత్రలో తొలి సారిగా 100మంది మహిళలు శంఖం, నాదస్వరం వంటి సంప్రదాయ సంగీత వాయిద్యాలను వాయిస్తూ కర్తవ్యపథ్‌లో నిర్వహిస్తున్న పరేడ్‌ను ప్రారంభించారు. ఆర్మీ, నేవీ, ఎయిర్ ఫోర్స్‌లో నారీ శక్తికి ప్రాతినిధ్యం వహిస్తూ మహిళా అధికారులు లెఫ్టినెంట్ కర్నల్ రవీందర్‌జీత్ రంధావా, లెఫ్టినెంట్ కమాండర్ మణి అగర్వాల్, ఫ్లైట్ లెఫ్టినెంట్ రుచి సాహా, కెప్టెన్ సంధ్యా మహ్లా దీనిలో పాల్గొన్నారు.డిఫెన్స్ రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ ఆర్గనైజేషన్ నిర్వహించిన కవాతుకు మహిళా శాస్త్రవేత్త సునీతా జెనా నాయకత్వం వహించారు. అధునాతన రక్షణ సాంకేతికతల ద్వారా దేశ భద్రతను బలోపేతం చేయడంలో అతివలు అందించిన కీలకమైన సహకారాన్ని అందులో ప్రదర్శించారు. అసిస్టెంట్ కమాండెంట్ ఐశ్వర్య జాయ్ నేతృత్వంలోని సెంట్రల్ రిజర్వ్ పోలీస్ ఫోర్స్‌కు చెందిన 148 మంది సభ్యుల మహిళా బృందం, డివిజనల్ సెక్యూరిటీ కమిషనర్ ఆదిత్య నేతృత్వంలోని రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్ బృందం పరేడ్‌లో పాల్గొన్నాయి. సుమారు 15మంది మహిళా పైలట్ల బృందం ఫ్లై-పాస్ట్‌లో తమ ప్రతిభను చూపారు. కవాతులో 16 రాష్ట్రాలకు, కేంద్రపాలిత ప్రాంతాలకు చెందిన శకటాలు సందడి చేశాయి. వీటిలో మహిళా సాధికారత అంశాన్ని ప్రతిబింబించేవి 26 ఉన్నాయి. మణిపుర్‌లో తామర పూల కాడలలోని సున్నితమైన నారలతో చీరలు తయారు చేసే మహిళలు, పడవలు నడుపుతున్న స్త్రీలు, హస్తకళలు, చేనేత సహా వివిధ రంగాల్లో ప్రఖ్యాతి పొందిన వారికి సంబంధించిన విషయాలను ప్రదర్శించారు.

# హమ్మయ్య.. అమెరికా మా చేయి వీడలేదు: జెలెన్‌స్కీ



వాషింగ్టన్: విదేశాలకు అగ్రరాజ్యం అందించే అన్ని రకాల సాయాలను 90 రోజులపాటు నిలిపేస్తూ కార్యనిర్వాహక ఆదేశాలపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సంతకం చేసిన విషయం తెలిసిందే. అయితే, ప్రస్తుతం తమదేశానికి అమెరికా సైనిక సహాయాన్ని ఆపలేదని ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ పేర్కొన్నారు. కష్టసమయంలో సానుకూల నిర్ణయం తీసుకున్నందుకు అగ్రరాజ్యానికి కృతజ్ఞతలు తెలిపారు. "ప్రస్తుతం ప్రపంచ దేశాలకు సాయాలను ఆపేస్తున్నట్లు అమెరికా ప్రకటించడంతో నేను ఆందోళనకు గురయ్యాను. కానీ, భగవంతుడి దయ వల్ల మాకు అందించే ఆయుధాలను అగ్రరాజ్యం ఆపలేదు" అని జెలెన్‌స్కీ అన్నారు.కాగా, రష్యాతో యుద్ధంలో ఉక్రెయిన్ తన సైనిక అవసరాల్లో 40 శాతం అమెరికాపైనే ఆధారపడింది. ఇప్పటికే 725 మిలియన్ డాలర్ల ప్యాకేజీ, 988 మిలియన్ డాలర్ల సామగ్రిని అందజేస్తామని మాజీ అధ్యక్షుడు బైడెన్ గతంలో ఉక్రెయిన్‌కు హామీ ఇచ్చారు. వాషింగ్టన్ నుంచి కీవ్‌కు 2022 నుంచి ఇప్పటి వరకు 62 బిలియన్ డాలర్ల ఆయుధాలు, ఇతర సాయం అందించారు. ఉక్రెయిన్‌కు మరో 500 మిలియన్ డాలర్ల ఆయుధసాయం అందిస్తున్నట్లు కొన్నాళ్ల క్రితం నాటి రక్షణ మంత్రి ఆస్టిన్ ప్రకటించారు. దాదాపు మూడేళ్లుగా జరుగుతున్న ఉక్రెయిన్ యుద్ధానికి ముగింపు పలుకుతానని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ పలు మార్లు పేర్కొన్న విషయం తెలిసిందే. ఇటీవల ఆయన మాట్లాడుతూ యుద్ధం అనేది అసలు మొదలే కాకూడదని.. తాను అధ్యక్షుడిగా ఉంటే ఉక్రెయిన్‌లో సంక్షోభం వచ్చేది కాదని అన్నారు. త్వరలోనే దీనికి ముగింపు పలుకుతానని హామీ ఇచ్చారు. కీవ్‌లో శాంతి ఒప్పందంపై చర్చలకు రష్యా రాకపోతే.. ఆంక్షలు విధిస్తానని హెచ్చరించారు

# ఆ 90 వేల మందిని సరిహద్దులకు పంపుతా.. లేకపోతే తొలగిస్తా: ట్రంప్



ఢిల్లీ: ట్రంప్ పదవి చేపట్టిన నాటి నుంచి ప్రభుత్వ వ్యయాలు తగ్గించే పనిని చురుగ్గా ముందుకు తీసుకెళుతున్నారు. తాజాగా ఆ దేశంలో పన్నులు వసూళు చేసే ఇంటర్నెల్ రెవెన్యూ సర్వీస్‌లో కొత్తగా చేరిన 90,000 మంది ఏజెంట్లను సరిహద్దులకు పంపనున్నట్లు ఆయన ప్రకటించారు. ఈ విషయాన్ని లాస్ వేగాస్‌లో జరిగిన కార్యక్రమంలో ఆయన ప్రసంగించారు. "వారిలో 88,000 మందికి ఉద్యోగాలు ఇవ్వడమో.. లేదా నియమించు కొనేందుకు ప్రయత్నించడమో చేశాము.ఇప్పుడు వారిని తొలగించడమో.. లేదా సరిహద్దులకు పంపడమో చేసేందుకు ప్లాన్ చేస్తున్నాం. వారికి తుపాకులు ఇచ్చి బోర్డర్స్‌కు పంపడమే సరైన పని అనుకొంటాను" అని వ్యాఖ్యానించారు. ట్రంప్ రెండోసారి అధికారం చేపట్టిన కొన్ని గంటల్లోనే ఫెడరల్ ఉద్యోగుల నియామకాలను 90 రోజులపాటు స్తంభింపజేస్తూ ఆదేశాలు జారీ చేశారు. జాతీయ భద్రత, ప్రజారక్షణ విభాగాలకు మాత్రం మినహాయింపు ఇచ్చారు. కానీ, ఇంటర్నల్ రెవెన్యూ సర్వీస్ విభాగం మాత్రం ట్రంప్ కార్యవర్గం, డిపార్ట్‌మెంట్ ఆఫ్ గవర్నమెంట్ ఎఫీషియన్సీ ఆదేశాలు ఇచ్చే వరకు ఆపేయాల్సిందే.మరోవైపు ట్రంప్ సరికొత్త ఎక్స్‌టర్నల్ రెవెన్యూ ఆఫీస్‌ను ప్రారంభిస్తున్నారు. విదేశాల నుంచి పనులు ఇతర మార్గాల్లో వచ్చే ఆదాయాలను అదే వసూలు చేస్తుంది. తాజాగా అమెరికాలో కొత్త ప్రభుత్వం కెనడా, మెక్సికోలపై భారీగా టారిఫ్‌ను విధించనుంది. వీటిని కూడా ఆ కార్యాలయమే చూసుకోనుంది. మరోవైపు అమెరికా ఫెడరల్ ప్రభుత్వానికి చెందిన డైవర్సిటీ, ఇన్‌క్లూజన్ ప్రోగ్రామ్‌లను నిర్వీర్యం చేస్తూ ట్రంప్ ఎగ్జిక్యూటివ్ ఆర్డర్‌పై సంతకం చేశారు. ఈ నేపథ్యంలోనే సిబ్బంది నిర్వహణ కార్యాలయం మెమో విడుదల చేసింది. దాని ప్రకారం.. డైవర్సిటీ, ఈక్విటీ, ఇన్‌క్లూజన్ (డీఈఐ) సిబ్బంది అందరినీ బుధవారం సాయంత్రం 5 గంటల్లోగా (అమెరికా కాలమానం ప్రకారం) వేతనంతో కూడిన సెలవుపై పంపించాలని సంబంధిత ఏజెన్సీలకు ఆదేశాలు అందాయి. ఈ విభాగాలకు చెందిన అన్ని వెబ్ పేజీలను కూడా ఈ గడువులోగా తొలగించాలని ఉత్తర్వుల్లో స్పష్టం చేశారు. అదే సమయంలో డీఈఐ శిక్షణను తక్షణమే ముగించాలని ఆదేశించిన విషయం తెలిసిందే.

# రిపబ్లిక్ డే వేడుకలకు తొలిసారి ఓ ట్రైబల్ కింగ్.. ఆ రాజు ఎవరో తెలుసా..?



ఢిల్లీ: భారత 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. దేశ రాజధాని ఢిల్లీలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము మువ్వన్నెల జెండాను ఎగురవేశారు. ఈ వేడుకలకు ఇండోనేషియా అధ్యక్షుడు ప్రబోవో సుబియాం తో ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ముఖ్య అతిథిగా సుబియాంతోను ఆహ్వానించడంతోపాటు దేశంలోని పలువురిని అతిథులుగా ఆహ్వానించారు. అలా ఆహ్వానాలు అందుకున్న వారిలో ఓ గిరిజన రాజు కూడా ఉన్నారు. ఇంతకూ ఎవరా ట్రైబల్ కింగ్, ఏమిటి ఆయన ప్రత్యేకత తదితర వివరాలు తెలుసుకుందాం..ఆయన పూర్తి పేరు రామన్ రాజమణ్ణన్. కేరళలో మణ్ణన్ తెగకు ఆయన రాజు. ఆదివారం భారత 76వ గణతంత్ర వేడుకలకు హాజరైన అతిథుల్లో ఆయన కూడా ఒకరు. కేంద్రం తరపున షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగలు, వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ మంత్రి ఓఆర్ కేలు ఆయనను వేడుకలకు ఆహ్వానించారు. ఒక గిరిజన రాజును భారత రిపబ్లిక్ డే వేడుకలకు ఆహ్వానించడం ఇదే తొలిసారి కావడం గమనార్హం.రాజమణ్ణన్ కేరళలో ఉన్న ఏకైక గిరిజన రాజు. కేంద్రం ఆహ్వానం మేరకు గత బుధవారం ఆయన తన సతీమణితోకలిసి ఢిల్లీకి చేరుకున్నారు. పర్యటనలో భాగంగా ఆయన ఢిల్లీలోని పలు ప్రాంతాలను సందర్శించనున్నారు. వచ్చే నెల 2న ఆయన కేరళకు తిరిగి వెళ్లనున్నారు. ట్రైబల్ వెల్ఫేర్ డిపార్టుమెంటే ఆయన ప్రయాణ ఖర్చులను భరిస్తున్నదని మంత్రి ఓఆర్ కేలు చెప్పారు.రిపబ్లిక్ డే వేడుకల్లో ఓఆర్ కేలు మణ్ణన్ సామాజిక వర్గానికి చెందిన సంప్రదాయ దుస్తుల్లో హాజరయ్యారు. రాజ మణ్ణన్ మణ్ణన్ సామాజిక వర్గానికి చెందిన 300 కుటుంబాలకు రాజుగా వ్యవహరిస్తున్నాడు. ఇడుక్కి జిల్లాలో అతను నివాసం ఉంటున్నాడు. మణ్ణన్ తెగకు చెందిన వివిధ కార్యక్రమాలు, పండుగల్లో రాజుకు ప్రత్యేక స్థానం ఉంటుంది. రామన్ రాజమణ్ణన్ 2012లో ఆర్యన్ రాజమణ్ణన్ మరణించినప్పటి నుంచి తన తెగను పరిపాలిస్తున్నారు.కానీ, ఒక తెగకు రాజైన రామన్ రాజమణ్ణన్ పెద్దగా ఆడంబరాలకు పోవడం లేదు. ఒక రైతుగా సాదాసీదా జీవనం గడుపుతున్నాడు. అతనికి రాజ భవనంగానీ, రథం గానీ లేవు. తన కుటుంబంతో కలిసి ఒక చిన్న ఇంట్లో ఉంటున్నాడు. స్థానికంగా తెగలో ఆయనకు ప్రత్యేక హక్కులు, విధులు అంటూ ఏమీ ఉండవు. తెగ బయటివారితో తెగకు సంబంధించిన వ్యవహారాలను మాత్రమే ఆయన చూస్తుంటారు. అందుకు నలుగురు ఉపరాజులు, ఒక రాకుమారుడు, 50 మంది సభ్యుల మంత్రిమండలి తోడ్పడుతుంది.

# గణతంత్ర దినోత్సవ పరేడ్‌లో.. ఆకట్టుకున్న యూపీ 'మహా కుంభ్' శకటం



న్యూఢిల్లీ: దేశ రాజధాని ఢిల్లీలో ఆదివారం జరిగిన గణతంత్ర దినోత్సవ పరేడ్‌లో ఉత్తరప్రదేశ్‌కు చెందిన 'మహా కుంభ్' శకటం ఎంతో ఆకట్టుకున్నది. ప్రయోగ్‌రాజ్‌లో కుంభమేళా జరుగుతున్నది. ఈ నేపథ్యంలో కుంబమేళాకు సంబంధించిన శకటాన్ని గణతంత్ర దినోత్సవ పరేడ్‌లో ఆ రాష్ట్రం ప్రదర్శించింది. మహా కుంభ్ విశిష్ఠత, గొప్పతనాన్ని అందులో చాటింది. విరాసత్, వికాస్‌కు మూలమైన సంగమాన్ని ఇది ప్రతిబింబించింది.కాగా, ఈ శకటం ముందు ఏర్పాటు చేసిన 'అమృత కలశం' ఎంతో ఆకట్టుకున్నది. పవిత్ర 'అమృతధార' ప్రవాహాన్ని ఇది సూచించింది. సాధువులు శంఖం ఊదుతూ, త్రివేణి సంగమంలో స్నానం చేస్తూ, ధ్యానంలో నిమగ్నమైన చిత్రాలు శకటం చుట్టూ ఉన్నాయి. గంగా, యమున, సరస్వతి సంగమం వద్ద పవిత్ర జలాల్లో భక్తులు పుణ్యస్నానాలు చేస్తున్న చిత్రాలు, అఖారాలు, అమృత స్నానం కోసం వెళ్తున్న భక్తుల చిత్రాలను కూడా ప్రదర్శించారు.మరోవైపు శకటం వెనుక భాగంలో దేవతలు, రాక్షసులు కలిసి సముద్రాన్ని మథనం చేస్తున్న నమూనాను ఏర్పాటు చేశారు. అలాగే సముద్ర మథనం వల్ల ఉద్భవించిన 14 రత్నాలను కూడా చిత్రీకరించారు. మొత్తంగా మహా కుంభ్ విశిష్ఠత, పౌరాణిక, చారిత్రక, సాంస్కృతిక ప్రాముఖ్యతలను సూచించిన ఉత్తరప్రదేశ్ శకటం ఎంతో ఆకట్టుకున్నది. జనవరి 13న ప్రారంభమైన కుంభమేళా ఫిబ్రవరి 26 వరకు కొనసాగనున్నది.

# 500 మంది ధనవంతులకు.. పది లక్షల కోట్ల రుణాలను బీజేపీ మాఫీ చేసింది: అరవింద్ కేజ్రీవాల్




న్యూఢిల్లీ: దేశ రాజధాని ఢిల్లీలో అధికారంలో ఉన్న ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) జాతీయ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ బీజేపీపై మండిపడ్డారు. కేంద్రంలో అధికారంలో ఉన్న ఆ పార్టీ ఐదేళ్లలో సుమారు 400 నుంచి 500 మంది ధనవంతులైన స్నేహితులకు పది లక్షల కోట్ల రుణాలను మాఫీ చేసిందని ఆరోపించారు. ఈ నేపథ్యంలో ఏ మోడల్‌ను ఎంచుకుంటారో అన్నది ఢిల్లీ ప్రజలు నిర్ణయించుకోవాలని కోరారు. 'ఢిల్లీ ప్రజలకు రెండు నమూనాలు ఉన్నాయి. మొదటిది కేజ్రీవాల్ మోడల్. ఇక్కడ ప్రజల డబ్బును ప్రజల కోసం ఖర్చు చేస్తారు. రెండవది బీజేపీ మోడల్. ఇక్కడ ప్రజల డబ్బు ధనవంతులైన వారి స్నేహితుల జేబుల్లోకి వెళ్తుంది. ఇప్పుడు ప్రజలు ఏ నమూనాను ఎంచుకోవాలో నిర్ణయించుకోవాలి' అని అన్నారు.కాగా, ఆప్ నేతృత్వంలోని ప్రభుత్వంలో ఢిల్లీ ప్రజలు నెలకు రూ.25,000 వరకు ప్రయోజనాలను పొందుతున్నారని అరవింద్ కేజ్రీవాల్ తెలిపారు. అయితే బీజేపీ అధికారంలోకి వస్తే వారి నమూనాకు విరుద్ధం కాబట్టి అన్ని సంక్షేమ పథకాలను నిలిపివేస్తారని అన్నారు.మరోవైపు ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ఫిబ్రవరి 5న పోలింగ్ జరుగనున్నది. ఫిబ్రవరి 8న కౌంటింగ్ నిర్వహించి ఫలితాలు ప్రకటిస్తారు.

# రాష్ట్రస్థాయి కమిటీలన్నీ రద్దు చేసిన బిజూ జనతాదళ్..



ఒడిశా: ఒడిశా మాజీ ముఖ్యమంత్రి నవీన్ పట్నాయక్ నేతృత్వంలోని బిజూ జనతాదళ్ పార్టీ రాష్ట్రస్థాయి కమిటీలన్నింటిని రద్దు చేసింది. పార్టీ సంస్థాగత ఎన్నికలకు కొన్ని రోజుల ముందు బీజేడీ ఈ చర్యకు పూనుకుంది. త్వరలో బీజేడీ సంస్థాగత ఎన్నికలు జరగనున్నాయి. ఇందుకోసం ఇప్పటికే ఎన్నికల రిటర్నింగ్ అధికారిగా పార్టీ సీనియర్ నాయకుడు, ఎమ్మెల్యే ప్రతాప్ కేసరి దేవ్‌ను నియమించింది. బీజేడీ ఆయనను ఎన్నికల రిటర్నింగ్ అధికారిగా నియమించడం ఇది వరుసగా మూడోసారి.కాగా, తనకు వరుసగా మూడోసారి ఎన్నికల రిటర్నింగ్ అధికారిగా బాధ్యతలు అప్పగించిన నవీన్ పట్నాయక్‌కు ప్రతాప్ కేసరి దేవ్ కృతజ్ఞతలు తెలిపారు. మొత్తం నాలుగు దశల్లో ఎన్నికలు నిర్వహించనున్నట్లు చెప్పారు. మొదటి దశలో క్షేత్రస్థాయిలో, రెండో దశలో బ్లాక్ స్థాయిలో, మూడో దశలో జిల్లా స్థాయిలో, ఆఖరుగా రాష్ట్రస్థాయిలో పోలింగ్ జరుగుతుందని చెప్పారు.మొత్తం ఎన్నికల ప్రక్రియ ముగియడానికి మూడు నెలల సమయం పడుతుందని ప్రతాప్ కేసరి దేవ్ చెప్పారు. పార్టీ సంస్థాగత ఎన్నికల నేపథ్యంలో ప్రస్తుతం బీజేడీ రద్దు చేసిన రాష్ట్రస్థాయి కమిటీల్లో బిజూ మహిళా జనతాదళ్, బిజూ యువ జనతాదళ్, బిజూ ఛాత్ర జనతాదళ్, బిజూ శ్రామిక సాముఖ్య, లీగల్ సెల్, అప్రవాసీ సెల్ ఉన్నాయి. ఈ మేరకు బిజూ జనతాదళ్ పార్టీ అధ్యక్షుడి పేరుతో ఆదివారం ఒక ప్రకటన విడుదలైంది.

# తిరుమల, తిరుపతి అభివృద్ధికి విజన్- 2047 : టీటీడీ ఈవో

విశ్వంభర, తిరుమల : తిరుమల ,తిరుపతి అభివృద్ధికి విజన్-2047ను తయారు చేశామని టీటీడీ ఈవో శ్యామలరావు అన్నారు. అలిపిరి బేస్ క్యాంప్, బహుళస్థాయి పార్కింగ్, స్మార్ట్ పార్కింగ్, నూతన లింక్ రోడ్డు ల నిర్మాణం, సబ్ వేల నిర్మాణం, రామ్ భగీచ, బాలాజీ బస్టాండ్, పాత సత్రాలను పునర్నిర్మాణం చేపట్టేందుకు చర్యలు తీసుకుంటున్నామని వెల్లడించారు.గణతంత్ర దినోత్సవం సందర్భంగా తిరుపతిలోని టీటీడీ పరిపాలనా భవనంలో ఆదివారం జాతీయ పతాకాన్ని ఎగురువేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. తిరుమలలో ట్రాఫిక్ నియంత్రణ, అవసరమైన పార్కింగ్, మౌలిక సదుపాయాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెడుతున్నామని వివరించారు. భారతదేశానికి స్వాతంత్ర్యం తీసుకొచ్చేందుకు జాతీయ నాయకులు అకుంఠిత దీక్షతో ఎన్నోత్యాగాలు చేశారని, అలాంటి వారిని టీటీడీ ఉద్యోగులు స్ఫూర్తిగా తీసుకుని భక్తులకు మెరుగైన సేవలు అందించాలని సూచించారు.టీటీడీ నిర్వహ ణలోని అన్ని ఆలయాలలో జీయంగార్లు, ఇతర ప్రముఖ ఆగమశాస్త్ర నిపుణుల సలహాల మేరకు నిత్య కైంకర్యాలను ఆగమోక్తంగా నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. ఇటీవల జరిగిన బ్రహ్మోత్సవాలు, వైకుంఠ ఏకాదశి ఉత్సవాలను వైభవంగా నిర్వహించామని తెలిపారు. ఫిబ్రవరి 4న రథసప్తమికి విస్తృతంగా ఏర్పాట్లు చేస్తున్నామన్నారు.హిందు ధర్మ ప్రచారంలో భాగంగా ఉత్తర ప్రదేశ్ రాష్ట్రంలోని ప్రయాగ రాజ్ వద్ద ఈ నెల 13 నుంచి ఫిబ్రవరి 26వ తేది వరకు నిర్వహిస్తున్న ప్రతిష్టాత్మక కుంభమేళాలో శ్రీవారి నమూనా ఆలయాన్ని ఏర్పాటు చేశామని తెలిపారు.శ్రీవారి లడ్డూ ప్రసాదాలు, అన్నప్రసాదాలలో వినియోగించే నెయ్యి నాణ్యతను పూర్తి స్థాయిలో గుర్తించేలా అత్యాధునిక



పరికరాలతో ల్యాబ్‌ను త్వరలో ప్రారంభి స్తున్నామని, ఇందుకోసం రూ.70 లక్షల విలువైన రెండుయంత్రాలను నేషనల్ డైరీ డెవలప్‌మెంట్ బోర్డు విరాళంగా అందించిందని వెల్లడించారు.

## నదిలో స్నానానికి వెళ్లి ఇద్దరు యువకులు మృతి

విశ్వంభర, అమరావతి : స్నానానికి వెళ్లి ఇద్దరు మృతి చెందిన ఘటన ఏపీలో చోటు చేసుకుంది. శ్రీకాకుళం జిల్లా గార మండలం కళింగపట్నం వంశధార నదిలో స్నేహితులు స్నానానికి వెళ్లారు. వీరిలో కృష్ణచైతన్య(22) , దేవిప్రసాద్ (23) అనే ఇద్దరు యువకులు ఈత రాక నీటిలో మునిగిపోయారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని ఈతగాళ్ల సహాయంతో నదిలో గాలింపు చర్యలు చేపట్టారు. ఈ గాలింపుతో మృతదేహాలు లభ్యమయ్యాయి. మృతదేహాలను జీజీహెచ్‌కు తరలించారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు వివరించారు.

## బీజేపీ అధికారంలో ఉంటే రిజర్వేషన్లను ఎత్తివేస్తుంది.. వైఎస్ షర్మిల సంచలన వ్యాఖ్యలు

విశ్వంభర, అమరావతి: బీజేపీకి ఇవ్వాళ రాజ్యాంగం అంటే గౌరవం లేదని ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల విమర్శించారు. స్వాతంత్ర్య సమరయోధులను సైతం బీజేపీ అవమానిస్తోందని.. అంబేద్కర్‌ను హేళన చేస్తున్నారని అన్నారు. మహాత్మ గాంధీని విలన్‌గా చూపిస్తున్నారని మండిపడ్డారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా విజయవాడ ఆంధ్రరత్న భవన్‌లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో జాతీయ జెండాను వైఎస్ షర్మిల ఎగురవేశారు. ఈ సందర్భంగా వైఎస్ షర్మిల మాట్లాడుతూ.. ఏడు దశాబ్దాల క్రితం ఇదే రోజు మన రాజ్యాంగం అమల్లోకి వచ్చిందని అన్నారు. మన దేశం ఒక స్వయం పరిపాలిత దేశంగా మారిందని తెలిపారు.



మన దేశం విభిన్న సంస్కృతితో కూడిన నిలయమని.. భిన్నత్వంలో ఏకత్వం మన నినాదమని అన్నారు. మనకున్న ఈ హక్కులు డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం కల్పించినవే అని గుర్తుచేశారు.గాంధీని చంపిన గాడ్సేకి గుడులు కడుతున్నారని.. మతం,కులం పేరుతో కలహాలు రేపుతున్నారని బీజేపీపై షర్మిల మండిపడ్డారు. దేశ సంపదను మోదీ తన దోస్తులకు దోచిపెడుతున్నారని విమర్శించారు. ప్రభుత్వ సంస్థలను గుప్పిట్లో పెట్టుకొని దుర్వినియోగం చేస్తున్నారని అన్నారు. పార్లమెంట్ వేదికగా అంబేద్కర్ ను అవమానిస్తే టీడీపీ, వైసీపీలు బీజేపీతో జత కట్టి అన్యాయానికి వత్తాసు పలుకుతున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. విభజన హామీలపై మోసం చేసినా పోటీ పడి పొత్తులు పెట్టుకుంటున్నాయని విమర్శించారు. చంద్రబాబుది తెరముందు పొత్తు..

**జగన్‌ది తెరవెనుక పొత్తు అని ఎద్దేవా చేశారు.**

జగన్ బీజేపీకి గులాంగిరీ చేశారని వైఎస్ షర్మిల అన్నారు. వైఎస్ఆర్ ఆశయాలను తుంగలో తొక్కారని మండిపడ్డారు. వైసీపీకి దళితులు ఓట్లు వేసి గెలిపిస్తే వారి పట్ల కృతజ్ఞత భావం లేదని.. దళితులను అవమానిస్తుంటే కనీసం చిన్న ఖండన కూడా లేదని విమర్శించారు. అంబేద్కర్ విగ్రహాలు పెడితే గౌరవం ఉన్నట్లు కాదని.. అంబేద్కర్ కి అవమానం జరిగితే వైసీపీ ఎమ్మెల్యేలు, ఎంపీలు ఒక్క మాట కూడా మాట్లాడలేదని అన్నారు. బీజేపీతో ప్రమాదం పొంచి ఉందని ఆందోళన వ్యక్తంచేశారు. బీజేపీ అధికారంలో ఉంటే రాజ్యాంగాన్ని మార్చుతుందని.. రిజర్వేషన్లు ఎత్తేస్తుందని.. మతాల మధ్య, కులాల మధ్య చిచ్చు పెడుతుందని ఆరోపించారు. ఈ దేశానికి మేలు చేసేది కాంగ్రెస్ పార్టీ మాత్రమే అని స్పష్టం చేశారు.

## వైసీపీలో ఉండలేకే విజయసాయి బయటకు వచ్చారు: ఆదినారాయణరెడ్డి



విశ్వంభర, కడప: వైసీపీలో ఉండలేక అనేకమంది ఇబ్బంది పడుతున్నారని బీజేపీ నేత ఆదినారాయణరెడ్డి అన్నారు. ఆ పార్టీలో ఉండలేకే విజయసాయి రెడ్డి బయటకు వచ్చారని చెప్పారు. వైకాపా నుంచి బయటకు వచ్చిన ఆయనను అభినందిస్తున్నట్లు తెలిపారు. కడపలో ఆదినారాయణరెడ్డి మీడియాతో మాట్లాడా రు."జగన్ ఇష్టం వచ్చినట్లు అప్పులు చేశారు.. తప్పులు చేశారు. వివేకాకు గుండెపోటు అని ఎవరో చెబితేనే తెలిసిందని విజయ సాయి చెప్పారు. వివేకా విషయంలో విజయ సాయి నిన్న నిజం చెప్పారు. చిన్నాన్నను నరికి చంపితే గుండెపోటు అని ప్రచారం చేశారు. వైకాపాలో ఉండలేక అనేకమంది ఇబ్బంది పడుతున్నారు. జగన్‌లాంటి నేతలను వదిలించుకోవాలని ప్రజలను కోరుతున్నా. రాజకీయాల్లోకి నేరగాళ్లను రానీయవద్దు.. ప్రజలు జాగ్రత్తగా ఉండాలి. వికసిత్ భారత్, స్వర్ణాంధ్ర దిశగా మనం అడుగులు వేయాలి. రాష్ట్రానికి కేంద్రం అనేక రకాలుగా సాయం చేస్తోంది" అని తెలిపారు.

## సినీ, రాజకీయ రంగాల్లో బాలకృష్ణ తనదైన ముద్ర వేశారు: కిషన్‌రెడ్డి



విశ్వంభర, హైదరాబాద్: సినిమా, రాజకీయ రంగాల్లో బాలకృష్ణ తనదైన ముద్ర వేశారని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. ప్రముఖ సినీనటుడు, హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ పద్మభూషణ్ పురస్కారానికి ఎంపికైన సందర్భంగా ఆయన నివాసానికి వెళ్లి బాలకృష్ణను కిషన్‌రెడ్డి అభినందించారు. 15 ఏళ్లుగా బసవతారకం క్యాన్సర్ ఆసుపత్రి ఛైర్మన్‌గా వేలాది మందికి వైద్య సేవలందించారని కొనియాడారు. అనేక రంగాల్లో విశేష సేవలందించిన బాలకృష్ణకు పద్మ భూషణ్ ప్రకటించినందుకు భారత ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.

### పద్మభూషణ్.. ఒక బిరుదుగా కంటే బాధ్యతగా భావిస్తున్నా.: బాలకృష్ణ

పద్మభూషణ్ అవార్డు రావడం పట్ల చాలా సంతోషంగా ఉందని ఈ సందర్భంగా బాలకృష్ణ అన్నారు."అనేక సందేశాత్మక సినిమాలు చేశాను. క్యాన్సర్ ఆసుపత్రి ద్వారా వేలాది మందికి వైద్యం అందించాం. మూడు సార్లు ఎమ్మెల్యేగా గెలిచా. నా సేవల్ని గుర్తించి ఈ అవార్డు ఇచ్చిన కేంద్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు. నా వెనుక ఎంతో మంది బలం, బలగం, అభిమానగణం ఉన్నారు. హిందూపురం ప్రజానీకానికి ధన్యవాదాలు. ఎన్టీఆర్ తనయుడిగా పుట్టడం నా అదృష్టం. ఎన్టీఆర్ నాకు తండ్రి మాత్రమే కాదు.. నా గురువు కూడా. ఈ అవార్డు నాలో మరింత స్ఫూర్తిని నింపుతుందని భావిస్తున్నా. ఎన్టీఆర్‌కు భారతరత్న ఇవ్వాలని కిషన్ రెడ్డికి నా విన్నపం. ఇది నా ఒక్కడి కోరిక కాదు.. తెలుగు ప్రజల కోరిక. పద్మభూషణ్‌ను ఒక బిరుదుగా కంటే బాధ్యతగానే భావిస్తున్నా. ఏమీ ఆశించకుండా నిస్వార్థంగా పనిచేస్తున్నాం. నా అభిమానులు కూడా నా నుంచి ఏమీ ఆశించరు. నేను చేసే సినిమాలు, మంచి పనులే వారు ఆశిస్తారు. చేస్తున్న మంచి పనులు మరింత కొనసాగించేలా ఈ అవార్డు ప్రోత్సాహకరంగా ఉంటుంది" అని బాలకృష్ణ అన్నారు.

## గ్రామ, సచివాలయ ఉద్యోగులకు ఏపీ సర్కార్ షాక్

విశ్వంభర, అమరావతి : ఏపీ గ్రామ, సచివాలయాల్లో పనిచేస్తున్న ఉద్యోగులకు కూటమి ప్రభుత్వం షాక్ ఇచ్చింది. సచివాలయాలను కేటగిరులుగా విభజించి , ప్రస్తుతమున్న ఉద్యోగులను తగ్గిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. సచివాలయాలను ఏ,బీ,సీ కేటగిరిగా విభజించింది. ఏ కేటగిరి సచివాలయల్లో ఉన్న సిబ్బందిని ఆరుకు, బీ కేటగిరిలో ఉన్న సచివాలయాలకు ఏడుకు , సీ కేటగిరిలో ఉన్న సచివాలయం ఎనిమిది మంది మాత్రమే ఉద్యోగులను ఉండాలని ఉత్తర్వులు జారీ చేసింది.గత కేబినెట్ సమావేశంలో తీసుకున్న నిర్ణయం మేరకు ఉద్యోగుల కుదింపు చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు . గ్రామ, వార్డు సచివాలయాల్లో రియల్ టైమ్ గవర్నెన్స్ (ఆర్టీజీఎస్) ఏర్పాటుకు ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన జరిగిన కేబినెట్ భేటీలో పచ్చజెండా ఊపారు. కనీసం 2500 మందికి ఒక సచివాలయం ఉండేలా ఏపీ ప్రభుత్వం చర్యలు తీసుకుంది.గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగులను మూడు విభాగాలుగా విభజించాలని ప్రభుత్వం నిర్ణయించగా వారిని మల్టీపర్పస్ ఫంక్షనరీస్, టెక్నికల్ ఫంక్షనరీస్, యాస్పిరేషనల్ సెక్రటరీలుగా విభజిస్తున్నట్లు ఉత్వర్వులో పేర్కొన్నారు. ఉద్యోగుల సంఖ్యను తగ్గించడం పట్ల ఉద్యోగ సంఘాలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి. ప్రభుత్వ నిర్ణయం వల్ల దాదాపు 40 వేల ఉద్యోగాలు తగ్గుతాయని ఆందోళన వ్యక్తం చేశాయి.

## ఏపీ రాజ్‌భవన్‌లో ఆహ్లాదకరంగా 'ఎట్ హోం'.. హాజరైన చంద్రబాబు, పవన్



విశ్వంభర, విజయవాడ: గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఆదివారం సాయంత్రం విజయవాడలోని ఏపీ రాజ్‌భవన్‌లో 'ఎట్ హోం' కార్యక్రమం ఆహ్లాదకర వాతావరణంలో జరిగింది. గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ తేనీటి విందు ఇచ్చారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, ఆయన సతీమణి భువనేశ్వరి సహా పలువురు ప్రముఖులు హాజరయ్యారు. రాష్ట్ర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్‌సింగ్ ఠాకూర్, హైకోర్టు న్యాయమూర్తులు, ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, మంత్రులు నారా లోకేశ్, నారాయణ, పయ్యావుల కేశవ్, అచ్చెన్నాయుడు, పార్థసారథి, నాదెండ్ల మనోహర్, సత్యకుమార్, సవిత, డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, సీఎస్, డీజీపీ, ఇతర సీనియర్ అధికారులు, వివిధ రాజకీయ పార్టీల ముఖ్య నేతలు కార్యక్రమానికి హాజరయ్యారు.

## రిపబ్లిక్‌డే పరేడ్‌లో ఆకట్టుకున్న ఏపీ ఏటికొప్పాక బొమ్మల శకటం



ఢిల్లీ: ఢిల్లీలోని కర్తవ్యపథ్‌లో గణతంత్ర వేడుకలు ఘనంగా జరుగుతున్నాయి. ఈ సందర్భంగా ప్రదర్శించిన వివిధ రాష్ట్రాల శకటాలు ఆకట్టుకున్నాయి. ఆంధ్రప్రదేశ్ ఏటికొప్పాక బొమ్మల శకటం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఏటికొప్పాక బొమ్మలు.. ఆంధ్రప్రదేశ్ కీర్తి కిరీటంలో ఓ కలికితురాయి వంటివి. మామూలు కర్రతో తయారు చేసే ఈ బొమ్మలు.. దేశవిదేశాల్లోనూ ఏపీ సృజనాత్మకతను సగర్వంగా చాటి చెబుతున్నాయి. ఎటు చూసినా నునుపుగా ఉండే ఈ కళాఖండాలు ఎన్నో ఏళ్లుగా చిన్నారుల చేతుల్లో ఆటవస్తువుల్లా మారి మురిసిపోతున్నాయి. చివరికి దేశ ప్రధాని మోదీని సైతం మైమరిపించాయి. ఇంతటి ఘన చరిత్ర కలిగిన ఈ బొమ్మలు గణతంత్ర దినోత్సవం నాడు శకటం రూపంలో దర్శనమిచ్చి ఆకట్టుకున్నాయి.

## వికసిత్ భారత్, స్వర్ణాంధ్ర విజన్ సాధనకు రాజ్యాంగ స్ఫూర్తితో కృషి : చంద్రబాబు



విశ్వంభర, అమరావతి: ఏపీలో కూటమి ప్రభుత్వం వికసిత్ భారత్ , స్వర్ణాంధ్ర విజన్ సాధనకు రాజ్యాంగ స్ఫూర్తితో కృషి చేస్తుందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. 76వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఉండవల్లిలోని తన నివాసంలో జాతీయ జెండా ఎగురవేశారు. ఈ సందర్భంగా దేశ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. మహనీయుల త్యాగాలను మరోసారి స్మరించుకుందామని సీఎం అన్నారు.శాసనసభలో స్పీకర్ అయ్యన్నపాత్రుడు ఆవిష్కరించి మాట్లాడారు. జాతీయ సమైక్యత, సమగ్రత, సోదరభావం అనే మూలాల మీద ఏర్పడిన భారత రాజ్యాంగం అమల్లోకి వచ్చి నేటికి 76 సంవత్సరాలైనా సందర్భంగా ప్రజలందరికీ గణతంత్ర దినోత్సవం శుభాకాంక్షలు తెలిపారు. ఏపీ సచివాలయంలో సీఎస్ విజయానంద్ జాతీయ జెండాను ఎగురవేశారు.గణతంత్ర దినోత్సవం వేడుకలను భిన్నత్వంలో ఏకత్వంలా ఘనంగా జరుపుకుందామని వైసీపీ అధ్యక్షుడు, మాజీ సీఎం వైఎస్ జగన్‌ట్విటర్‌లో పేర్కొన్నారు. భారత రాజ్యాంగాన్ని మరింత బలోపేతం చేయడానికి కలిసికట్టుగా ఉందామని అన్నారు.

## సీఐడీ కస్టడీలో నాపై దాడి చేసిన వారిని గుర్తించా: రఘురామ



విశ్వంభర, గుంటూరు: సీఐడీ కస్టడీలో ఉన్న సమయంలో తనపై దాడి చేసిన వారిని గుర్తించానని ఏపీ డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజు వెల్లడించారు. వైకాపా ప్రభుత్వ హయాంలో ఎంపీగా ఉన్న ఆయన్ని అప్పట్లో సీఐడీ అధికారులు అరెస్టు చేసిన సంగతి తెలిసిందే. సీఐడీ కస్టడీలో ఆయన్ని చిత్రహింసలకు గురిచేసి, అంతమొందించేందుకు యత్నించినట్లు కేసు నమోదైంది. దీనికి సంబంధించి ఆదివారం నిందితుడి గుర్తింపు పరేడ్ ప్రక్రియ నిర్వహించారు. జిల్లా జడ్జి సమక్షంలో నిందితుడిని గుర్తించే పరేడ్ ప్రక్రియలో రఘురామ పాల్గొన్నారు. ఈ కేసులో తులసి బాబు నిందితుడిగా ఉన్నారు. పరేడ్ అనంతరం రఘురామ మీడియాతో మాట్లాడారు. న్యాయస్థానం సమన్లతో కోర్టుకు వచ్చినట్లు చెప్పారు. "నా గుండెలపై కూర్చొని కొట్టిన వ్యక్తిని స్పష్టంగా గుర్తించా. తులసిబాబుకు కొందరు మద్దతివ్వడం అందరికీ తెలుసు. అతడికి, తెదేపాకు సంబంధం లేదని గుడివాడ వాసులు చెప్పారు. తులసిబాబు.. ఎస్పీ వద్దకు నేరుగా వెళ్లగల వ్యక్తి. మరోవైపు ఈ కేసులో కీలక నిందితురాలిగా ఉన్న గుంటూరు జీజీహెచ్ పూర్వ సూపరింటెండెంట్ డాక్టర్ ప్రభావతి కోసం పోలీసులు గాలిస్తున్నారు. ప్రభావతి కూడా అప్పటి ఏఎస్పీ విజయ్‌పాల్‌లా పెద్ద లాయర్లను పెట్టుకోవచ్చు. వారికి సుప్రీం కోర్టులోనూ బెయిల్ రాదని అనుకుంటున్నా. ఈ కేసులో అప్పటి కలెక్టర్ వివేక్ యాదవ్‌నూ ప్రశ్నించాలి. ఏ1, ఏ2ను విచారణకు పిలవకపోవడం ఆశ్చర్యంగా ఉంది" అని రఘురామ పేర్కొన్నారు.

## ఆ దుష్ప్రచారాన్ని పట్టించుకోవాల్సిన అవసరంలేదు: మంత్రి నాదెండ్ల



విశ్వంభర, అమరావతి: సామాజిక మాధ్యమాల్లో జనసేనపార్టీ, కూటమి ప్రభుత్వంపై కొందరు చేసే దుష్ప్రచారాన్ని పార్టీ నాయకులు పట్టించుకోవాల్సిన అవసరం లేదని మంత్రి నాదెండ్ల మనోహర్ స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వాన్ని మరింత బలోపేతం చేసేందుకు ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ కృషి చేస్తున్నారని, దీనిని పార్టీ నేతలు అర్థం చేసుకోవాలని సూచించారు.ఉమ్మడి గుంటూరు, ప్రకాశం, రాయలసీమ జిల్లాల్లో ఇటీవల ప్రమాదాల్లో చనిపోయిన 22 మంది జనసేన కార్యకర్తల కుటుంబాలకు రూ.5లక్షల చొప్పున నాదెండ్ల మనోహర్ చెక్కులు పంపిణీ చేశారు. ప్రజల కోసం, పార్టీ బలోపేతం కోసం పనిచేస్తే పదవులు అవే వస్తాయని నాదెండ్ల మనోహర్ చెప్పారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంపై పార్టీ నేతలు

# నాకు పద్మభూషణ్.. ఓ కలగా ఉంది: శ్రీజేష్



**ముంబయి:** పీఆర్ శ్రీజేష్.. సుమారు రెండు దశాబ్దాల పాటు భారత హాకీ గోల్‌పోస్టుకు కంచుకోటగా ఉండి జట్టుకు ఎన్నో విజయాలు అందించాడు. ఇటీవల అతడికి కేంద్రప్రభుత్వం పద్మభూషణ్ ప్రకటించిన సంగతి తెలిసిందే. దీనిపై శ్రీజేష్ స్పందించాడు. ''క్రీడా మంత్రిత్వ శాఖ నుంచి నాకు ఫోన్ కాల్ వచ్చినప్పుడు నేను నమ్మలేకపోయా. పద్మభూషణ్ ప్రకటించినట్లు తెలిపింది. తొలుత ఈ విషయాన్ని నా తల్లి-దండ్రులు, భార్య, మాజీ కోచ్‌కు తెలియజేశా. నిజంగా వారి తోడ్పాటు లేకుంటే ఈ విజయాలను సాధించలేకపోయేవాడిని. రెండు దశాబ్దాల పాటు నేను హాకీ ఆడాడు. రిటైర్మెంట్ తర్వాత కూడా నా దేశం నన్ను సత్కరిస్తోంది. నేను చేసిన దాని కంటే ఎక్కువే ఇచ్చింది. అందుకు ధన్యవాదాలు'' అని ప్రముఖ జాతీయ మీడియా సంస్థ పీటీఐకి ఇచ్చిన ఇంటర్వ్యూలో శ్రీజేష్ పేర్కొన్నాడు.

**ఇదంతా నా అదృష్టం..**

''పద్మభూషణ్ ప్రకటించడం నాకింకా కలలా ఉంది. హాకీ దిగ్గజం ధ్యాన్ చంద్ తర్వాత ఈ అవార్డును పొందుతుండడం నిజంగా నా అదృష్టంగా భావిస్తున్నా'' అని ఆనందం వ్యక్తం చేశాడు. కాగా.. ప్రపంచ హాకీ చరిత్రలో దిగ్గజ గోల్‌కీపర్లలో ఒకరిగా పేరు తెచ్చుకున్నాడు పీఆర్ శ్రీజేష్. కేరళకు చెందిన ఇతడు.. తాజాగా దేశ మూడో అత్యున్నత పౌర పురస్కారమైన పద్మభూషణ్‌కు ఎంపికయ్యాడు. శ్రీజేష్ భారత్ తరఫున మొత్తం 336 మ్యాచ్‌లాడాడు. జట్టుకు కెప్టెన్‌గానూ పనిచేశాడు. 2020, 2024 ఒలింపిక్స్‌లో పురుషుల జట్టు కాంస్యాలు నెగ్గడంలో కీలక పాత్ర పోషించాడు. ఆసియా క్రీడల్లోనూ రెండు స్వర్ణాలు (2014, 2022) అతని ఖాతాలో ఉన్నాయి. 2020-21, 2022, 2024లో ప్రపంచ మేటి గోల్‌కీపర్‌గా నిలిచాడు. 2015లో అర్జున, 2017లో పద్మశ్రీ పురస్కారాలు సొంతం చేసుకున్నాడు. గతేడాది పారిస్ ఒలింపిక్స్ తర్వాత ఆటకు వీడ్కోలు పలికిన అతను.. జూనియర్ జట్టుకు కోచ్‌గా బాధ్యతలు నిర్వర్తిస్తున్నాడు.

# టీ20 క్రికెట్‌లో నయా రికార్డ్.. 20 ఓవర్లు స్పిన్నర్లతోనే

**చెన్నై:** టీ20 క్రికెట్‌లో అరుదైన సంఘటన చోటు చేసుకుంది. ఓ మ్యాచ్‌లో మొత్తం 20 ఓవర్లు స్పిన్నర్లతోనే బౌలింగ్ చేయించారు. సౌతాఫ్రికా టీ20 లీగ్‌లో శనివారం ప్రిటోరియా క్యాపిటల్స్‌తో జరిగిన మ్యాచ్‌లో పార్ల్ రాయల్స్ జట్టు 20 ఓవర్లు స్పిన్నర్లతోనే బౌలింగ్ చేయించింది. దీంతో ఫ్రాంఛైజీ క్రికెట్‌లో ఈ ఘనత సాధించిన తొలి జట్టుగా పార్ల్ రాయల్స్ రికార్డు సృష్టించింది. న్కాబా పీటర్ తప్ప మిగిలిన నలుగురు స్పిన్నర్లు ముజీబుర్ రెహ్మాన్ 2, జార్న్ ఫోర్టుయిన్ 2, జో రూట్ 2, దునిత్ వెల్లలాగే ఒక వికెట్ తీశారు. పార్ట్ టైం స్పిన్నర్ జో రూట్ నాలుగు ఓవర్ల కోటా పూర్తి చేయడం విశేషం. ఇక మ్యాచ్ విషయానికొస్తే.. తొలుత బ్యాటింగ్ చేసిన పార్ల్ రాయల్స్ 20 ఓవర్లలో నాలుగు వికెట్ల నష్టానికి 140 పరుగులు చేసింది. జో రూట్ (78; 56 బంతుల్లో 8 ఫోర్లు, 2 సిక్సులు) అదరగొట్టాడు. డేవిడ్ మిల్లర్ (29), దునిత్ వెల్లలాగే (15) పరుగులు చేశారు. అనంతరం లక్ష్యఛేదనకు దిగిన ప్రిటోరియా క్యాపిటల్స్.. ప్రత్యర్థి స్పిన్ బౌలింగ్ ధాటికి 129/7కే పరిమితమైంది. ఆ జట్టులో విల్ జాక్స్ (56; 53 బంతుల్లో 2 ఫోర్లు, 2 సిక్సులు), కైల్ వెరినే (30; 33 బంతుల్లో) మాత్రమే రాణించారు. దీంతో పార్ల్ రాయల్స్ 11 పరుగుల తేడాతో గెలిచి ప్లేఆఫ్స్‌కు దూసుకెళ్లింది. పార్ల్ రాయల్స్ జట్టుకు భారత మాజీ క్రికెటర్ దినేశ్ కార్తీక్ ప్రాతినిధ్యం వహిస్తున్న సంగతి తెలిసిందే.









# ఐసీసీ ఓ ఈవెంట్ మేనేజ్‌మెంట్ కంపెనీ.. ఇయాన్ చాపెల్ వ్యాఖ్యలు!

**లండన్:** అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్‌ను ఓ ఈవెంట్ మేనేజ్‌మెంట్ కంపెనీగా ఆస్ట్రేలియా మాజీ కెప్టెన్ ఇయాన్ చాపెల్ అభివర్ణించారు. ఆర్థికంగా బలంగా ఉన్న బోర్డులే తమ సొంత కార్యక్రమాలను సిద్ధం చేసుకుంటున్నాయని.. ఇది టెస్ట్ క్రికెట్ ప్రయోజనాలకు హాని కలిగిస్తుందని ఆరోపించారు. టెస్ట్ క్రికెట్ కోసం టైర్ టూ సిస్టమ్‌ను ఇప్పటికే అమలు చేయాల్సిందన్నారు. ఈఎస్‌పీఎన్‌కు కాలమ్స్ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. ఇందులో సంక్లిష్టమైన సమస్య ఉందని.. ఐసీసీ క్రికెట్‌ను నడపలేదని.. మనసు మారకపోతే ఆర్థికంగా బలమైన దేశాలు సెల్ఫ్-సర్వీస్ షెడ్యూల్‌ను రూపొందించడంలో ప్రముఖ పాత్రను కలిగి ఉంటాయన్నారు. అయితే, క్రికెట్‌లో భారత ప్రభావం, సహకారం అసమానంగా ఉందని చాపెల్ పేర్కొన్నారు. ప్రధాన సమస్య ఆర్థిక విభజేనని.. భారత్, ఆస్ట్రేలియా, ఇంగ్లాండ్ ధనిక దేశాలని.. క్రికెట్ సంస్థలకు పంచిన డబ్బులో ఎక్కువ వాటాను కలిగి ఉన్నాయన్నారు. టెస్ట్ క్రికెట్‌ను రెండు విభాగాలుగా విభజించి.. భారత్, ఆస్ట్రేలియా, ఇంగ్లాండ్ వంటి పెద్ద జట్లు ఎక్కువ ప్రాధాన్యమున్న మ్యాచులు ఆడేలా చేయాలనే ప్రతిపాదన జరుగుతుందని.. ఏదేమైనా ఈ వ్యవస్థ చిన్న జట్లకు తీవ్ర నష్టాన్ని కలిగిస్తాయన్నారు. ఫలితంగా చిన్న జట్లకు టెస్టులు తక్కువగా ఆడే అవకాశం ఉందని.. ఇది ఆటకు ప్రమాదం కలిగిస్తుందన్నారు. అలాగే, పలు ప్రమాణాలతో పదోన్నతి, బహిష్కరణ వ్యవస్థలు సైతం అమలు చేయాలన్నారు. వాస్తవానికి పరిమిత సంఖ్యలోనే జట్లు ఐదు రోజుల పాటు పోటీపడే సామర్థ్యం కలిగి ఉన్నాయన్నారు. అఫ్గానిస్తాన్, ఐర్లాండ్ అన్ని అవసరాలను తీర్చనందున టెస్ట్ క్రికెట్‌ను నిర్వహించకూడదని చాపెల్ అన్నారు. ప్రమోషన్, బహిష్కరణతో కూడిన వ్యవస్థ సాధ్యమే, కానీ జట్టు టెస్ట్ హోదా పొందాలంటే కొన్ని ప్రమాణాలు అవసరమన్నారు. ఆయా జట్లకు ఫస్ట్ క్లాస్ టోర్నమెంట్స్ ఉన్నాయా? ఐదు రోజుల మ్యాచులను నిర్వహించేందుకు మైదానాలు ఉన్నాయా? సరైన సౌకర్యాలు ఉన్నాయా? ఆర్థికంగా స్థిరంగా ఉన్నాయా? చూడాలన్నారు. ఒక జట్టు అన్ని ప్రమాణాలు ఉంటే ఉన్నత స్థాయి ఆటను కొనసాగిస్తే టెస్ట్ క్రికెట్ హోదా మంజూరు చేయడం చట్టబద్ధమైందన్నారు. ఇటీవల చాలా దేశాలు ఏ సహేతుకమైన ప్రమాణాలను చేరుకోలేవన్నారు. సమస్యాత్మకమైన ఆఫ్ఘనిస్తాన్ తమ దేశంలో టెస్లను నిర్వహించగలదా? ఆ దేశానికి టెస్ట్ హోదా ఎందుకు అని ప్రశ్నించారు. ఐర్లాండ్‌లో టెస్టులు నిర్వహించేందుకు మైదానాలు ఉన్నాయా? అని ప్రశ్నించారు. చిన్న క్రికెట్ ఆడే దేశాలు స్వదేశంలో ఫస్ట్ క్లాస్ మ్యాచులు నిర్వహించడం అంత సులభమైన విషయం కాదన్నారు. దీనికి ఎంతో ఖర్చు అవుతుందన్నారు. టీ20 క్యాలెండర్ ప్రస్తుత షెడ్యూల్‌లో ఆటను ప్రభావితం చేస్తుందన్నారు. ఎంసీజీలో భారత్‌తో సామ్ కాన్‌స్టాస్ టెస్టు అరంగేట్రాన్ని ఉదాహరణ అని పేర్కొన్నారు. టెస్ట్ చూడడానికి వచ్చే అభిమానులు మరిన్ని టీ20 స్టయిల్ షాట్స్ చూడాలని ఆశించే స్థాయికి చేరుకుంటుందన్నారు. ఎంసీజీలో కాన్‌స్టాస్ ఇన్నింగ్స్‌కు వచ్చిన ప్రతిచర్యలు ఇది ఇప్పటికే జరుగుతున్నట్లుగా చూపిస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు.

# రంజీ మ్యాచ్‌లో విరాట్ ఆడతాడా? డీడీసీఏ స్పెషల్ ఆఫర్!



**ఢిల్లీ:** దేశవాళీ క్రికెట్‌లోకి భారత స్టార్ ఆటగాళ్లు అడుగు పెట్టారు. రంజీ ట్రోఫీలో టీమ్ఇండియా సారథి రోహిత్ శర్మతోపాటు యువ క్రికెటర్లు యశస్వి జైస్వాల్, శుభ్‌మన్ గిల్, రిషభ్ పంత్ ఆడారు. తొలి ఇన్నింగ్స్‌లో విఫలమైన గిల్ ఆ తర్వాత పుంజుకొని సెంచరీ బాదాడు. స్టార్ ఆల్‌రౌండర్ రవీంద్ర జడేజా కూడా 12 వికెట్లు తీసి సత్తా చాటాడు. ఎలైట్ డివిజన్‌లో మరో రౌండ్ మ్యాచ్‌లు జనవరి 30 నుంచి ఫిబ్రవరి 2వ తేదీ వరకు జరగనున్నాయి. తొలి రౌండ్‌లోనే విరాట్ కోహ్లీ బరిలోకి దిగుతాడని అంతా భావించారు. కానీ, మెడ నొప్పి కారణంగా ఆడలేదు. దీంతో రెండో రౌండ్‌కు తప్పకుండా వస్తాడని ఢిల్లీ క్రికెట్ సంఘం చెబుతోంది. అందుకు తగినట్లుగానే ఏర్పాట్లనూ చేసేస్తోంది. ఇప్పటి వరకూ కోహ్లీ నుంచి సంకేతాలు మాత్రం రాలేదు.

**భారీ భద్రత..**

అరుణ్ జైట్లీ స్టేడియంలో రైల్వేస్‌తో ఢిల్లీ తలపడనుంది. ఇప్పటికే గత మ్యాచ్‌లో ఘోర ఓటమిని చవిచూసిన ఢిల్లీ ఇప్పుడు విరాట్‌పై ఆశలు పెట్టుకుంది. ఆ జట్టు సారథిగా ఉన్న ఆయుష్ బదోని ఒక్కడే రాణించగా.. రిషభ్ పంత్ చేతులెత్తేశాడు. ఇప్పుడు 13 ఏళ్ల తర్వాత దేశవాళీ బరిలోకి దిగుతున్న విరాట్ కోహ్లీని చూసేందుకు అభిమానులు పెద్ద ఎత్తున వస్తారని డీడీసీఏ అంచనా వేస్తోంది. దీంతో భద్రతను పెంచాలని నిర్ణయించింది. సుమారుగా 10వేల మందికిపైగా ప్రేక్షకులు వస్తారని.. దీంతో నార్త్ ఎండ్, ఓల్డ్ క్లబ్ హౌస్‌ను ఓపెన్ చేయాలని నిర్ణయించినట్లు కథనాలు వస్తున్నాయి. అవసరమైతే అదనపు సీటింగ్‌ను సిద్ధం చేయనుంది. టికెట్ల అవసరం లేకుండా.. ప్రతి ఒక్కరికీ ఫ్రీ ఎంట్రీ ఇవ్వనుంది.

# సినర్‌దే ఆస్ట్రేలియన్ ఓపెన్ టైటిల్

**మెల్‌బోర్న్:** వరల్డ్ నంబర్ వన్ అయిన యానిక్ సినర్ (ఇటలీ) వరుసగా రెండో ఏడాది ఆస్ట్రేలియన్ ఓపెన్ టైటిల్ సాధించాడు. ఈ 23 ఏళ్ల డిఫెండింగ్ ఛాంపియన్ ఆదివారం జరిగిన పురుషుల సింగిల్స్ ఫైనల్‌లో 6-3, 7-6 (4), 6-3 తేడాతో అలెగ్జాండర్ జ్వెరెవ్ (జర్మనీ)ని మట్టికరిపించాడు. సినర్‌కు ఇది మూడో గ్రాండ్‌స్లామ్ టైటిల్. ఈ క్రమంలోనే ఆస్ట్రేలియన్ ఓపెన్‌లో వరుసగా రెండు టైటిళ్లు సాధించిన నాలుగో ఆటగాడిగా సినర్ రికార్డు సృష్టించాడు. సినర్ కంటే ముందు ఆండ్రీ అగస్సీ, రోజర్



ఫెదరర్, నొవాక్ జకోవిచ్ వరుసగా రెండుసార్లు విజేతలుగా నిలిచారు. ఫైనల్ మ్యాచ్ తొలి సెట్‌లో సినర్, జ్వెరెవ్ హోరాహోరీగా తలపడ్డారు. ఒకదశలో 3-3 పాయింట్లతో సమానంగా నిలిచారు. కానీ, ఆ తర్వాత సినర్ చెలరేగి సెట్‌ను సొంతం చేసుకున్నాడు. రెండో సెట్‌లో జర్మనీ ఆటగాడు పుంజుకున్నట్లు కనిపించాడు. 4-3తో లీడ్‌లోకి దూసుకెళ్లాడు. ఇద్దరూ వరుసగా పాయింట్లు సాధించడంతో స్కోరు 6-6తో సమం అయింది. టై బ్రేకర్ ఆరంభంలో జ్వెరెవ్ ఆధిక్యంలో నిలవగా.. సినర్ క్రమంగా పుంజుకుని రెండో సెట్‌ను గెలిచి ఆధిక్యాన్ని పెంచుకున్నాడు. మూడో సెట్ ఆరంభంలో దూకుడుగా ఆడి గట్టిపోటీ ఇచ్చిన జ్వెరెవ్.. తర్వాత డీలా పడిపోయాడు. దీంతో మూడో గ్రాండ్‌స్లామ్ ఫైనల్‌లోనూ అతను ఓటమిపాలయ్యాడు. అంతకుముందు యూఎస్ ఓపెన్ 2020 ఫైనల్, ఫ్రెంచ్ ఓపెన్ ఫైనల్ 2024లో జ్వెరెవ్‌కు చేదు అనుభవం ఎదురైన సంగతి తెలిసిందే.



### భారత అమ్మాయిల జోరు..

# వరుసగా నాలుగో మ్యాచ్‌లో విజయం

**కౌలాలంపూర్:** అండర్-19 మహిళల టీ20 ప్రపంచ కప్‌లో డిఫెండింగ్ ఛాంపియన్ భారత విజయాల పరంపర కొనసాగుతోంది. ఇప్పటికే వరుసగా మూడు మ్యాచ్‌ల్లో గెలిచిన భారత జట్టు.. ఆదివారం సూపర్ సిక్స్ గ్రూప్--1లో బంగ్లాదేశ్‌తో జరిగిన మ్యాచ్‌లో 8 వికెట్ల తేడాతో సూపర్ విక్టరీ సాధించింది. తొలుత బ్యాటింగ్ చేసిన బంగ్లాదేశ్‌ను 20 ఓవర్లలో 64/8కే కట్టడి చేసిన టీమ్ఇండియా.. ఈ స్వల్ప లక్ష్యాన్ని రెండు వికెట్లు కోల్పోయి 7.1 ఓవర్లలో ఛేదించింది. తెలుగమ్మాయి గొంగడి త్రిష (40; 31 బంతుల్లో 8 ఫోర్లు) అదరగొట్టింది. భారత్ విజయానికి చేరువయ్యాక త్రిష ఔటైంది. సానికా చాల్కే (11*) పరుగులు చేయగా.. నిక్కీ ప్రసాద్ (5*) విన్నింగ్ షాట్ కొట్టింది. కమలిని (3) పరుగులకే వెనుదిరిగింది. భారత్ తదుపరి మ్యాచ్‌లో (జనవరి 28) స్కాట్లాండ్‌తో తలపడనుంది. బంగ్లా జట్టులో సుమైయా అక్తేర్ (21*) టాప్ స్కోరర్. జన్నాటుల్ మౌవా (14) పరుగులు చేసింది. ఫహోమిదా చోయా 2, ఎవా 2, సాదియా ఇస్లామ్ 5, సుమైయా అక్తర్ 5, అశిమా 7, నిశిత 6 పరుగులు చేశారు. భారత బౌలర్లలో వైష్ణవి శర్మ 3 వికెట్లు.. షబ్నామ్, జోషిత, త్రిష తలో వికెట్ పడగొట్టారు.

# అంతర్జాతీయ క్రికెట్‌లో వర్క్‌లోడ్ భిన్నం.. నితీశ్ ఇంకా పిల్లాడే: చోప్రా

**ముంబయి:** ఇంగ్లండ్‌తో టీ20 సిరీస్ నుంచి తెలుగు కుర్రాడు నితీశ్ కుమార్ రెడ్డి వైదొలిగాడు. చెన్నై వేదికగా నిన్న రెండో టీ20 మ్యాచ్ జరిగిన సంగతి తెలిసిందే. ఆ మ్యాచ్ కోసం ప్రాక్టీస్ చేస్తుండగా గాయం కావడంతో అతడు సిరీస్‌కే దూరమైనట్లు బీసీసీఐ వెల్లడించింది. నితీశ్ స్థానంలో శివమ్ దూబెను సెలక్టర్లు ఎంపిక చేశారు. ఈ క్రమంలో అంతర్జాతీయ క్రికెట్‌లో వర్క్‌లోడ్ విభిన్నంగా ఉంటుందని.. దాని కోసం కఠినంగా శ్రమించాల్సిన అవసరం ఉందని భారత మాజీ క్రికెటర్ ఆకాశ్ చోప్రా వ్యాఖ్యానించాడు. శివమ్ దూబె ఎంపిక కూడా సరైందేనని పేర్కొన్నాడు. ''నితీశ్ కుమార్ సిరీస్ నుంచి వైదొలిగాడు. ఏమైందనే అనుమానం రావడం సహజమే. అయితే, అంతర్జాతీయ క్రికెట్‌లో వర్క్‌లోడ్ విభిన్నం. దేశవాళీతో పోలిస్తే ఇక్కడ ఎక్కువగా ఉంటుంది. ఒకవైపు వర్క్‌లోడ్.. మరోవైపు ఒత్తిడిని హ్యాండిల్ చేయాలి. ఆస్ట్రేలియాతో ఐదు టెస్టుల సిరీస్‌లో నితీశ్ ఆడాడు. నాణ్యమైన ఆటతీరు ప్రదర్శించాడు. మైదానంలో ప్రతి టెస్టు ఆడేటప్పుడు కనీసం మూడు రోజులపాటు ఉన్నాడు. బ్యాటింగ్, బౌలింగ్, ఫీల్డింగ్... ఇలా ప్రతి విభాగంలో తనదైన పాత్ర పోషించాడు. ఇప్పటికే చాలా అలసిపోయాడు. అతడు ఇంకా చిన్న పిల్లాడే. సుదీర్ఘంగా ఆడేందుకు అతడి శరీరం సిద్ధంగా ఉండదు. గాయం నుంచి కోలుకుని రావడానికి కాస్త సమయం పడుతుంది'' అని చోప్రా తెలిపాడు.

**దూబె ఎంపిక సరైందే..**

''నితీశ్ కుమార్ దూరం కావడంతో అతడికి బదులు శివమ్ దూబెను మేనేజ్‌మెంట్ జట్టులోకి తీసుకుంది. ఇది మంచి నిర్ణయమే. అతడిని తీసుకున్నారు? అని కొంతమంది అడగొచ్చు. టీ20 ప్రపంచ కప్‌లో గెలిచిన భారత జట్టులో అతడు సభ్యుడు. ఆ ఫైనల్‌లో కీలకమైన ఇన్నింగ్స్ ఆడాడు. ఆ తర్వాత అంతర్జాతీయ క్రికెట్‌కు దూరంగా ఉన్నాడు. ఎందుకు ఇలా చేశారని ఎవరూ అడగలేదు. మిగతావారితో పోలిస్తే దూబె ఎక్కువగా వార్తల్లో నిలవడు. అందుకే, అతడిని అంతా మరిచిపోయారు. ఇప్పుడు మళ్లీ అంతర్జాతీయ క్రికెట్‌లోకి అడుగు పెట్టాడు. రింకు సింగ్ కూడా అందుబాటులో ఉండటం లేదు. రమణ్ దీప్‌కి అవకాశం ఇచ్చారు. అయితే, దూబె తుది జట్టులోకి వస్తాడని భావిస్తున్నా'' అని తెలిపాడు.





# అనవసర ఒత్తిడి పెంచుకున్నా.. ఏకాగ్రతను కోల్పోయా

## శుభ్‌మన్ గిల్

**ముంబయి:** ఆస్ట్రేలియా పర్యటనలో ఘోరంగా విఫలమైన శుభ్‌మన్ గిల్ దేశవాళీ క్రికెట్ ఆడాడు. రంజీ ట్రోఫీలో కర్ణాటకతో జరిగిన మ్యాచ్‌లో పంజాబ్ తరఫున బరిలోకి దిగాడు. తొలి ఇన్నింగ్స్‌లో సింగిల్ డిజిట్‌కే పరిమితమైన అతడు.. రెండో ఇన్నింగ్స్‌లో సెంచరీ సాధించాడు. కానీ, పంజాబ్‌కు మాత్రం ఓటమి తప్పలేదు. ఈ క్రమంలో తన బ్యాటింగ్ తీరుపై గిల్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. మంచి ఆరంభాలను కొనసాగించడంలో ఇబ్బంది పడుతున్నట్లు అంగీకరించాడు. అనవసరమైన ఒత్తిడికి గురవుతున్నట్లు తెలిపాడు. ''రెడ్ బాల్ క్రికెట్‌లో నా బ్యాటింగ్ ఆందోళనకరంగానే ఉంది. కొన్నిసార్లు మంచి ఆరంభాలను సాధిస్తున్నా. కనీసం 25 నుంచి 30 పరుగులు చేయగలుగుతున్నా. కానీ, వాటిని భారీ స్కోర్లుగా





మలచడంలో ఇబ్బంది పడుతున్నా. అప్పుడు నాపై నేనే అనవసరమైన ఒత్తిడిని పెంచుకుంటున్నట్లు అనిపించింది. అందుకే, మెరుగైన ఆటతీరును ప్రదర్శించడంలో కాస్త వెనుకబడ్డా. ఒకప్పుడు నేను అదే పరిస్థితుల్లో ఉన్నా. ఆటపై సరిగ్గా దృష్టిపెట్టలేకపోయేవాడిని. మ్యాచ్ పరిస్థితులను అర్థం చేసుకోలేక ఇబ్బంది పడ్డా. ఇవన్నీ ఏకాగ్రతను కోల్పోవడంతో వచ్చిన అనర్థాలే. ముమ్ముందు ఆ సమస్య పునరావృతం కాకుండా ఉండేందుకు ప్రణాళిక ప్రకారం సిద్ధమవుతా'' అని గిల్ వెల్లడించాడు.

**ఎప్పుడైనా సిద్ధమే.. కానీ**

దేశవాళీలో ప్రతి క్రికెటర్ ఆడాలని బీసీసీఐ స్పష్టమైన ఆదేశాలు ఇచ్చిన సంగతి తెలిసిందే. అయితే, తాము అందుకు సిద్ధమేనని.. కాకపోతే విశ్రాంతి కూడా ముఖ్యమేనని గిల్ తెలిపాడు. ''దేశవాళీ క్రికెట్ ఆడేందుకు మేం ఎప్పుడూ సిద్ధంగానే ఉంటాం. కానీ సమయం, అవకాశాన్ని బట్టి తప్పకుండా ఆడతాం. అంతర్జాతీయ సిరీస్‌కు, డొమెస్టిక్ మ్యాచ్‌కు కనీసం 15 నుంచి 20 రోజుల వ్యవధి ఉండాలి. అప్పుడు ప్రాక్టీస్ మ్యాచ్ మాదిరిగా దానిని వినియోగించుకోవచ్చు. ఏ స్థాయిలో ఆడినా దానికి తగినట్లే సవాళ్లు ఎదురవుతాయి. ఏదైనా మ్యాచ్‌కు ముందు విశ్రాంతి తీసుకుంటానంటే.. అది కేవలం రెస్ట్ మాత్రమే కాదు. అందులోనే ప్రాక్టీస్, ట్రైనింగ్ చేస్తాం. శారీరకంగానే కాకుండా మానసికంగానూ సిద్ధం కావడానికి అది ఉపయోగపడుతుంది'' అని గిల్ వ్యాఖ్యానించాడు.

# అశ్విన్‌కి 'పద్మ' అవార్డు.. నెట్టింట మాజీల కామెంట్లు వైరల్!



**ముంబయి:** కేంద్ర ప్రభుత్వం 'పద్మ' పురస్కారాలను ప్రకటించింది. భారత మాజీ క్రికెటర్ రవిచంద్రన్ అశ్విన్‌కు పద్మశ్రీ పురస్కారం వరించింది. అతడికి శుభాకాంక్షలు చెప్పే క్రమంలో మాజీ క్రికెటర్ సుబ్రమణియన్ బద్రినాథ్‌కు మాజీ కోచ్ డబ్ల్యూవీ రామన్ చిన్నపాటి క్లాస్ తీసుకోవడం గమనార్హం. సోషల్ మీడియాలో వారిద్దరి సంభాషణ వైరల్‌గా మారింది. అసలేం జరిగిందో తెలుసుకోవాలంటే ఇది చదివేయాలి.. ''పద్మశ్రీ పురస్కారం అందుకొన్న తొలి తమిళనాడు క్రికెటర్ అశ్విన్‌కు శుభాకాంక్షలు. కుర్రాళ్లకు అంతకుమించిన మార్గదర్శి గురించి ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. ఎంతో గర్వంగా ఉంది. ఈ అవార్డుకు పూర్తిగా అర్హుడు'' అని బద్రినాథ్ పోస్టు చేశాడు. దానికి స్పందించిన మాజీ కోచ్ డబ్ల్యూవీ రామన్ ఓ పొరపాటు సరి చేస్తూ పోస్టులు పెట్టారు. ''వెంకట్రాఘవన్ తొలి తమిళనాడు క్రికెటర్. 2003లోనే ఆయనకు ఈ పురస్కారం వచ్చింది. ఒకవేళ క్రీడాకారుల విషయానికొస్తే ఎంఏ గోపాలన్ మొదటి వ్యక్తి '' అని సరిచేశారు. వెంటనే స్పందించిన బద్రినాథ్.. ''నా అజ్ఞానానికి క్షమాపణలు కోరుతున్నా. వివరణ ఇచ్చినందుకు ధన్యవాదాలు'' అని పోస్టు చేశాడు. ''అదేం లేదు. అది అజ్ఞానం కాదు. 2003లో నువ్వు పిల్లాడివి. అది మిస్ అయిందంతే'' అని రామన్ సమాధానం ఇచ్చాడు.

విశ్వంభర
V3 NEWS

# జిమ్ సెషన్‌లో బేబి హీరోయిన్ వైష్ణవి చైతన్య.. వర్కవుట్స్‌తో బిజీబిజీ



బేబి సినిమాతో బాక్సాఫీస్‌ను షేక్ చేసింది వైష్ణవి చైతన్య. ఈ భామకు నెట్టింట ఫ్యాన్ ఫాలోయింగ్‌తోపాటు ఫ్యాన్ బేస్ కూడా ఎక్కువేనని ప్రత్యేకించి చెప్పనవసరం లేదు. ప్రస్తుతం బొమ్మరిల్లు భాస్కర్ డైరెక్షన్‌లో డీజే టిల్లు హీరో సిద్దు జొన్నలగడ్డ హీరోగా నటిస్తోన్న జాక్ ప్రాజెక్టులో ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది.కాగా ఈ బ్యూటీ ఇటీవలే వర్కవుట్ సెషన్‌లో పాల్గొన్నది. జిమ్‌లో ట్రైనర్ సమక్షంలో వర్కవుట్ చేస్తూ సైజ్ జీరో ఫిజిక్ కోసం చెమటలు చిందిస్తోంది. వైష్ణవి చైతన్య చిరునవ్వులు చిందిస్తూ సెల్ఫీ దిగింది. వైష్ణవి చైతన్య జిమ్ వేర్‌లో అందాలు ఆరబోస్తూ నెటిజన్లకు కంటి మీద కునుకు లేకుండా చేస్తోంది. జిమ్ సెషన్ స్టిల్స్ నెట్టింట వైరల్ అవుతున్నాయి.ఇప్పటికే మేకర్స్ జాక్ నుంచి వైష్ణవి చైతన్య బ్లాక్ అవుట్‌ఫిట్‌లో కనిపిస్తున్న లుక్‌ను షేర్ చేశారని తెలిసిందే.ఈ మూవీలో వైష్ణవి చైతన్య ముస్లిం యువతిగా కనిపించనున్నట్టు మేకర్స్. జాక్ చిత్రాన్ని శ్రీ వెంకటేశ్వర సినీ చిత్ర బ్యానర్‌పై బీవీఎస్ఎన్ ప్రసాద్ నిర్మిస్తున్నారు. గతేడాది చివరగా లవ్ మీ సినిమాలో మెరిసిన ఈ భామ ప్రస్తుతం మరో తెలుగు సినిమాను కూడా లైన్‌లో పెట్టింది. ఈ ప్రాజెక్ట్‌కు సంబంధించిన వివరాలపై క్లారిటీ రావాల్సి ఉంది.





## ప్రముఖ మలయాళ దర్శకుడు షఫీ మృతి




మలయాళ డైరెక్టర్ షఫీ గుండెపోటుతో కన్నుమూశారు. ఈ నెల 16 షఫీ (56)కి గుండెపోటు రాగా.. ఆయన్ను కుటుంబసభ్యులు వెంటనే ఆస్పత్రికి తరలించారు. పది రోజులుగా వెంటిలేటర్‌పై చికిత్స పొందుతున్న ఆయన ఆరోగ్యపరిస్థితి విషమించడంతో శనివారం అర్ధరాత్రి తుదిశ్వాస విడిచినట్టు డాక్టర్లు వెల్లడించారు.ఆద్యతే కన్మణి సినిమాతో అసిస్టెంట్ డైరెక్టర్‌గా కెరీర్ మొదలుపెట్టాడు షఫీ. ఆయన కెరీర్‌లో పృథ్వీరాజ్ సుకుమారన్, మమ్ముట్టి, కుంచకో బోబన్, బిజూమీనన్, విక్రమ్ లాంటి స్టార్ హీరోలతో సినిమాలు తెరకెక్కించి వన్ ఆఫ్ ది లీడింగ్ డైరెక్టర్లలో ఒకరిగా ఓ వెలుగు వెలిగాడు. ఆయన మృతి పట్ల సినీ, రాజకీయ ప్రముఖులు, అభిమానులు తీవ్రాభ్రాంతి వ్యక్తం చేశారు.షఫీ సోదరుడు రఫీ.. పాపులర్ రచయిత-దర్శకుల ద్వయం రఫీ-మెకార్టిన్‌లో ఒకరు కాగా.. షఫీ అంకుల్ దివంగత చిత్రనిర్మాత సిద్ధిఖీ. ఎర్నాకులంలోని Kaloor Muslim Juma Masjidలో సాయంత్రం 4 గంటలకు షఫీ అంత్యక్రియలు నిర్వహించనున్నారు.

### హైదరాబాదీని క్లీన్ బౌల్డ్ చేసిన బాలీవుడ్ సింగర్!

## జనై భోస్లేతో ప్రేమలో సిరాజ్?

హైదరాబాదీ బౌలర్ మహ్మద్ సిరాజ్ ప్రేమలో పడ్డట్లు తెలుస్తున్నది. ప్రముఖ సింగర్‌తో డేటింగ్‌లో ఉన్నట్లు సోషల్ మీడియాలో ఈ వార్త తెగ వైరల్ అవుతున్నది. తాజాగా సింగర్ బర్త్ డే వేడుకల్లో సిరాజ్ పాల్గొన్నాడు. ఇద్దరు చాలా సన్నిహితంగా కనిపించడంతో వార్తలను మరింత బలం చేకూరినట్లయ్యింది. ఇక సింగర్ ఎవరో కాదు ఆశా భోస్లే మనుమరాలు జనై భోస్లే. జనై సైతం బాలీవుడ్‌లో సింగర్‌గా రాణిస్తున్నది. ఇటీవల జనై 23వ బర్త్‌డే వేడుకలను జరుపుకున్నది. బర్త్‌డే పార్టీ ఫొటోలను ఇన్‌స్టాలో షేర్ చేసింది. వేడుకల్లో సిరాజ్, జనై ఇద్దరూ ఒకరినొకరు చూస్తూ నవ్వుతూ కనిపించారు. ఇద్దరూ సన్నిహితంగా ఉండడంతో ప్రేమలో ఉన్నారనే ప్రచారం జరుగుతున్నది. ఇన్‌స్టాలోనూ ఒకరినొకరు ఫాలో అవుతుండడం విశేషం. అదే సమయంలో జైన భోస్లే ఇన్‌స్టాలో ఐపీఎల్‌లో కేవలం గుజరాత్ టైటాన్స్ జట్టును మాత్రమే ఫాలో అవుతుండడం గమనార్హం. ఐపీఎల్ 2025 సీజన్‌లో మహ్మద్ సిరాజ్ గుజరాత్ తరపున బరిలోకి దిగనున్నాడు. జెడ్డా వేదికగా జరిగిన ఐపీఎల్ మెగా వేలంలో గుజరాత్ టైటాన్స్ ఈ హైదరాబాదీ బౌలర్‌ను రూ.12.25కోట్లకు కొనుగోలు చేసింది. సిరాజ్‌ను గుజరాత్ కొనుగోలు చేసినప్పటి నుంచి.. ఆ జట్టు ఫాలో అవుతూ వస్తున్నది. సిరాజ్‌తో ప్రేమలో ఉండడంతోనే జనై భోస్లే ఆ జట్టును ఫాలో అవుతుందని పలువురు కామెంట్స్ చేస్తున్నారు.



అయితే, ఇందులో ఎంత వరకు నిజమున్నదో తెలియరాలేదు. ఈ విషయంలో క్లారిటీ రావాలంటే సిరాజ్ లేదంటే.. జనై స్పందించాల్సిందే. పుట్టిన రోజు సందర్భంగా జనై భోస్లేకు పలువురు శుభాకాంక్షలు తెలిపారు. ఓ యూజర్ జనైని మీరు సిరాజ్‌ను పెళ్లి చేసుకోబోతున్నారా? అని ప్రశ్నించాడు. జనై ప్రస్తుతం సింగర్‌గా కొనసాగుతుండగా.. త్వరలోనే బాలీవుడ్‌లోకి ఎంట్రీ ఇవ్వబోతున్నది. ఛత్రపతి శివాజీ మహరాజ్ మూవీలో నటిస్తున్నది. బర్త్ డే వేడుకల్లో సిరాజ్‌తో పాటు శ్రేయాస్ అయ్యర్, సిద్దేష్ లాడ్, నటుడు జాకీష్రాఫ్, ఆశా భోస్లే, సుయాష్ ప్రభుదేశాయ్, బిగ్ బాస్ కంటెస్టెంట్ అయేషా ఖాన్ పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

## 'దళపతి 69' నుంచి విజయ్ సెకండ్ లుక్

తమిళ సూపర్ స్టార్ దళపతి విజయ్ మరికొన్ని రోజుల్లో సినిమాలు దూరమవుతున్న విషయం తెలిసిందే. గత ఏడాది రాజకీయాల్లోకి ఎంట్రీ ఇచ్చిన విజయ్ తమిళ వెట్రి కళగం అనే పార్టీని స్థాపించాడు. ఇక నుంచి తాను పూర్తిగా రాజకీయల్లోనే ఉంటానని.. ఇదే తన చివరి చిత్రం అంటూ దళపతి69 ప్రాజెక్ట్‌ను ప్రారంభించాడు. జన నాయగన్ (ప్రజల నాయకుడు) అనే టైటిల్‌తో వస్తున్న ఈ ప్రాజెక్ట్‌ను కార్తీ (ఖాకీ) సినిమాతో బ్లాక్ బస్టర్ అందుకున్న హెచ్.వినోద్ దర్శకత్వం వహించబోతున్నాడు.రిపబ్లిక్ డే కానుకగా ఈరోజు ఉదయం చిత్రం నుంచి ఫస్ట్ లుక్‌తో పాటు టైటిల్‌ను రివీల్ చేసిన విషయం తెలిసిందే. తాజాగా మూవీ నుంచి విజయ్ సెకండ్ లుక్ పోస్టర్‌ను వదిలారు. కొరడా పట్టుకుని ఉన్న విజయ్ లుక్ ప్రస్తుతం వైరల్‌గా మారింది. ఈ చిత్రానికి అనిరుధ్ సంగీతం అందించనుండగా.. కన్నడ టాప్ బ్యానర్ కేవీఎన్ ప్రొడక్షన్ ఈ మూవీని నిర్మించనుంది. ప్రేమలు ఫేమ్ మమితా బైజు ఈ సినిమాలో కథానాయికగా నటిస్తుంది. ఈ సినిమాను అక్టోబర్ 2025న వరల్డ్ వైడ్‌గా ప్రేక్షకుల ముందుకు తీసుకురాబోతున్నట్లు చిత్రబృందం వెల్లడించింది.




### ఆగని జోరు.. 'సంక్రాంతికి వస్తున్నాం'

## అదిరే వసూళ్లు



'సంక్రాంతికి వస్తున్నాం' అంటూ ఈ పెద్ద పండగకు ప్రేక్షకుల ముందుకు వచ్చారు వెంకటేశ్. అనిల్ రావిపూడి దర్శకత్వంలో వెంకటేశ్ నటించిన ఈ చిత్రం జనవరి 14న విడుదలై హిట్‌ను సొంతం చేసుకుంది. తాజాగా దీని వసూళ్లను చిత్రబృందం ప్రకటించింది. ఇప్పటి వరకు రూ.260 కోట్లు రాబట్టినట్లు తెలిపింది . త్వరలోనే రూ.300 కోట్లు వసూళ్లు చేసే అవకాశం ఉందని టీమ్ పేర్కొంది. విడుదలై రెండు వారాలు గడుస్తున్నా.. గత 24 గంటల్లో బుక్‌మైషోలో లక్షా 70వేల టికెట్స్ అమ్ముడైనట్లు మూవీ యూనిట్ తెలిపింది. విడుదలైన నాటి నుంచి థియేటర్‌లో హౌస్‌ఫుల్ బోర్డులు దర్శనమిస్తోన్న ఈ సినిమా ఆంధ్ర, సీడెడ్, నైజాం ప్రాంతాల్లో ఐదో రోజు అత్యధిక కలెక్షన్లు రాబట్టిన తెలుగు సినిమాల జాబితాలో రెండో స్థానంలో నిలిచిన సంగతి తెలిసిందే. తెలుగు రాష్ట్రాలతో పాటు ఓవర్సీస్‌లోనూ సంక్రాంతికి వస్తున్నాం విడుదలై విశేష స్పందన సొంతం చేసుకుంటోంది. అక్కడ ఈ సినిమా వెంకటేశ్ కెరీర్‌లోనే ఆల్‌టైమ్ వసూళ్లు సాధించింది. నార్త్ అమెరికాలో ఇప్పటి వరకు 2.6మిలియన్ డాలర్లను తన ఖాతాలో వేసుకుంది. త్వరలోనే అక్కడ మూడు మిలియన్ డాలర్ల క్లబ్‌లో చేరే అవకాశం ఉన్నట్లు నిర్మాణ సంస్థ తెలిపింది. ఇప్పటి వరకు నమోదైన తెలుగు సినిమాల రికార్డులను ఈ చిత్రం బ్రేక్ చేయడం ఖాయమని అభిమానులు భావిస్తున్నారు మీనాక్షి చౌదరి, ఐశ్వర్య రాజేశ్ కథానాయికలుగా నటించిన ఈ చిత్రం ఫ్యామిలీ ఆడియన్స్ ఆకట్టుకోవడంలో సక్సెస్ అయింది. మరోవైపు సూపర్ హిట్‌ను సొంతం చేసుకున్న టీమ్ ప్రేక్షకులకు ధన్యవాదాలు తెలిపింది. ప్రముఖ నగరాల్లో సక్సెస్ మీట్‌లను నిర్వహిస్తోంది. ఈ నేపథ్యంలో జనవరి 26న భీమవరంలో ఈ విజయోత్సవం జరగనున్నట్లు నిర్మాతలు తెలిపారు.

## దొంగగా మారిన నితిన్.. 'రాబిన్‌హుడ్' మేకింగ్ వీడియో రిలీజ్

టాలీవుడ్ హీరో నితిన్ , వెంకీ కుడుముల కాంబోలో వస్తున్న తాజా చిత్రం రాబిన్‌హుడ్ . భీష్మ సినిమా తర్వాత వీరిద్దరి కాంబినేషన్‌లో ఈ సినిమా వస్తుండటంతో ప్రేక్షకులలో భారీ అంచనాలు ఉన్నాయి. ఈ సినిమాను మార్చి 28న ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నారు మేకర్స్. ఇప్పటికే మువీ నుంచి టీజర్‌ను విడుదల చేయగా.. ప్రేక్షకులను ఆకట్టుకుంది. అయితే నేడు రిపబ్లిక్ డే సందర్భంగా మూవీ నుంచి మేకింగ్ వీడియోను విడుదల చేశారు మేకర్స్. ఈ మూవీలో నితన్ రాబిన్ హుడ్‌గా ఎలా మారాడో చూపించారు మేకర్స్.ఈ సినిమా విషయానికి వస్తే.. నితిన్ ఇందులో రాబిన్ హుడ్ అనే దొంగ పాత్రలో నటిస్తున్నాడు. భారతీయులందరిని తన సోదరులు, సోదరీమణులుగా భావించి, వారి నుంచి డబ్బు దొంగిలిస్తుంటాడు నితిన్. ఈ క్రమంలోనే అతడికి ఎదురైన సంఘటనలు ఏంటి.. అనేది తెలియాలంటే సినిమా వచ్చేవరకు వెయిట్ చేయాల్సిందే. ఇక భీష్మ సినిమా తర్వాత నితిన్ ఈ కాంబోలో మరో హిట్ కొట్టబోతున్నట్లు తెలుస్తుంది. ఈ చిత్రంలో శ్రీలీల హీరోయిన్‌గా నటిస్తుండగా.. వెన్నెల కిషోర్, రాజేంద్రప్రసాద్ తదితరులు కీలక పాత్రల్లో నటిస్తున్నారు.



## స్టాచ్యూ ఆఫ్ యూనిటీ ముందు రిపబ్లిక్ వేడుకల్లో పాల్గొన్న అమీర్ ఖాన్

మిస్టర్ ఫర్‌ఫెక్ట్, బాలీవుడ్ నటుడు అమీర్ ఖాన్ గణతంత్ర దినోత్సవ వేడుకలలో పాల్గోన్నాడు. ఈ వేడుకకు ముఖ్య అతిథిగా వచ్చిన అమీర్‌కు అధికారులు ఘన స్వాగతం పలికారు. అనంతరం జెండాను ఆవిష్కరించగా.. వారితో కలిసి జాతీయ గీతాన్ని ఆలపించారు ఆమీర్. 2022లో లాల్ సింగ్ చద్దా సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చిన అమీర్ ఆ తర్వాత మళ్లీ ప్రేక్షకుల ముందుకు రాలేదు. చాలా రోజుల తర్వాత ఆయన ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం సితారే జమీన్ పర్. తారే జమీన్ పర్‌కి సీక్వెల్‌గా ఈ సినిమా రాబోతుంది. ఈ చిత్రం ఈ ఏడాది చివరిలో ప్రేక్షకుల ముందుకు రానుంది.

రిపోర్టర్స్ కావలెను
V3 NEWS లక్ష్యం సమాజహితం
తెలుగు దినపత్రిక విశ్వంభర అక్షరం సాక్షిగా...
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో జిల్లాల వారిగా
V3 న్యూస్ ఛానల్ & విశ్వంభర తెలుగు దిన పత్రికలో
పనిచేయుటకు స్టాఫ్ రిపోర్టర్లు, మండల రిపోర్టర్స్,
కెమెరామెన్స్, సబ్-ఎడిటర్లు, మార్కెటింగ్ ఎక్జిక్యూటివ్స్ కావలెను.
Wanted Reporters & Marketing Executives
Contact: 9441222429 | 8885402108

Edited, Printed, Published & Owned by Dr. KACHAM SATYANARAYANA. Printed at DVM Multi Colour Offset Printers, Dilsukhnagar, Hyderabad - 500060. Telangana. Published at #204, 2nd Floor, Badam Complex, Opp. Metro Pillar No. 1560, Chaitanyapuri X Road, Hyderabad - 500060. Telangana.EDITOR: Dr. KACHAM SATYANARAYANA. Cell: 9441222429 | Email: vishwambhara.daily@gmail.com

## పాలకుల కుట్రలను బ్యాంకుల ఉద్యోగులు సమర్ధవంతంగా ఎదుర్కొవాలి

**- ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు**




**విశ్వంభర, హైదరాబాద్:** ప్రభుత్వ రంగ బ్యాంకింగ్ వ్యవస్థను విధ్వంసం చేసేందుకు పాలకులు చేస్తున్న కుట్రలను బ్యాంకుల ఉద్యోగులు సమర్ధవంతంగా ఎదుర్కొవాలని, ఇందు కోసం బ్యాంక్ యూనియన్లు చేసే పోరాటాలకు సీపీఐ పూర్తిగా అండగా ఉంటుందని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, ఎంఎల్ కూనంనేని సాంబశివరావు అన్నారు. ప్రపంచంలో ఎంత పెద్ద ఆర్థిక సంక్షోభం వచ్చినా భారతదేశం తట్టుకుని నిలబడడానికి కారణం దేశంలోని ప్రభుత్వ రంగ బ్యాంకులేనని ఆయన పేర్కొన్నారు. హైదరాబాద్ కాచిగూడలోని కామ్రేడ్ పొట్లూరి నాగేశ్వరరావు సభా ప్రాంగణం (మ్యాడం అంజయ్య హాల్) లో జరుగుతున్న ఆంధ్రప్రదేశ్ తెలంగాణ బ్యాంక్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ (ఏపీటీబీఈఎఫ్) 30వ త్రై వార్షిక మహాసభలలో రెండవ రోజు ఆదివారం ప్రతినిధుల సభను ఉద్దేశించి కూనంనేని సాంబశివరావు ప్రసంగించారు. వేదికపై అఖిల భారత బ్యాంక్ ఎంప్లాయిస్ అసోసియేషన్ (ఏఐబీఈఏ) ప్రధాన కార్యదర్శి సిహెచ్.వెంకటాచలం, ఏపీటీబీఈఎఫ్ అధ్యక్షులు టి.రవీంద్రనాథ్, ఏఐబీఈఏ జాతీయ కార్యదర్శి, ఏపీటీబీఈఎఫ్ ప్రధాన కార్యదర్శి బి.ఎస్. రాంబాబు, ఏఐబీఈఏ జాతీయ సంయుక్త కార్యదర్శి వంక ఉదయ్ కుమార్, ఏపీటీబీఈఎఫ్ సంయుక్త కార్యదర్శి పి.వి. కృష్ణారావు ఆశీనులయ్యారు. కూనంనేని సాంబశివరావు మాట్లాడుతూ ప్రభుత్వ రంగ బ్యాంకుల ఉద్యోగులు పాలకుల కనుసన్నల్లో పనిచేయకుండా, నిజాయితీగా నిలబడి తమ కర్తవ్యాన్ని నిర్వర్తిస్తుండడం వల్లనే జాతీయ బ్యాంకులు మనుగడను సాగిస్తున్నాయన్నారు. రాజకీయాలు, ట్రేడ్ యూనియన్లు వేర్వేరు కాదని, రాజకీయాల ఆధారంగానే చట్టాలు వస్తాయని, చట్టాలు మారకుండా హక్కులు, ప్రయోజనాల పరిరక్షణ సాధ్యం కాదని, చట్టాలలో మార్పుల కోసం ప్రభుత్వాలపై ట్రేడ్ యూనియన్లు వత్తిడి తీసుకురావాల్సిన అవసరం ఉందన్నారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం బడా కార్పొరేట్ కంపెనీలకు, గుత్తేదారులకు ఊడిగం చేస్తూ పెట్టుబడిదారి అనుకూల విధానాలతో చట్టాలను చేస్తున్నదని, ప్రభుత్వ రంగ బ్యాంకులను ప్రైవేటీకరించేందుకు కుట్రలు చేస్తున్నదని ఆయన విమర్శించారు. ఇలాంటి చర్యలకు వ్యతిరేకంగా ఆర్థిక రంగంలో సైనికులైన బ్యాంకింగ్ ఉద్యోగులు కార్యాచరణతో ఉద్యమించాలన్నారు. ప్రభుత్వాలు జీఎస్టీ పేరుతో శ్రమజీవులను దోపిడీ చేస్తూ బడా పెట్టుబడిదారులకు రుణాలను మాఫీ చేస్తున్నాయని, ఈ వ్యవస్థ మారాలని, అందు కోసం సమాజంలోని శ్రమజీవులంతా ఐక్యంగా ఉద్యమించాలన్నారు. పాలకుల తిరోగమన, ప్రజా వ్యతిరేక విధానాలను ఎదుర్కొనేది కమ్యూనిస్టులేనని ఆయన స్పష్టం చేశారు. గతంలో బ్యాంకుల జాతీయకరణ కోసం పిలుపునిచ్చింది. అందు కోసం ఉద్యమించింది కూడా కమ్యూనిస్టులేనని ఆయన గుర్తు చేశారు. భారతదేశంలో కమ్యూనిస్టులు అధికారంలో లేరని నిరుత్సాహపడాల్సిన అవసరం లేదని, ప్రస్తుతం ప్రపంబ్యాప్తంగా మూడవ వంతు దేశాల్లో కమ్యూనిస్టు పార్టీల ప్రభుత్వాలు అధికారంలోకి వచ్చాయని గుర్తు చేశారు. కుల, మతాలను రెచ్చగొట్టి బిజెపి అధికారంలోకి వచ్చిందని, కుల, మతాల పేరుతో కాకుండా, ఎన్నికల్లో ఒక్క రూపాయి ఖర్చు చేయకుండా ప్రజా సంక్షేమమే ఎజెండాగా ఎన్నికల్లో పోటీ చేసేందుకు ముందుకు రావాలని బీజేపీని ఆయన సవాల్ చేశారు.

## ఎస్ఐ రమేష్ బాబుకు ఉత్తమ అవార్డు



**విశ్వంభర, నెల్లికుదురు:** మహబూబాబాద్ జిల్లా నెల్లికుదురు ఎస్ఐ చిర్ర రమేష్ బాబును ఉత్తమ అవార్డు వరించింది. గణతంత్ర దినోత్సవం పురస్కరించుకొని పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఇచ్చే పురస్కారం ఆదివారం జిల్లా కేంద్రం మానుకోటలో ప్రభుత్వ విప్ రామచంద్రు నాయక్, ఎంపీ బలరాం నాయక్, ఎమ్మెల్యే డా.మురళీ నాయక్, కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్, ఎస్పీ రామ్నాథ్ కేతన్ చేతుల మీదుగా ఎస్ఐ రమేష్ బాబు అందుకున్నారు. ఈ సందర్భంగా పురస్కార గ్రహీత ఎస్సై మాట్లాడుతూ.. అవార్డుతో కర్తవ్య నిర్వహణ లో మరింత జాగరూకత, బాధ్యత పెరిగినట్లయిందన్నారు.

## అంకుంగ గువా పర్వతం ఎక్కిన బోరంపేట వాసి



**విశ్వంభర, కూకట్ పల్లి:** తెలంగాణ రాష్ట్రం హైదరాబాద్ నగరంలోని బోరంపేట్ కు చెందిన యువకుడు పలుపునూరి తులసి రెడ్డి గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని దక్షిణాఫ్రికాలోని అత్యంత ఎత్తైన పర్వతం అకోంకాగువా 6961 మీటర్లు అదిరోహించి జాతీయ జెండాను ఎగుర వేశాడు. ప్రపంచంలో కఠిన పర్వత శిఖరాలలో ఈ శిఖరం ఒకటిగా ఇప్పటికే పేరుగాంచింది.. మానసిక స్థిరత్వం, పట్టుదలతో తులసి రెడ్డి పర్వతారోహన ఈ నెల 22న మధ్యాహ్నం 2గంటలకు పూర్తి చేశాడు. ఈయన గతంలో ఆఫ్రికా అత్యంత ఎత్తైన పర్వతలను కిల్లి మంజారో (5895) యూరప్ లో అత్యంత ఎత్తైన ఎల్బస్ పర్వతం (5642) శిఖరాలను కూడా అధిరోహించాడు. ఈ ఏడాదిలో ఎవరెస్ట్ శిఖరాన్ని కూడా అధిరోహించి లక్ష్యాన్ని చేరుకుంటానంటున్నాడు.

## సంక్షేమ పథకాలు ప్రారంభం



**విశ్వంభర, నెల్లికుదురు:** ప్రజాపాలన సంక్షేమ పథకాలు మండలంలోని హేమ్లు తండాలో శుక్రవారం కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, రైతు భరోసా అధికారులు ప్రారంభించారు. ఈ సందర్భంగా స్పెషలా ఫీసర్ జినుగు మరియన్న, తహసీల్దార్ కోనిచింతల రాజు ఎంపీడీవో బాలరాజు మాట్లాడుతూ. ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఎంసీఓ బానోతు పద్మ, ఎంఏఓ షేక్ యాస్మిన్, పంచాయతీ కార్యదర్శి చందన, కాంగ్రెస్ పార్టీ జిల్లా నేత నాయిని సత్యపాల్ రెడ్డి, వివిధ గ్రామాల పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## మున్సిపాలిటీలలో ఆర్డీవో స్థాయి పాలన

**విశ్వంభర, ఘట్కేసర్:** రాష్ట్రంలోని 130 మున్సిపాలిటీల పాలకవర్గాల పాలన ఆదివారం ముగియనున్న తరుణంలో సోమవారం నుంచి ప్రత్యేకాధికారుల పాలనలోకి వెళ్లనున్నాయి. ప్రత్యేకాధికారుల నియామకానికి సంబంధించిన ఫైల్ ఇప్పటికే సీఎం రేవంత్ రెడ్డి కి చేరింది. ఉత్తర్వులు కూడా సోమవారం నాటికి వెలువడే అవకాశం ఉందని పురపాలకశాఖ అధికారులు చెప్పారు. నగరపాలక సంస్థలకు ప్రత్యేకాధికారులుగా కలెక్టర్లను మున్సిపాలిటీలకు ఆర్ డీఓ స్థాయి అధికారిని ప్రత్యేకాధికారిగా నియమించనున్నారు.

## జర్నలిస్టులకు ఇండ్లు, స్థలాలు ఇస్తాం: వేం నరేందర్ రెడ్డి

**విశ్వంభర, నెల్లికుదురు:** మహబూబాబాద్ జిల్లా నెల్లికుదురు మండలం జర్నలిస్టులకు త్వరలోనే ఇండ్లు, ఇండ్ల స్థలాలను ఇచ్చేందుకు కృషి చేస్తానని ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి తెలిపారు. ఆదివారం ఆయన కేసముద్రం వెళ్తున్న క్రమంలో నెల్లికుదురు క్రాస్ వద్ద మండల ప్రింట్, ఎలక్ట్రానిక్ జర్నలిస్టులు వేం నరేందర్ రెడ్డి ని కలిసి ఇంటి స్థలాలు, ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని అభ్యర్థించారు. ఈ మేరకు ఆయన సానుకూలంగా స్పందించి హామీ ఇచ్చారు. కార్యక్రమంలో జర్నలిస్టులు గొల్లపల్లి విజయ్ బాబు, బొడ్డు అశోక్, పంజాల వాసుదేవ గౌడ్, మద్ది వెంకటేశ్వర్లు, హెచ్ మహేందర్, మల్యాల నరసయ్య, బైరు శ్రీనివాస్ గౌడ్, బొలగాని యాకయ్య గౌడ్, మస్కపురి సుధాకర్, కుమార్, సింగారం ప్రసాద్, జగన్ యాదవ్, జిలకర శ్రీధర్, నగేష్, చెదల యాకాంతం తదితరులు పాల్గొన్నారు.



## జాతీయ పథకాన్ని ఎగరవేసిన రెడ్ క్రాస్ చైర్మన్




**విశ్వంభర, హనుమకొండ:** గణతంత్ర దినోత్సవం సందర్భంగా హనుమకొండ జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ డాక్టర్ విజయచందర్ రెడ్డి ఆధ్వర్యంలో పాలకవర్గం రెడ్ క్రాస్ ఆవరణలో జాతీయ పతాకా విష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రెడ్ క్రాస్ చైర్మన్ డాక్టర్ విజయచందర్ రెడ్డి మాట్లాడుతూ 76 వ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియచేస్తూ ఈ సంవత్సరం థీమ్ "స్వర్ణ భరత్", "వారసత్వ భరత్", "వికసిత భారత్" అనుసరిస్తూ ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ హనుమకొండ అభివృద్ధి చెందుతుందని, అదేవిదంగా డిస్ట్రిక్ట్ డిజాబిలిటీ రీహాబిలిటేషన్ సెంటర్ హనుమకొండ రెడ్ క్రాస్ సొసైటీను సెలెక్ట్ చేశారని తెలిపారు. పోలీస్ పెరేడ్ గ్రౌండ్లో జరిగిన అవార్డుల ప్రదానోత్సవంలో హన్మకొండ రెడ్ క్రాస్ సొసైటీ తరుపున హన్మకొండ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా పాలకవర్గసభ్యులు డాక్టర్ సుధాకర్ రెడ్డి, చెన్నమనేని జయశ్రీ, రెడ్ క్రాస్ సిబ్బంది, టెక్నిషియన్స్ రజాకర్, ఆనంద్ కుమార్ కలెక్టర్, రెడ్ క్రాస్ సొసైటీ అధ్యక్షులు ప్రావీణ్య చేతులమీదుగా అందుకున్నారు. రెడ్ క్రాస్ ఆవరణలో జరిగిన అవార్డుల ప్రదానోత్సవంలో రెడ్ క్రాస్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ మొహమ్మద్ తాహేర్ మసూద్, సిబ్బంది టెక్నికల్ సూపర్ వైజర్ సురేష్, బ్లడ్ డోనార్ మోటివేటర్ శ్రీనివాస్, కంప్యూటర్ ఆపరేటర్ గుల్లెపెల్లి శివకుమార్, ఫార్మసిస్ట్ గంగాధర్, డ్రైవర్ రమేష్, ఏ.ఎన్.ఎం.లు సునీత, వాచ్ మన్ పోశాలు, రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ డాక్టర్ విజయచందర్ రెడ్డి పాలకవర్గం చేతులమీదుగా ప్రశంసా పత్రాలు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ డాక్టర్ విజయచందర్ రెడ్డి, కోశాధికారి బొమ్మినేని పాపిరెడ్డి, రాష్ట్ర మేనేజింగ్ కమిటీ సభ్యులు ఈ.వీ శ్రీనివాస్ రావు, జిల్లా పాలకవర్గ సభ్యులు పుల్లూరు వేణు గోపాల్, పొట్లపల్లి శ్రీనివాస్ రావు, డాక్టర్లు సుధాకర్ రెడ్డి, కిషన్ రావు, మదన్ మోహన్ రావు, మహమద్, తహ మసూద్, జీవితకాల సభ్యులు సరోత్తంరెడ్డి, అనితా రెడ్డి, రాంచందర్ రావు, చలపతి, డాక్టర్ వీరా రెడ్డి, వీసం రమణారెడ్డి, రెడ్ క్రాస్ సిబ్బంది, జీవితకాల సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఉత్కృష్ట సేవా పథకం అందుకున్న నీర్నెముల వాసి

**- ఆర్ఐ నోముల నర్సయ్య**



**విశ్వంభర, రామన్నపేట:** యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండలం నీర్నెముల గ్రామానికి చెందిన ఆర్ఐ నోముల నరసయ్య (రిజర్వుడు ఇన్స్పెక్టర్) యూసుఫ్ గూడ, కేంద్ర ప్రభుత్వం అందించే ఉత్కృష్ట సేవా పథకం జనవరి 26 రిపబ్లిక్ డే సందర్భంగా ఫస్ట్ బెటాలియన్ కమాండెంట్ యూసుఫ్ గూడ టీజీఎస్పీ మురళీకృష్ణ చేతుల మీదుగా అందుకున్నారు. తాను ఈ ఉత్కృష్ట సేవా పథకం పొందడం చాలా గర్వంగా ఉంది అని ఆర్ఐ నోముల నరసయ్య తెలిపారు. నోముల నర్సయ్య చిన్ననాటి నుంచి ఎన్నో కష్టాలను ఎదుర్కొంటూ చిన్నచిన్న కూలీ పనులు చేస్తూ హాస్టల్లో ఉంటూ, వారి కుటుంబాన్ని పోషిస్తూ ఆర్థికంగా చితికి పోయిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ యొక్క సిద్ధాంతాలను బలంగా నమ్మి కష్టపడి చదివి 12వ బెటాలియన్ లో కానిస్టేబుల్ గా సెలెక్ట్ అయి నేడు యూసుఫ్ గూడ ఆర్ఐ గా విధులు నిర్వహిస్తున్నాడు. అతనిని ఆదర్శంగా తీసుకొని గ్రామంలో పదిమందికి పైగా పోలీసు ఉద్యోగాలు పొందినారు. వారి కుటుంబంలో ఇద్దరు సోదరులు, వారి కుటుంబ సభ్యులు గవర్నమెంట్ ఉద్యోగంలో ముందుకు సాగడం కేవలం ఆయన యొక్క కృషి ఫలితమే. ఎన్నో కష్టాలను ఓర్చుకొని పదిమందికి ఆదర్శంగా నిలుస్తూ జనవరి 26 సందర్భంగా కేంద్ర ప్రభుత్వం అందించే ఉత్కృష్ట సేవా పథకం పొందడం తమ గ్రామానికి, మండలానికి చాలా గొప్ప విషయమని, గత జూన్ 2న ఉత్తమ పోలీస్ అవార్డు తీసుకోవడం కూడా చాలా గర్వకారణం అని గ్రామ ప్రజలు, నర్సయ్య స్నేహితులు, బంధువులు, కుటుంబ సభ్యులు ఆనందం తెలిపినారు.

## నాలుగు పథకాలను ప్రారంభించిన ఎమ్మెల్యే వీరేశం



**విశ్వంభర, రామన్నపేట:** యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండలం ఉత్తటూరు గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ప్రజా ప్రభుత్వ ప్రతిష్టాత్మక పథకాలైన రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల పథకాలను నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం 26 ఆదివారం గణతంత్ర దినోత్సవం సందర్భంగా ప్రారంభించారు. అనంతరం లబ్ధిదారులకు నియామక పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల ప్రభుత్వ అధికారులు, మండల ముఖ్య నాయకులు, గ్రామ ప్రజలు, లబ్ధిధారులు తదితరులు పాల్గొన్నారు.

### లబ్ధిదారులకు అర్హత పత్రాలను అందజేసిన అధికారులు

**జనగామ:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ప్రవేశపెట్టిన రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలను నేటి నుంచి శ్రీకారం చుట్టగా ఆదివారం జనగామ జిల్లా దేవరుప్పుల మండలం, మాధపురం లకావత్ తండా(తూర్పు)లో పైలట్ ప్రాజెక్టుగా అర్హత గల రైతులకు రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డుల లబ్ధి దారులకు అర్హత పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి శ్రీధర్ రావు, తహసీల్దార్ ఎం, మహిపాల్ రెడ్డి, నాయబ్ తహసిల్దార్, వ్యవసాయాధికారి, ఎంపీఓ, ఏపీఓ మండల రెవెన్యూ అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, తదితరులు పాల్గొన్నారు.




## ఆరు నూరైనా హామీలు అమలు చేస్తాం

**- కసిరెడ్డి నారాయణరెడ్డి**

**విశ్వంభర, ఆమనగల్లు :** ఆమనగల్ మండలంలోని పోలే పల్లి గ్రామపంచాయతీ లో సంక్షేమ పథకాలైన రైతు భరోసా, కొత్త రేషన్ కార్డు లు రైతు ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్ల పథకాలు గణతంత్ర దినోత్సవ సందర్భంగా కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో ఆరు నూరైనా ఇచ్చిన హామీ 6 హామీలను తప్పకుండా కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేరుస్తుందని ఆ దిశగా ప్రయాణిస్తున్నామని ప్రజల అండదండలు ఉంటే మరిన్ని అభివృద్ధి పనులు చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ శ్రీపతి శ్రీనివాస్ రెడ్డి, మార్కెట్ చైర్మన్ గీతా నరసింహ, మండల అధ్యక్షుడు జగన్, అధికారులు ప్రజాప్రతినిధులు, మండల కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## శివ రెడ్డి పల్లిలో ప్రజాపాలన గ్రామసభ




**విశ్వంభర, దోమ :** దోమ మండల పరిధిలోని శివ రెడ్డి పల్లి గ్రామంలో ఆదివారం ప్రజా పాలన గ్రామసభ కార్యక్రమంలో ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రేషన్ కార్డులు జారీ అనేది నిరంత ప్రక్రియ అని అన్నారు. రాష్ట్రంలో 40 లక్షల మందికి కొత్త రేషన్ కార్డులు ఇవ్వబోతున్నామని తెలిపారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్ల పాలనలో ఆరు లక్షల రేషన్ కార్డులు కట్ చేశారని అన్నారు. ప్రజా ప్రభుత్వంలో వాళ్ళు చేసిన తప్పులు అప్పులను సరిచేసుకుంటూ అర్హులైన ప్రతి కుటుంబానికి కొత్త రేషన్ కార్డు అలాగే ఆత్మీయ భరోసా పథకం కింద భూమిలేని నిరుపేదలకు సంవత్సరానికి 12,000 చొప్పున ఇవ్వబోతున్నామని, అర్హులైన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇవ్వటం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఎస్ఓ హనుమంతరావు, ఎంపీడీవో మహేష్ బాబు, ఎంఈఓ వెంకట్, ఎమ్మార్వో పురుషోత్తం,ఎంపీఓ సోమలింగం, మండల వ్యవసాయ అధికారి ప్రభాకర్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు విజయ్ కుమార్ రెడ్డి, మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి, మాజీ సర్పంచ్ నరేందర్ రెడ్డి, డీసీసీ కార్యదర్శి రమేష్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## వృత్తిపై ఆధారపడ్డ నేతన్నలంతా ఐక్యంగా ఉండాలి

**విశ్వంభర, హైదరాబాద్:** ముషీరాబాద్ నియోజకవర్గ పద్మశాలి సంఘం సమావేశంలో పాల్గొన్న మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ నేత వృత్తిని ఆధారం చేసుకునే నేతన్నలంతా ఐక్యంగా ఉండాలని, రాజకీయంగా నేతన్నల భాగస్వామ్యం కోసం మనం బలహీన వర్గాలమంతా ఐక్యంగా పని చేయాలని అన్నారు. అధికారంలో గమ్యం చేరేటప్పుడు మాత్రం ఎక్కడికక్కడ విచ్చినమై ఐక్యంగా ఉండలేకపోతున్నమని, మనం పోటిలో లేకపోతే పోటిలో ఉన్న వారికి మద్దతుగా నిలవాలని, మనం ఏది సాధించాలన్న అధికారమనే తాలన్ని అందుకోవాలని మంత్రి పొన్నం తెలిపారు. పార్టీలు ఏవైనా నేతన్నల భాగస్వామ్యం చట్ట సభల్లో, స్థానిక సంస్థల ఎన్నికల్లో ఐక్యంగా ఉండి సామాజికంగా, విద్యా పరంగా రాజకీయంగా ఎదగాలంటే పిడికిలి బిగించి ఐక్యంగా ఉండాలన్నారు. రాహుల్ గాంధీ చెప్పినట్టు ఎవరికెంతో వారికంత న్యాయం జరుగుతుంది. ఇప్పటికే సమగ్ర ఇంటింటి కుటుంబ కుల సర్వే జరిగింది. రాబోయే కాలంలో ప్రభుత్వం నుండి వచ్చే పథకాలు ఎవరేంతో వారి కంత అనేవిధంగా అందరికీ న్యాయం జరుగుతుంది. గీత, నేత కలిస్తే మనం సాధించనిది ఏమి ఉండదు అని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నాడు.



# నేతన్న, గీతన్న కలుపుకుపోతే రాజ్యాధికారాన్ని సాధిస్తాం

- ఐక్యంగా లేకపోతే ఏమి సాధించలేం
- నేతన్నల ప్రాతినిధ్యం చట్ట సభలలో , స్థానిక సంస్థలలో ఉండే విధంగా ఐక్యంగా ఉండాలి
- పద్మశాలీలకు ఏ కష్టమొచ్చినా నేను ముందుంటా : మంత్రి పొన్నం
- ఇందిరా పార్క్ లో ఘనంగా పద్మశాలి మేళా



**విశ్వంభర, హైదరాబాద్ :** ఇందిరాపార్క్ లో జరిగిన పద్మశాలి మేళా కార్యక్రమంలో ముషీరాబాద్ నియోజకవర్గ పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో అధ్యక్షుడు అతినగరం సుధేష్ అధ్యక్షతన ప్రజా చైతన్య వేదిక సమావేశం నిర్వహించారు. ఈ మేళా కు మంత్రి పొన్నం ప్రభాకర్ ముఖ్య అతిధిగా పాల్గొని ప్రసంగించారు. సేవ , సామాజిక , ఆర్థిక , రాజకీయ చైతన్యం లక్ష్యమే దిశగా ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమం చాలా గొప్ప కార్యక్రమమని ఇంత మంది పద్మశాలీలు ఒక్కచోట చేరి తమ బలాన్ని చూపించుకోవడం గొప్ప విషయమని అన్నారు. నేతన్న , గీతన్న కలిసి అన్ని బలహీన వర్గాలను కలుపుకొని పోతే రాజ్యాధికారం సాధిస్తామని అన్నారు. ఐక్యంగా లేకపోతే ఏమి సాధించలేమని , నేతన్నల ప్రాతినిధ్యం చట్ట సభలలో , స్థానిక సంస్థలలో ఉండే విధంగా ఐక్యంగా ఉండాలని అన్నారు. నేతన్నలకు ఎలాంటి కష్టమొచ్చినా , సమస్య వచ్చిన బలహీన వర్గాల బిడ్డగా ఈ రాష్ట్రంలో మంత్రి గా ఉన్న మీఅందరికి అండగా ఉంటానని సభా ముఖంగా తెలియజేస్తున్నాను. కుల గణన సేకరణ జరిగింది, ఎవరెంత వారికి అంత అదే విధంగా ముందుకు వెళ్తామని , బీసీల ఐక్యతను చాటుతూ ముందుకు వెళ్లాలని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు.

తెలంగాణ రాష్ట్ర ఖనిజాభివృద్ధి సంస్థ చైర్మన్ ఈరవత్రి అనిల్ మాట్లాడుతూ 40 ఏళ్ల నుంచి బ్రేక్ లేకుండా ప్రతేడాది నిర్విరామంగా నిర్వహిస్తున్న సంఘ సమావేశంలో పాల్గొనడం సంతోషాన్నిచ్చింది. పద్మశాలిల బలం ఎంతో సమాజానికి, రాజకీయ పార్టీలకు తెలియ చెప్పాలనే విషయాన్ని సభలో చెప్పడంతో పాటు రాజ్యాధికారంలో పద్మశాలీల భాగస్వామ్యం ఉంటే కలిగే ప్రయోజనాలను వివరించారు. ముషీరాబాద్ లో పద్మశాలీల బలమెక్కువ. ఈ నియోజకవర్గంలో 55 వేల మంది ఉన్నారు. ఇలాంటి సమావేశాల వల్ల పద్మశాలీల బలం తెలుస్తుందని అన్నారు. పద్మశాలీలకు ముషీరాబాద్ టిక్కెట్ ఇచ్చే బాధ్యతను మంత్రి ప్రభాకరన్న, నేను బాధ్యత తీసుకుంటామని సమావేశంలో తెలిపారు. రాజ్యాధికారంలో పద్మశాలీల భాగస్వామ్యం లేదు. ఏ పని కావాలన్నా వేరే వాళ్ల దగ్గరకే వెళ్లాల్సి వస్తోంది. పద్మశాలీల్లో నాయకత్వం పెంచుకోవాలి. నాయకులను తయారు చేసుకోవాలి. ఈ దిశగా ప్రతి పద్మశాలీ ఆలోచన చేయాలని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో పద్మశాలీలకు సముచిత స్థానం దక్కేలా చూడాలి. ఎంత మంది ఉన్నామో.. అన్ని సీట్లు మనకు రావాలని అన్నారు.

తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కమర్తపు మురళి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో 25 లక్షల మంది పద్మశాలీలు ఉన్నారు. చాలా చోట్ల బలమైన సామాజిక వర్గంగా ఉన్నాము. నేటి ప్రభుత్వంలో అన్ని విధాలుగా నేతన్నల సమస్యలు పరిష్కరిస్తూ అండగా ఉంటుందని అన్నారు. ఇంత పెద్ద ఎత్తున జరిగిన ఈ మేళా పద్మశాలీల ఐక్యతకు నిదర్శనం అని అన్నారు. అలాగే రాజకీయంగా అన్ని పదవులలో పద్మశాలీలకు ప్రాధాన్యత కల్పించాలని అన్నారు.

అలాగే మాజీ రాజ్యసభ సభ్యులు రాపోలు ఆనంద భాస్కర్ మాట్లాడుతూ సామాజిక చైతన్యాన్ని , ఔన్నత్యాన్ని కొనసాగిస్తూ గత 46 సం .. రాలుగా ఈ మహోత్తర కార్యక్రమాన్ని దిగ్విజయంగా కొనసాగిస్తూ ముషీరాబాద్ పద్మశాలి సంఘం ఒక కమిటీగా ఏర్పడి సుధేష్ కార్యక్రమం చేయడం గొప్ప విషయం. పద్మశాలీల ఐక్యత ప్రస్తుత కాలంలో ఎంతో అవసరం ఉందని అన్నారు. కులాల మధ్య ఉన్న వైరుధ్యం ప్రక్కన పెట్టి , పద్మశాలీల ఎదుగుదలకు ప్రతిఒక్కరు పాటు పడాలని అన్నారు. త్వరలో స్థానిక సంస్థల ఎన్నికలు ఉన్నాయి . మన వాటా ఎంత అని, మన బలం ఏమిటో చూపించుకోవాలి.

బొల్ల శివ శంకర్ మాట్లాడుతూ పద్మశాలీలు రాజకీయంగా ఎదగకపోతే మనుగడ కష్టం అవుతుంది. రాజకీయాల్లో పద్మశాలీలు అందరు ఐక్యంగా ఉండి మన హక్కులను సాధించుకుందాం. రాబోయే కాలంలో కొండా లక్ష్మణ్ బాపూజీ ఆశయాలతో బీసీ ఉద్యమంలో సమిధులై పోరాటం చేయాలి. చట్ట సభలలో ప్రస్తుత ప్రభుత్వం పద్మశాలీలకు ప్రాధాన్యత కల్పించి , చేనేత , పద్మశాలి , పవర్ లూమ్ కార్పొరేషన్స్ ఏర్పాటు చేయాలనీ , మంత్రి వర్గంలో పద్మశాలీలకు చోటు కల్పించాలి అని అన్నారు. ప్రజా చైతన్య వేదిక కమిటీ సభ్యులు మంతెన దశరథం , ప్రధాన కార్యదర్శి బొమ్మల సతీష్ , కోశాధికారి సోమ సతీష్, మహిళా సంఘం బోనం ఊర్మిల , అర్చనపల్లి సుజాత , సుమ సతీష్ , బోనం బన్నీ , పద్మశాలి కుల బాంధవుల సమీకరణ కోఆర్డినేటర్, గ్రేటర్ హైదరాబాద్ పద్మశాలి సంఘం ప్రధానం కార్యదర్శి కల్లేపల్లి రాజు నేత లు అతిధులుగా ఈ కార్యక్రమంలో బండారు విజయలక్ష్మి , సంగిశెట్టి జగదీష్ , రోషం బాలు , కల్లేపల్లి రాజు నేత , గుంటక రూప, వనం దుశ్యంతల , సీత ఆంజనేయులు, కార్పొరేటర్లు , పలువురు పద్మశాలి సంఘ నాయకులు , చేనేత నాయకులు పాల్గొన్నారు .

## జాతీయ జెండాను ఎగురవేసిన ఎస్పీ సన్ ప్రీత్ సింగ్



**విశ్వంభర, సూర్యాపేట:** గణతంత్ర దినోత్సవం సందర్భంగా సూర్యాపేట జిల్లా పోలీస్ కార్యాలయం లో జాతీయ జెండాను ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ ఎగురవేశారు. ఈ సందర్భంగా సిబ్బందికి మిఠాయిలు పంచి గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపినారు. ఎస్పీ వెంట ఏఆర్ అదనపు ఎస్పీ జనార్ధన్ రెడ్డి, డీఎస్పీ రవి, డీఎస్పీ నరసింహ చారి, స్పెషల్స్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ నాగభూషణం, సూర్యాపేట పట్టణ ఇన్స్పెక్టర్ వీర రాఘువులు, రూరల్ సీఐ రాజశేఖర్, పోలీసు సంఘం అధ్యక్షులు రామచందర్ గౌడ్, ఆర్ఎస్ఐ లు సురేష్, అశోక్, సాయిరాం, సిబ్బంది ఉన్నారు.

## జర్నలిస్టులు రాజ్యాంగ విలువలు పెంపొందించే విధంగా పనిచేయాలి



**విశ్వంభర, ఘట్కేసర్:** మేడ్చల్ జిల్లా ఘట్కేసర్ ప్రెస్ క్లబ్ లో ఆదివారం నిర్వహించిన 76వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా ప్రెస్ క్లబ్ కు భారత రాజ్యాంగం పుస్తకం, పురపాలక చట్టం 2019, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జీవిత చరిత్ర, మన చట్టాలు బుక్ తదితర పుస్తకాలను ఆర్గనైజేషన్ ఉపాధ్యక్షుడు మేకల పద్మారావు తో కలసి అందించడం జరిగింది. ఈ మేరకు యాదగిరి మాట్లాడుతూ ప్రజా సమస్యలను వెలికితీసే కథనాలు రాసి ప్రజలకు, ప్రభుత్వాలకు వారధిగా ఉంటూ జర్నలిజం విలువలు కాపాడాల్సిన అవసరం ఎంతైనా ఉందని, ప్రతి జర్నలిస్టు భారత రాజ్యాంగంతో పాటు మారుతున్న పరిస్థితులకు అనుకూలంగా చట్టాలపై అవగాహన పెంపొందించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో టీయూడబ్ల్యూజే ఐజేయూ జిల్లా కార్యవర్గం సభ్యులు వేముల గోవింద్ రాజ్, ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు కొండకాళ్ళ నర్సింహా, ఉపాధ్యక్షుడు నామాల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి గుర్రం రమేష్, కోశాధికారి లంబ రాజు యాదవ్, సీనియర్ జర్నలిస్టులు లింగాల భుపాల్, కేతం రమేష్, చింతల నిరంజన్, సల్లూరి నర్సింగ్ రావు, గంట సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## లబ్ధిదారులకు ప్రజా పాలన ఆర్డర్ కాపీ అందజేసిన అధికారులు




**విశ్వంభర, జూలూరుపాడు:** ప్రజా పాలనలో భాగంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలూరుపాడు మండల కేంద్రంలోని అనంతారం గ్రామంలో అర్హులైన లబ్ధిదారులకు ఆర్డర్ కాపీలను అధికారులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జూలూరుపాడు ఎంపీడీవో కరుణాకర్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ప్రవేశపెట్టిన ప్రజా పాలనలో భాగంగా అర్హులైన లబ్ధిదారులను ఎంపిక చేసి ఇందిరమ్మ ఇల్లు రైతు భరోసా, ఇందిరమ్మఆత్మీయ భరోసా పథకం ద్వారా లబ్ధిదారులకు ఆర్డర్ కాపీలు ఇవ్వడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. రేషన్ కార్డు నిరంతర ప్రక్రియని రానివారు. ఎవరైనా ఉంటే అప్లికేషన్ పెట్టుకున్న వారికి ఇస్తామని ఆయన పేర్కొన్నారు. అనంతరం అధికారులను గ్రామస్తులు సన్మానించారు. ఈకార్యక్రమంలో మండల స్పెషల్ ఆఫీసర్ రుక్మిణి దేవి, తహసీల్దార్ స్వాతి బిందు, ఎం పీ ఓ తులసిరాం, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## డా. వీరమల్ల లింగస్వామి గౌడ్‌కు సన్మానం



**విశ్వంభర, రామన్నపేట:** యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండలం కొమ్మాయిగూడెం గ్రామానికి చెందిన డాక్టర్ వీరమల్ల లింగస్వామి గౌడ్ ఇటీవల బెంగుళూరు యూనివర్సిటీ నుంచి డాక్టరేట్ పట్టా పొందారు. కొమ్మాయిగూడెం ప్రభుత్వ పాఠశాల గణతంత్ర వేడుకల్లో పాల్గొన్న డాక్టర్ లింగస్వామి గౌడ్ ను గ్రామ పెద్దలు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృంధం ఘనంగా సన్మానించారు. డాక్టర్ లింగస్వామి గౌడ్ మాట్లాడుతూ, ప్రతి మనిషికి ఒక లక్ష్యం ఉండాలని, ఆ లక్ష్యంతో ముందుకు సాగాలని చిన్ననాటి నుండి గ్రామానికి మంచి పేరు తేవాలన్న లక్ష్యంతో తన తల్లిదండ్రుల సహకారంతో ముందుకు సాగానని, తన యొక్క చిన్ననాటి కలను గ్రామ ప్రజల సహకారంతో సాధించినందుకు తాను చదువుకున్న పాఠశాలలో తనను సన్మానిస్తున్నందుకు చాలా గర్వంగా ఉందని అన్నారు.

## జర్నలిస్టు సత్యనారాయణ మృతికి టీడబ్ల్యూజేఎఫ్ సంతాపం



సీనియర్ పాత్రికేయుడు, ఉద్యమ నాయకుడు, మాజీ ఎమ్మెల్సీ ఆర్. సత్యనారాయణ అకాల మరణం పట్ల తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) ప్రగాఢ సంతాపం తెలియజేసింది. జర్నలిస్టుగా పనిచేస్తున్న సమయంలో దశబ్దాల పాటు జర్నలిస్టుల సమస్యలపై మెతుకు సీమ వర్కింగ్ జర్నలిస్టుల ఉద్యమంలో సత్యనారాయణ పోషించిన పాత్ర చిరస్మరణీయమని ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మామిడి సోమయ్య, బి. బసవపున్నయ్య పేర్కొన్నారు. మెదక్ జిల్లాలో జరిగిన అనేక సామాజిక ఉద్యమాలకు ఆయన అందించిన సహకారం మరచిపోలేనిదని, మెతుకు సీమ ప్రజల కన్నీటి గోసపై వార్త పత్రికల్లో ఆయన రాసిన వరుస కథనాలు నేటికి జిల్లాలో చర్చనీయాంశమని అన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఆరేండ్ల ఎమ్మెల్సీ పదవిని, ఆరు నెలల కాలంలోనే త్యాగం చేసిన ఘనత సత్యనారాయణకే దక్కిందని అన్నారు. సత్యనారాయణ మరణం జర్నలిస్టులకు, సామాన్య ప్రజలకు తీరని లోటని వారు పేర్కొన్నారు.

## రాష్ట్ర ప్రభుత్వం పథకముల ప్రారంభోత్సవ సభ



**విశ్వంభర, షాబాద్:** షాబాద్ మండలం ఎట్లఎర్రవల్లి గ్రామంలో తెలంగాణ ప్రభుత్వం నూతనంగా అమలుపరుస్తున్న పథకాలను రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎలుగంటి మధుసూదన్ రెడ్డి , సర్దార్ నగర్ మార్కెట్ కమిటీ చైర్మన్ పీసరి సురేందర్ రెడ్డి ప్రారంభించారు.మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం ఆరు గ్యారెంటీలను గ్యారంటీగా అమలు చేస్తాం. ఏళ్ల తరబడి పేదలు ఎదురుచూస్తున్న రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇల్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా తో పాటు ఎకరాకు 6000 రూపాయలు చొప్పున రెండు విడతలుగా రైతు భరోసా నేటినుంచి అందిస్తాం.ఈ కార్యక్రమంలో సర్దార్ నగర్ మార్కెట్ చైర్మన్ సురేందర్ రెడ్డి , గుడిమల్కాపూర్ మార్కెట్ వైస్ చైర్మన్ కావలి చంద్రశేఖర్ , మండల స్పెషల్ ఆఫీసర్ విజయకుమార్ రెడ్డి , ఎంపీడీఓ అపర్ణ ,డీటీ మధు, అగ్రికల్చర్ ఆఫీసర్ వెంకటేశం, డీఈ, ఎంపీఓ శ్రీనివాస్, పార్టీ నాయకులు, కార్యకర్తలు,గ్రామ ప్రజలు, పాల్గొన్నారు.

## ముగిసిన మున్సిపాలిటీ కార్యవర్గ పదవీకాలం



**విశ్వంభర, ఆమనగల్లు :** ఆమనగల్లు పురపాలక సంఘం కార్యవర్గం ఐదు సంవత్సరాల పదవీకాలం పూర్తి చేసుకున్న సందర్భంగా మున్సిపాలిటీ కార్యాలయం ఆవరణలో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి మున్సిపల్ కమిషనర్ వసంత అతిథిగా పాల్గొన్నారు. గణతంత్ర దినోత్సవ చివరి రోజు కావడంతో జండా ఆవిష్కరణ అనంతరం మున్సిపాలిటీ కార్మికులకు కౌన్సిలర్లకు శాలువా మరియు మెమొంటోలతో సన్మానించారు. కార్యక్రమంలో చైర్మన్ రాంపాల్ నాయక్, వైస్ చైర్మన్ దుర్గయ్య, కౌన్సిలర్లు, మున్సిపాలిటీ సిబ్బంది, కోఆప్షన్ మెంబర్ లు, తదితరులు పాల్గొన్నారు.

## సుజీవన్ వావిలాలకు ఘనంగా సన్మానం



**విశ్వంభర, షాద్ నగర్:** పట్టణ బ్రాహ్మణ సంఘం అధ్యక్షుడిగా ఎన్నికైన సుజీవన్ వావిలాల ను సన్మానించిన శ్రీనగర్ కాలనీ కాంగ్రెస్ నాయకులు పాపిరెడ్డి, చందు లాల్ , చౌలపల్లి విష్ణు వర్ధన్ రెడ్డి, రవి, నవీన్ రెడ్డి తదితరులు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ మిత్రుడైన వావిలాల సుజీవన్ రాజకీయపరంగా సమాజంలో మంచి పేరు ప్రఖ్యాతులు సంపాదించాడని, ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యలను తీర్చడంలో ముందుంటూ తనకంటూ ఒక ప్రత్యేక స్థానాన్ని ఏర్పరచుకున్నారని అలాంటి వ్యక్తిని బ్రాహ్మణ పరిషత్ షాద్నగర్ పట్టణ అధ్యక్షునిగా నియమించడం చాలా సంతోషంగా ఉందంటూ, ఆయనను సన్మానించడం ఆయన పట్ల మాకు ఉన్న అభిమానాన్ని చాటుతుందని, భగవంతుని ఆశీర్వాద బలంతో ఆయన మరిన్ని ఉన్నత పదవుల్లో కొనసాగాలని, అత్యంత ఉజ్వలమైన భవిష్యత్తును భగవంతుని దీవెనలతో ఆయన పొందాలని శ్రీనగర్ కాలనీవాసులు ఆకాంక్షించారు.

## ఆకట్టుకున్న డాగ్స్ స్క్వాడ్ ప్రదర్శన



**విశ్వంభర, సూర్యాపేట:** గణతంత్ర దినోత్సవ సందర్భంగా పోలీస్ పరేడ్ మైదానంలో ఏర్పాటు చేసిన స్టాల్స్ లో పోలీస్ శాఖ వారిచే ఏర్పాటు చేయబడిన ఆయుధాల ప్రదర్శన స్టాల్, డాగ్ స్క్వాడ్ ప్రదర్శన ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. నేరం చేసిన వారిని గుర్తించే హంటర్ పోలీస్ డాగ్, మాదకద్రవ్యాలు గుర్తించే రోలెక్స్ పోలీస్ డాగ్ అవి చేసే పని విధానం ప్రదర్శన అందరిని ఆకర్షించింది.

## ప్రభుత్వాలు భారత రాజ్యాంగాన్ని పకడ్బందీగా అమలు చేయాలి

**- ధర్మసమాజ్ పార్టీ జిల్లా కన్వీనర్ విజయ రామరాజు**



విశ్వంభర, సూర్యాపేట: కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగాన్ని కాగితాలకే పరిమితం కాకుండా పకడ్బందీగా అమలు చేయాలని ధర్మసమాజ్ పార్టీ జిల్లా కన్వీనర్ విజయ రామరాజు తెలిపారు. ఆదివారం భారత రాజ్యాంగం అమలు జరిగి 75 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా సూర్యాపేట జిల్లా కేంద్రంలోని రైతు బజార్ వద్ద గల అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగాన్ని పాఠ్యాంశాల్లో చేర్చాలన్నారు. ప్రతి విద్యా సంస్థలో ప్రార్థన సమయంలో ప్రియాంబుల్ పిఠికను చదవాలన్నారు. ప్రతి పౌరుడికి భారత రాజ్యాంగ పుస్తకాన్ని ఉచితంగా పంపిణీ చేయాలని కోరారు. ప్రతి సంవత్సరం భారత రాజ్యాంగం అమలైన రోజున భారత రాజ్యాంగ విలువలు ప్రతి పౌరుడికి తెలియజేయాలనే ఉద్దేశంతో అంబేద్కర్ చిత్రపటంతో రథయాత్ర నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రాజ్యాంగం అమలు జరిగిన రోజున జరుగు గణతంత్ర దినోత్సవ వేడుకల్లో రాజ్యాంగం రచించిన అంబేద్కర్ చిత్రపటం తో పాటు రాజ్యాంగ పీఠికను కూడా ఏర్పాటు చేయాలన్నారు. ఈ సందర్భంగా భారత రాజ్యాంగానికి కట్టుబడి ఉంటామంటూ ప్రతిజ్ఞచేశారు. ఈ కార్యక్రమంలో ధర్మ సమాజ పార్టీ జిల్లాకో కన్వీనర్ నిరంజన్ యాదవ్ జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ సైదులు నాగేంద్రబాబు, పేరాల శ్రీనివాస్, నాగార్జున, బూర్గుల భాస్కర్, సురపల్లి రమేష్, పెద్ద శ్రీనివాస్, వీరేష్, రాంబాబు, నవీన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్‌లో చేరిన కాంగ్రెస్ నాయకుడు



**విశ్వంభర, సూర్యాపేట:** ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం కొట్లాడి సాధించిన రాష్ట్రాన్ని అభివృద్ధిలో పరుగులు పెట్టించిన కేసీఆర్ పాలనే బాగుండేనని, ఒక్క ఏడాదిలోనే మార్పు పేరుతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ అవినీతిలో కూరుకుపోయిందని కాంగ్రెస్ వాది ఆవేదన వ్యక్తం చేశారు. పుట్టుకతో తమది కాంగ్రెస్ కుటుంబం అని, కాంగ్రెస్ నేతల తీరుతో కలత చెంది కేసీఆర్‌కు మద్ధతు తెలిపేందుకు బీఆర్ఎస్‌లో స్వచ్ఛందంగా చేరుతున్నట్లు చెప్పారు. ఆదివారం సూర్యాపేట ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మాజీ మంత్రి జగదీష్ రెడ్డి గణతంత్ర దినోత్సవ వేడుకల అనంతరం నూతనకల్ మండలం వెంకేపల్లికి చెందిన మారోజు ఏకాంబరాచారి కలిశారు. తాను మొదటి నుంచి రాజకీయాలకు దూరంగా ఉన్నా తమ కుటుంబాలు కాంగ్రెస్‌కు మద్ధతు ఇచ్చేవని చెప్పారు. క్షేత్ర స్థాయిలో కాంగ్రెస్ నేతల తీరు రాష్ట్ర వ్యాప్తంగా ప్రజలు పడుతున్న ఇబ్బందులు కలత చెందించాయని జగదీష్ రెడ్డితో చెప్పారు. కాంగ్రెస్ తీరుతో కేసీఆర్ పట్ల గౌరవం రెట్టింపైందని తిరిగి కేసీఆర్ అధికారంలోకి వచ్చే వరకు బీఆర్ఎస్‌లో పనిచేసేందుకు నిర్ణయించుకున్నామన్నారు. పార్టీలో క్రియాశీలకంగా పనిచేస్తానని చెప్పడంతో ఆయనకు గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

## పాక్స్ పాలకవర్గ సమావేశం



**విశ్వంభర, త్రిపురారం:** త్రిపురారం లో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయం లో పాక్స్ చైర్మన్ జయరాం నాయక్ ఆధ్వర్యంలో ఆదివారం పాలకవర్గం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తమ పాలకవర్గం పాలన చేపట్టి 5ఏళ్లు పూర్తి కావస్తున్న సమయంలో సహకార సంఘం ను లాభాల బాటలో నడిపిస్తూ రైతులకు దీర్ఘకాలిక, స్వల్పకాలిక రుణాలు మంజూరు చేస్తూ గత పాలక మండలి పాలన లో 4 కోట్లు ఉన్న ఆదాయం మా పాలన లో 6 కోట్లకు చేర్చమని అన్నారు. ఈ ఐదేళ్ళ పాలన లో ధాన్యం కొనుగోలు కేంద్రం ద్వారా వచ్చిన లాభం 80 లక్షలు అని తాము పాలన చేపట్టిన తరువాత 55 లక్షల వ్యయం తో నూతన బిల్డింగ్ నిర్మాణం చేసి బెజ్జికల్, రాగడప లో ఉన్న పాక్స్ కార్యాలయాలను బాగు చేసినట్లు తెలిపారు. పాత సహకార సంఘం భవనం , పాత గోదాం ను కూల్చి నాబార్డు లో జీరో వడ్డీకి నూతన బిల్డింగ్, గోదాం కోసం పాలక వర్గం తీర్మానం చేసిందని దానిపై కొందరు ఆరోపణలు చేయడం మంచిది కాదని అన్నారు. రైతుల కోసం పాక్స్ పని చేస్తుంది తప్పక ఒక్కరి స్వార్థం కోసం పని చేయదని సహకార సంఘం డైరెక్టర్లు అన్నారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు, అనుముల వెంకట్ రెడ్డి, సైదా నాయక్, మజ్జిగపు వెంకట్ రెడ్డి, అలివేలు, నూనె చెన్నాలు, నాగేందర్, కార్యాలయ సిబ్బంది సైదులు, గౌతమ్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

### దేశం ఎనర్జీ పరిశ్రమ రంగాలలో
## విప్లవాత్మక అడుగు వేయబోతుంది : చైర్మన్ సునీల్ జోషి




**విశ్వంభర, హైదరాబాద్:** భారతదేశం తన ఎనర్జీ పరిశ్రమ రంగాలలో ఒక విప్లవాత్మక అడుగు వేయబోతోందని ఆ సంస్థ చైర్మన్ సునీల్ జోషి అన్నారు. మహారాష్ట్రలోని నాగపూర్‌లో అదనపు బుటిబోరిలో దేశంలోని మొదటి లిథియం రిఫైనరీ , బ్యాటరీ తయారీ ఫ్యాక్టరీ నిర్మించబడనుంది అని ఈ అత్యంత ప్రాముఖ్యత కలిగిన ప్రాజెక్ట్ కోసం రూ. 42,532 కోట్ల భారీ పెట్టుబడి పెట్టబడుతుంది అని అన్నారు.భారతదేశం యొక్క ఎనర్జీ వనరులపై ఆధారపడటాన్ని తగ్గించి, గ్లోబల్ స్థాయిలో దేశం యొక్క స్థానాన్ని బలపరుస్తుంది అని తెలిపారు.500 ఎకరాల విస్తీర్ణంలో నిర్మించబడుతున్న ఈ ఫ్యాక్టరీ, లిథియం దిగుమతులపై ఆధారపడే పరిస్థితిని తగ్గించడానికి , దేశీయంగా ఒక బలమైన సరఫరా గొలుసును అభివృద్ధి చేయడానికి ఉద్దేశించబడింది.

ఈ ఫ్యాక్టరీ, ప్రతి సంవత్సరం 60,000 టన్నుల లిథియంను శుద్ధి చేయగల సామర్థ్యంతో పాటు 20 జీడబ్ల్యూహెచ్ బ్యాటరీలను ఉత్పత్తి చేసే సాంకేతికతతో రూపొందించబడుతుంది. ఇది భారతదేశ వాహనాలకు, ఇండస్ట్రీలకు, ఇళ్లకు అవసరమైన శక్తిని సమకూరుస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మేనేజింగ్ డైరెక్టర్ వేదాంశ్ జోషి పాల్గొన్నారు.

# కేసీఆర్ పేరు తీయకుండా ఒక్క ఉపన్యాసం అన్న ఇచ్చావా..

## సీఎం రేవంత్ రెడ్డిపై హరీశ్‌రావు సెటైర్లు



**విశ్వంభర, హైదరాబాద్:** కేసీఆర్ పేరు తీయకుండా ఒక్క ఉపన్యాసం అన్న ఇచ్చినవా అని సీఎం రేవంత్ రెడ్డిని హరీశ్‌రావు ప్రశ్నించారు. దావోస్ పోతే కూడా కేసీఆర్ యాది కోస్తున్నాదు నీకు అని అన్నారు. ఎంత సేపు ప్రతిపక్షాలను తిట్టుడు.. కేసీఆర్ ను తిట్టుడు తప్పా చేసిందేమి లేదంటే అది మీకు పరిపాలన చేతగాని తనానికి పరాకాష్ట అని విమర్శించారు. అప్పుడేమో దేవుళ్ల మీద ఒట్టు పెట్టి ముక్కోటి దేవుళ్లను మోసం చేసిండని.. ఈ రోజేమో గణతంత్ర దినోత్సవం సాక్షిగా అందరికీ ఇస్తానని చెప్పి మళ్ళీ కొందరికే అని అంబేద్కర్ ను కూడా మోసం చేశాడని రేవంత్ రెడ్డిపై మండిపడ్డారు.

ఆదివారం జరిగిన గజ్వేల్ – ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పాలకవర్గం అభినందన సభలో హరీశ్‌రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా హరీశ్‌రావు మాట్లాడుతూ.. గజ్వేల్ చరిత్రలో చరిత్రలో ఈ ఐదేళ్లు స్వర్ణయుగం అనే చెప్పాలని అన్నారు. నా భూతో న భవిష్యత్ ఇంత గొప్ప అవకాశం ఏ సర్పంచ్‌కు, వార్డు మెంబర్లకు, ఏ కౌన్సిలర్‌కు.. ఎవరికీ దొరకని అదృష్టం మీకు దొరికిందని గజ్వేల్ మున్సిపల్ చైర్మన్, కౌన్సిలర్లను ఉద్దేశించి వ్యాఖ్యానించారు. ఈ ఐదేళ్లలో గజ్వేల్ దశ దిశ మారిందని హరీశ్‌రావు అన్నారు. గజ్వేల్ రూపురేఖలు మారినాయని.. ఎన్నిరోజులైనా గజ్వేల్ చరిత్రలో మీ పేరు నిలిచిపోతుందని చెప్పారు. ఈ ఐదేళ్లలో సాగునీరే కాదు తాగు నీరు కూడా వచ్చిందని.. గజ్వేల్‌కు రింగ్ రోడ్డు, హైదరాబాద్ తర్వాత ఆరు లైన్ల రింగ్ రోడ్డు రావడం చిన్న విషయం కాదని తెలిపారు.

ఒకనాడు ఇడుపు కాగితాలను వేదికైన పాండవుల చెరువు.. ఈ రోజు పిల్లా పాపలతో కలకళలాడుతుందని హరీశ్‌రావు తెలిపారు. ఒక అద్భుతమైన టూరిజం కేంద్రంగా అభివృద్ధి చెందిందని అన్నారు. గజ్వేల్‌కు జిల్లా ఆసుపత్రి వచ్చింది.. రైలు వచ్చింది.. విద్య.. వైద్యం.. మౌలిక సదుపాయాలకు అన్నిటికీ కేంద్రంగా అభివృద్ధి చెందిందని పేర్కొన్నారు. ఈ రకంగా గజ్వేల్ దశ దిశ మార్చిన కేసీఆర్ నాయకత్వంలో కౌన్సిలర్లుగా పనిచేయడం ఇది మీ అందరి అదృష్టమని వ్యాఖ్యానించారు. ఎంత పని చేసినా ఇంకా కొంత పని మిగిలే ఉంటుందని.. ప్రజలకు కొరత ఉంటుందని వ్యాఖ్యానించారు.

కాంగ్రెస్ ఏడాది పాలనలో ఒక్క పనైనా జరిగిందా అని హరీశ్‌రావు ప్రశ్నించారు. కాంగ్రెస్ వచ్చింది.. పల్లె ప్రగతి, పట్టణ ప్రగతి బంద్ అయిపోయిందని అన్నారు. ప్రజలు అన్ని గమనిస్తున్నారని తెలిపారు. మొదలు ప్రజాపాలన దరఖాస్తు అన్నరని.. మొన్ననేమో కులగణన పేరు మీద సర్వే అని దరఖాస్తులు పెట్టించిండని.. ఇప్పుడేమో గ్రామసభల పేరు మీద మల్ల దరఖాస్తులు అంటుండు.. అప్లై.. అప్లై.. నో రిప్లై.. అన్నట్లు అయిపోయిందని ఎద్దేవా చేశారు.

ఇయ్యాల రేవంత్ రెడ్డి పెద్ద పెద్ద మాటలు మాట్లాడుతుండని హరీశ్‌రావు మండిపడ్డారు. ఆనాడు ఏ దరఖాస్తు లేకుండా కేసీఆర్ సంక్షేమ పథకాలు ఇయ్యలేదా అని ప్రశ్నించారు. కేసీఆర్ 11 విడతల్లో 73 వేల కోట్ల రూపాయలు రైతు బంధు ఇచ్చిందని తెలిపారు.13 లక్షల మందికి లక్ష రూపాయల చొప్పున తిప్పలు పడకుండ కళ్యాణ లక్ష్మి ఇచ్చినామని.. ఏ దరఖాస్తు లేకుండా 57 ఏళ్లకే ఆసరా పెన్షన్ ఇచ్చారని చెప్పారు. ఏ పథకాన్ని అయినా దరఖాస్తు లేకుండా కేసీఆర్ అందరికీ అందించారని పేర్కొన్నారు. దరఖాస్తుల పేరు మీద పెదల ఉసురు తీసుకుంటున్నవు తప్పా.. చేసిందేం లేదని మండిపడ్డారు.

# సంక్షేమ పథకాలు అందరికీ అందిస్తాం: కేఎల్ఆర్



**విశ్వంభర, మహేశ్వరం:** నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి పెద్దమ్మతండలో జరుగుతున్న సంక్షేమ పథకాల అమలు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈసందర్భంగా కే ఎల్ ఆర్ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్లు, ఆత్మీయ, భరోసా, రేషన్ కార్డుల పంపిణీ అర్హులందరికీ అందిస్తామని హామీ ఇచ్చారు. పైలట్ ప్రాజెక్టుగా చేపట్టిన గ్రామంలో ప్రభుత్వ పథకాలు అమలు అయ్యేలా చర్యలు తీసుకోవాలని అధికారులను లక్ష్మారెడ్డి కోరారు. లబ్ధిదారులు తమ వివరాలను తుక్కుగూడ కాంగ్రెస్ కార్యాలయంలో అందించాలని కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి కోరారు. ఈ కార్యక్రమంలో మహేశ్వరం నియోజకవర్గం ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు సహా గ్రామస్తులు పాల్గొన్నారు.

## భరోసా గ్లోబల్ క్లినిక్స్ బ్రోచర్ ఆవిష్కరణ



**విశ్వంభర, ఛత్రినాక:** 76వ గణతంత్ర దినోత్సవం ముగించుకొని ఛత్రినాక అవుట్ పోస్ట్ సమీపంలో భరోసా గ్లోబల్ క్లినిక్స్ బ్రోచర్ ఆవిష్కరణ ఛత్రినాక సీఐ నాగేందర్ ప్రసాద్ వర్మ చేతుల మీదుగా ఆవిష్కరించారు. వ్యవస్థాపకులు ఉదయ్ కిరణ్ (ఎంబీబీఎస్ ఎండీ) సైకియాట్రి రెసిడెంట్ ఉస్మానియా మెడికల్ కాలేజ్, డాక్టర్ ఉదయ్ కిరణ్ మాట్లాడుతూ అట్టడుగు కుటుంబాలకు భరోసాగా ఈ యొక్క కార్యక్రమం చేస్తున్నట్టుగా ఆయన తెలిపారు. అతి తక్కువ ఫీజుతో అన్ని రకాల టెస్టులు కూడా ఇక్కడ నిర్వహిస్తామని పేరు పొందిన డాక్టర్లు కూడా మాకు సహాయ సహకారాలు అందిస్తున్నారని , ప్రతివారం ఉచిత క్యాంపులు నిర్వహిస్తామని ప్రతిరోజు ఉదయం 11 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు డాక్టర్స్ అందుబాటులో ఉండి ప్రతి రోగికి తమ సేవలు అందిస్తారని ఆయన తెలిపారు. నగరంలో ఇలాంటి మరికొన్ని ఆసుపత్రులు కూడా త్వరలో నెల కొల్పుతున్నట్టుగా తెలిపారు.

## అర్హులందరికీ పథకాలు ఇస్తాం

**- ఎమ్మెల్యే మురళీ నాయక్**



**విశ్వంభర,ఇనుగుర్తి:** అర్హులందరికీ ప్రజా ప్రభుత్వంలో సంక్షేమ పథకాలు ఇస్తామని ఎమ్మెల్యే డా.భూక్య మురళీ నాయక్ ప్రకటించారు. మండలంలోని పాత తండాలో ఇందిరమ్మ ఇండ్లు, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా పథకాల మంజూరి పత్రాలను ఆదివారం లబ్ధిదారులకు అందజేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సంక్షేమ పథకాలు నిరంతర ప్రక్రియ రానివారు ఆందోళన చెందవద్దని విడతలవారీగా అర్హులందరికీ వర్తింప చేస్తామన్నారు. కార్యక్రమంలో స్పెషలాఫీసర్ కృష్ణవేణి ,తహసీల్దార్ ఆకుల రవి, ఎంపీ ఓ హరిప్రసాద్, పీ.హెచ్.సీ ఏఎంసీ డైరెక్టర్లు కొట్టం మహేందర్,కొట్టం రాము,కాంగ్రెస్ నాయకులు కట్టయ్య,అశోక్ గౌడ్, సతీష్,రాజేందర్ రెడ్డి,శోభన్,
చంద్రు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాపాలన పథకాల ప్రారంభోత్సవాల్లో పాల్గొన్న కుడా చైర్మన్ వెంకట్రామ్ రెడ్డి



**విశ్వంభర, వరంగల్:** పెంబర్తి గ్రామ ప్రజా పాలన పథకముల ప్రారంభోత్సవంలో ఆదివారం హసన్ పర్తి మండలం పెంబర్తి గ్రామ పంచాయతిలో వర్ధన్నపేట ఎమ్మెల్యే కె.ఆర్.నాగరాజు అధ్యక్షతన ఏర్పాటు చేసిన రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డులు ఇందిరమ్మ ఇండ్లు పథకములను రెవెన్యూ,గృహ నిర్మాణ మరియు సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మదాయ శాఖల మంత్రి కొండా సురేఖ పాల్గొని ప్రారంబించారు. ఈ కార్యక్రమంలో వరంగల్ కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి, ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, ఎంపీ కడియం కావ్య అధికారికంగా పాల్గొన్నారు. కార్యక్రమంలో హనుమకొండ కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు పింగిలి వెంకట్రామ్ నరసింహ రెడ్డి, కలెక్టర్ ప్రావీణ్య పాల్గొన్నారు.



**చేవెళ్ల మండలం ఈర్లపల్లి గ్రామంలో ప్రజాపాలనలో భాగంగా ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డుల పథకాలు ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొని, ఈ పథకాలలో అర్హులైన వారికి ధ్రువపత్రాలను పంపిణీ చేసిన చేవెళ్ల స్థానిక శాసనసభ్యులు కాలే యాదయ్య.ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, మాజీ ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు , గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.**

**- విశ్వంభర, చేవెళ్ల**

# కురులతోనే వ్యక్తుల అందం ఇనుమడిస్తుంది

**- బాలీవుడ్ హెయిర్ స్టైలిస్ట్ హబీబ్ అహ్మద్**




**విశ్వంభర , హైదరాబాద్ :** మియాపూర్‌లోని బొల్లారం రోడ్డులో గల శ్రీరంగాపురం కాలనీలో హబీబ్ హెయిర్ బ్యూటీ సెలూన్‌లో కేశ సంరక్షణ పై ఏర్పాటు చేసిన కార్యమంలో మిస్ యూనివర్స్ తెలంగాణ 2024 నిహారిక సూద్, హబీబ్ అహ్మద్, అమన్ అహ్మద్‌తో కలసి పాల్గొన్నారు. పౌష్ఠిక ఆహారం, సరైన నిద్ర, విశ్రాంత జీవనం, మానసిక ఆనందం, శారీరక వ్యాయామం, యోగ, ధ్యానం వంటివి కురుల పై ప్రభావాన్ని చూపుతాయని పేర్కొన్నారు. తద్వారా నడి వయసులో కేశాలు పటిష్టంగా వుంటాయి అని నిహారిక సూద్ అన్నారు. ఈ సందర్భంగా హబీబ్స్ హెయిర్ అండ్ బ్యూటీ వ్యవస్థాపకులు అమన్ హబీబ్ మాట్లాడారు. తాము కురులు సంరక్షణ కు నాణ్యమైన సేవలను అందిస్తున్నామని, బ్యూటీకి హైదరాబాద్ కేరాఫ్ అడ్రస్‌గా మారిందన్నారు. నగరానికి రావడం చాలా సంతోషంగా ఉందని గతంలో కంటే ఇప్పుడు చాలా మార్పులు వచ్చాయని పేర్కొన్నారు. మగువల శరీరాకృతి, శిరోజాల సంరక్షణ విషయంలో రాజీపడరని హబీబ్ అహ్మద్ తెలిపారు. కురులతోనే వ్యక్తుల అందం ఇనుమడిస్తుంది అని యువతి, యువకులకు కేశ సంరక్షణ పై దృష్టిని కేంద్రీకరించాలి ఎల్లపుడూ అందంగా ఆరోగ్యంగా కురులు వుండేలా చూసుకోవడం కోసం మంచి తిండి, నిద్ర వంటివి కూడా చాలా ముఖ్యమని బ్రాంచ్ ఓనర్ శ్రితి లడ్డ, ప్రశాంత్ లడ్డ తెలిపారు. ఈ కార్యక్రమంలో మాస్టర్ ఫ్రాంచైజీ విశాల్ వర్మ, గౌతం మంఘాని కూడా పాల్గొన్నారు.

# 28న ప్రారంభం కానున్న ఎక్స్‌పీరియం ఎకో ఫ్రెండ్లీ పార్క్



**విశ్వంభర, హైదరాబాద్ :** ఎక్స్‌పీరియం ఎకో ఫ్రెండ్లీ పార్క్ పర్యావరణ వినోద వండర్‌ల్యాండ్, అధికారికంగా ప్రకృతి ఔత్సాహికులకు, థ్రిల్ కోరుకునేవారికి ఇది అనువైన ప్రదేశం. హైదరాబాద్‌లోని చిలుకూరు బాలాజీ టెంపుల్ రోడ్‌లోని ప్రగతి రిసార్ట్‌స్‌కు సమీపంలో ఉన్న ప్రొద్దుటూరు విలేజ్‌లో ఉన్న ఈ సంచలనాత్మక ఆకర్షణ, లీనమయ్యే పర్యావరణ విద్య, వృక్షశాస్త్ర అద్భుతాలు, ఆడ్రినలిన్‌పంపింగ్ అనుభవాలను మిళితం చేయడం ద్వారా మనం ప్రకృతితో ఎలా కనెక్ట్ అవుతామో పునర్నిర్వచించటానికి సెట్ చేయబడింది. జనవరి 28వ తేదీన తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, తెలంగాణ పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, మెగాస్టార్ చిరంజీవి ఎక్స్‌పీరియమ్‌ను ప్రారంభించనున్నారు.

ఈ సందర్భంగా ఎక్స్‌పీరియం వ్యవస్థాపకుడు, చైర్మన్ రామదుగు రామ్‌దేవ్ మాట్లాడారు. "నా తండ్రి అటవీ కాంట్రాక్టర్, అతని వృత్తి కలప కోసం చెట్లను సంరక్షించడం, విస్తారమైన అటవీ అభివృద్ధి పరచడం తనకు అభిష్టం. దీంతో ప్రకృతి, మొక్కల పట్ల గాఢమైన ప్రేమను పెంపొందించడానికి నన్ను ప్రేరేపించింది. థాయ్‌లాండ్‌లోని ఒక ఉద్యానవనాన్ని సందర్శించినప్పుడు, నేను మరింత అద్భుతమైనదాన్ని ప్రకృతి ప్రతేశాన్ని నిర్మించడానికి ప్రేరణ పొందాను. ఈ ఆలోచన 25 సంవత్సరాల క్రితం ప్రారంభమైంది, 12 సంవత్సరాల క్రితం రూపొందించిన కార్యాచరణ ప్రణాళిక "యూనిక్ ట్రీస్" పేరుతో ఒక సంస్థను స్థాపించింది. షారూఖ్ ఖాన్, రాణి ముఖర్జీ, రాజమౌళి, ప్రభాస్, చిరంజీవి, జూనియర్ ఎన్టీఆర్, అల్లు అర్జున్, ముఖేష్ అంబానీ, నవీన్ జిందాల్, అదానీ వంటి ప్రముఖులకు వాటిని సరఫరా చేయడం, అరుదైన జాతుల మొక్కలు, చెట్లను సేకరించడం నా కంపెనీ ప్రత్యేకత. దీనితో పాటు, నేను ఆరున్నర సంవత్సరాల క్రితం "ఎక్స్‌పీరియం" కు పునాది వేశాను. ఎక్స్‌పీరియమ్‌ని స్థాపించడానికి, నేను 85 దేశాలను పర్యటించి 25,000 జాతుల మొక్కలు, చెట్లు అరుదైన నమూనాలను సేకరించాను. ఈ పర్యావరణ ప్రాజెక్ట్ కోసం ₹150 కోట్లకు పైగా ఖర్చు చేశా. దాదాపు 1,000 మంది సిబ్బంది 150 ఎకరాల ఎక్స్‌పీరియమ్‌లో ప్రపంచంలో ఎక్కడా లేని విధంగా ప్రత్యేకమైన మొక్కలు, చెట్లు, రాళ్లు, శిల్పాలు, పూల తోటలు ఏర్పాటు చేశాం. అన్ని వయస్సుల వారు మొక్కలు, చెట్ల మాయాజాలాన్ని ఆహ్లాదకరంగా, విద్యాపరంగా అనుభవించగలిగే స్థలాన్ని అందుబాటులోకి తీసుకువచ్చాం." అని అన్నారు.

# దేశ అంతర్గత భద్రతలో పోలీసు శాఖ కృషి వెలకట్టలేనిది

**శాంతి భద్రతల పరిరక్షణే ధ్యేయంగా పోలీసులు పనిచేయాలి: సీపీ సుధీర్ బాబు**



**విశ్వంభర, హైదరాబాద్:** రాచకొండ కమీషనరేట్ పరిధిలోని అంబర్ పేట సీఏఆర్ హెడ్ క్వార్టర్స్ లో జరిగిన 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని సీపీ సుధీర్ బాబు జాతీయ జెండా ఆవిష్కరణ చేసి దేశరక్షణలో సైన్యం ఎంత గొప్ప పాత్ర పోషిస్తోందో దేశ అంతర్గత భద్రతలో పోలీసు శాఖ కూడా అంతే గొప్పగా కృషి చేస్తోందని పేర్కొన్నారు. రాచకొండ పరిధిలో శాంతి భద్రతల పరిరక్షణలో సివిల్, ట్రాఫిక్, క్రైం వంటి ప్రధాన విభాగాలతో పాటు ఏఆర్ విభాగం కూడా ఎంతో సమర్థవంతంగా పనిచేస్తోందని పేర్కొన్నారు. తమ విధి నిర్వహణలో నిబద్ధత కలిగి ఉండాలని, తప్పులను పునరావృతం చేయకూడదని పేర్కొన్నారు. నూతనంగా జాయిన్ అయిన అధికారులు, కానిస్టేబుళ్లు సీనియర్ అధికారుల అనుభవం నుండి మెళకువలు నేర్చుకోవాలని, ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు పని చేయాలని సూచించారు. సమిష్టి కృషితోనే శాంతి భద్రతల పరిరక్షణ సాధ్యం అవుతుందని, పోలీసులు అందరూ కలసికట్టుగా ఒక కుటుంబంలా పని చేయాలని, విజిబుల్ పోలీసింగ్ కు అధిక ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. తమ బాధ్యతలు నిర్వర్తిస్తూ స్వాతంత్ర్య సమరయోధులు, పోలీసు అమరవీరుల అమర త్యాగాలను స్మరించుకోవాలని సిబ్బందికి సీపీ సూచించారు. ఈ కార్యక్రమంలో డీసీపీ క్రైమ్స్ అరవింద్ బాబు, ఎస్ ఓ టీ డీ సీ పీ మురళీధర్, డీసీపీ శ్యాంసుందర్, అదనపు డీసీపీ ఏఆర్, ఏసీపీలు మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు.

# హామీలన్నీ నెరవేర్చి కాంగ్రెస్ మాట నిలబెట్టుకోవాలి : జగదీష్ రెడ్డి



**విశ్వంభర, సూర్యాపేట:** కాంగ్రెస్ పాలనలో ఏడాది గడిచినా హామీలు అమలుకాలేదు. ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చి కాంగ్రెస్ మాట నిలబెట్టుకోవాలని సూర్యాపేట ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి అన్నారు. సూర్యాపేట నియోజకవర్గం పరిధిలోని కేటీ అన్నారం గ్రామంలో జరుగుతున్న ప్రజా పాలన పథకాల ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ప్రజల సమస్యల పరిష్కరించడం ప్రభుత్వాల బాధ్యత అన్నారు. సీఎం, మంత్రులు, అధికారుల్లో సమన్వయ లోపం కనబడుతుందన్నారు. కేసీఆర్ మాదిరిగానే పార్టీలకతీతంగా ప్రజలకు పథకాలు అందించాలని డిమాండ్ చేశారు.రైతు భరోసా రూ.12 వేలకు బదులు ఇచ్చిన హామీ ప్రకారం రూ.15 వేలు ఇవ్వాలన్నారు. మహిళలకు, యువతకు భరోసా, నిరుద్యోగ భృతి మరిచిపోయినట్లున్నారని ఎద్దేవా చేశారు. ఆటో కార్మికులను ఆదుకుని వారికీ అండగా నిలవాలని సూచించారు. వ్యవసాయానికి తప్పనిసరిగా 24 గంటల విద్యుత్ ఇవ్వాలని పేర్కొన్నారు. బీఆర్ఎస్ హయాంలో కాళేశ్వరం జలాలను వరుసగా 8 కార్లకు అందించినం. కాంగ్రెస్ రైతులకు నీళ్లందించడంలో విఫలమై పంటలు ఎండబెట్టే పరిస్థితి వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రజల పక్షాన కొట్లాడేందుకు బీఆర్ఎస్ ఎప్పుడూ సిద్ధంగా ఉంటుదని స్పష్టం చేశారు. ప్రజల యోగక్షేమాలు చూడటంలో కేసీఆర్‌ను మించిన వాళ్లు లేరన్నారు. హామీలన్నీ అమలు చేయడంలో ఇక్కడి మంత్రులు, ఇంచార్జ్ మంత్రి తుమ్మల ప్రత్యేక దృష్టి సారించాలి. లబ్ధిదారుల ఎంపిక విషయంలో అవకతవకలుంటే మా దృష్టికి తీసుకొస్తే పరిష్కరిస్తామని హామీనిచ్చారు.

## లా కాలేజీలో బహుమతులు అందజేత



**విశ్వంభర, మూసాపేట్:** వనపర్తి ఎ.డి.ఎం లా కాలేజీలో గణతంత్ర దినోత్సవ సందర్భంగా జాతీయ జెండా ను ప్రిన్సిపల్ భాస్కర్ ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా లా కాలేజ్ తరపున లా విద్యార్థులకు విద్యార్థినులకు ఆటో పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులు, గోల్డ్ మెడల్, సర్టిఫికెట్లను విద్యార్థులకు అందజేశారు.ప్రిన్సిపాల్ భాస్కర్ మాట్లాడుతూ దేశ ప్రజలందరికీ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ అంబేద్కర్ భారత రాజ్యాంగాన్ని రెండు సంవత్సరాల 11 నెలల 18 రోజులు నిర్విరమైన సమయంలో తన ఆరోగ్యాన్ని లెక్క చేయకుండా ఈ దేశ ప్రజల ఆర్థిక స్థితిగతులపై ముందు ఆలోచనతో ప్రపంచ దేశాల కంటే భారత రాజ్యాంగం అతి పెద్ద ప్రజాస్వామ్యం కలిగి ఉండాలని అన్ని వర్గాల ప్రజలకు విద్యా ఉద్యోగ రాజకీయ సామాజిక ఆర్థిక రంగాలలో ఆడ మగ అని తేడా లేకుండా సర్వ హక్కులు కల్పిస్తూ రాసిన రాజ్యాంగం 1949 నవంబర్ 26న రాజ్యాంగ సభ ఆమోదించి. 1950 జనవరి 26న భారత రాజ్యాంగం అమల్లోకి వచ్చింది అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్లు, లా విద్యార్థి విద్యార్థినిల్లు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాపాలన పథకాలను ప్రారంభించిన ఆర్డీవో



**విశ్వంభర, మహేశ్వరం:** బాబా సాహెబ్ డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం అమలు జరిగి 75 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ప్రజా పాలన పథకాలు రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు జారీ పథకాలను మహేశ్వరం మండల పరిధిలోని పెద్దమ్మ తండా గ్రామపంచాయతిలో అమలు చేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో ఆర్ డీ ఓ కందుకూరు ,మండల ప్రత్యేక అధికారి శ్రీలక్ష్మి, మండల పరిషత్ అభివృద్ధి అధికారి శైలజ రెడ్డి ,మండల పంచాయతీ అధికారి రవీందర్ రెడ్డి, మండల తహసీల్దార్ సైదులు ,నాయబ్ తహసీల్దార్ నవత, వ్యవసాయ శాఖ డైరెక్టర్ వెంకటేశ్వర్ రెడ్డి ,వ్యవసాయ శాఖ అధికారి నాగమణి, ఏపీఓ పరిమళ , పంచాయతీ కార్యదర్శి పరమేష్ వివిధ శాఖల అధికారులు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాల పత్రాలు అందజేత



**విశ్వంభర, త్రిపురారం:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ పథకాల అమల్లో పైలెట్ ప్రాజెక్టుగా త్రిపురారం మండలంలోని కంపాలపల్లి గ్రామపంచాయతీ కార్యాలయంలో ఎంపీడీవో విజయ కుమారి ఆద్వర్యంలో లబ్ధిదారులకు రైతు భరోసా , ఇందిరమ్మ ఆత్మీయ భరోసా రేషన్ కార్డులు ఇందిరమ్మ ఇండ్లు సంక్షేమ పథకాల పత్రాలను ముఖ్య అతిథిగా పాల్గొన్న ప్రత్యేక అధికారి లీల,అధికారులు, మండల పార్టీ కాంగ్రెస్ నాయకుల చేతుల మీదుగా లబ్ధిదారులకు అందజేయడం జరిగింది. ఈ క్రమంలో కంపాలపల్లి గ్రామానికి 642 మందికి రైతు భరోసా, ఆరుగురికి ఇందిరమ్మ ఆత్మీయ భరోసా , 97 రేషన్ కార్డులు మరియు 70 మందికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు పత్రాలను మండల కాంగ్రెస్ పార్టీ నాయకుల చేతుల మీదుగా అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకుల అధ్యక్షులు ముడిమల్ల బుచ్చిరెడ్డి, భారతి భాస్కర్ నాయక్, గౌరవ సలహాదారులు అనుముల శ్రీనివాస్ రెడ్డి, భరత్ రెడ్డి, కసిరెడ్డి నరేష్ ,బాలు శ్రీనివాస్ రెడ్డి మరియు ఎంపీడీవో కే విజయ్ కుమారి ఎంఆర్ఓ గాజుల ప్రమీల , పార్వతి చౌహాన్, రవి నాయక్, కార్యదర్శులు ఇతర పలువురు అధికారులు నాయకులు పాల్గొన్నారు.

## నేటి విద్యార్థులే రేపటి భావి భారత పౌరులు



**విశ్వంభర, షాబాద్:** ఈ ప్రపంచాన్ని మార్చి శక్తి విద్యార్థులకు మాత్రమే ఉంది అని వరల్డ్ హ్యూమన్ రైట్స్ ప్రొడక్షన్ కమిషన్ నేషనల్ ప్రెసిడెంట్ డాక్టర్ జాకీర్ షరీఫ్ అన్నారు. షాబాద్ మండలం పోతుగల్ హై స్కూల్ లో వివిధ క్రీడలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. విద్యార్థినీ విద్యార్థులు క్రీడలలో ఆసక్తి కనబరిచి ముందుకెళ్లాలని జాకీర్ బాయ్ అన్నారు. విద్యార్థినీ విద్యార్థులకు మెమెంటోస్ మెడల్స్ లను ఆయన అందించారు. ఈ కార్యక్రమంలో అయూబ్ ఖాన్, యాదయ్య , దయానంద్ గౌడ్, పమేనా నర్సింలు , రాజు, తదితరులు పాల్గొన్నారు.